RNI.No. APTEL/2014/57702 | Estd.: 2000 | www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం




Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal

సంపుటి : 11 ‖ సంచిక : 294 ‖ గుంటూరు ‖ సోమవారం, ఏప్రిల్ 21, 2025 ‖ VOODAYAM Telugu Daily ‖ వెల : రూ. 1.00 ‖ పేజీలు : 12

# ప్రధాని మోడీ, యుఎస్ ఉపాధ్యక్షుడు వాన్స్ భేటీ

- నేటి నుంచి వాన్స్ దంపతుల నాలుగు రోజుల భారత పర్యటన
- కీలక అంశాలపై చర్చించనున్న మోడీ, వాన్స్



**న్యూఢిల్లీ :**

ప్రధాని నరేంద్ర మోడీ సోమవారం రాత్రి యుఎస్ ఉపాధ్యక్షుడు జెడి వాన్స్‌తో వాణిజ్యం. టారిఫ్, ప్రాంతీయ భద్రత సహా కీలక అంశాలపైన, మొత్తంగా ద్వైపాక్షిక సంబంధాల విస్తరణకు మార్గాలపైన చర్చలు జరపనున్నారు. ఆ తరువాత వాన్స్, భారత సంతతి యుఎస్ రెండవ మహిళ ఉష కోసం ప్రధాని మోడీ విందు నిర్వహించనున్నారు. వాన్స్, ఉష, వారి ముగ్గురు పిల్లలు ఇవాన్, వివేక్, మీరాబెల్ నాలుగు రోజుల భారత పర్యటనపై సోమవారం ఉదయం 10 గంటలకు పాలమ్ విమానాశ్రయంలో దిగనున్నారు. యుఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ సహా సుమారు అరవై దేశాలపై ప్రతీకార టారిఫ్‌లు విధించి, అటుపిమ్మట కొంత విరామం ప్రకటించిన కొన్ని వారాల తరువాత వాన్స్ మొదటిసారిగా భారత్‌కు వస్తున్నారు.ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై సంతకాల కోసం న్యూఢిల్లీ, వాషింగ్టన్ ప్రస్తుతం సంప్రదింపులు నిర్వహిస్తున్నాయి. టారిఫ్, మార్కెట్ సదుపాయం సహా పలు సమస్యల పరిహారణకు ఆ ఒప్పందం దోహదం చేయగలదని ఆశిస్తున్నారు. వాన్స్ కుటుంబం ఢిల్లీ చేరుకున్న తరువాత స్వామి నారాయణ్ అక్షరధామ్ ఆలయాన్ని సందర్శించనున్నదని, వారు సాంప్రదాయక భారతీయ హస్తకళల ఉత్పత్తులు విక్రయించే ఒక షాపింగ్ కాంప్లెక్స్‌ను కూడా సందర్శించవచ్చునని అభిజ్ఞ వర్గాలు సూచించాయి. వాన్స్ దంపతులకు పాలమ్ విమానాశ్రయంలో సీనియర్ కేంద్ర మంత్రి ఒకరు స్వాగతం పలకనున్నారు. వాన్స్, ఆయన కుటుంబం ఢిల్లీతో పాటు జైపూర్, ఆగ్రా కూడా సందర్శిస్తారు. వాన్స్ వెంట పెంటగాన్, విదేశాంగ శాఖ సహా సీనియర్ అధికారులు కనీసం ఐదుగురు రావచ్చునని ఆ వర్గాలు తెలియజేశాయి.సోమవారం రాత్రి 6.30 గంటలకు ప్రధాని మోడీ తన 7 లోక్ కల్యాణ్ మార్గ్ నివాసంలో వాన్స్‌కు, ఆయన కుటుంబానికి స్వాగతం పలుకుతారు.

ఆ తరువాత అధికారపూర్వక చర్చలు జరుగుతాయి. ప్రతిపాదిత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందానికి తుది రూపం ఇవ్వడంపైన, రెండు దేశాల మధ్య సంబంధాల పెంపుదలపైన సమావేశంలో దృష్టి కేంద్రీకరించనున్నట్లు ఆ వర్గాలు తెలిపాయి. ప్రధాని మోడీ సారథ్యంలోని భారతీయ ప్రతినిధి బృందంలో విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్, ఎన్ఎస్ఎ అజిత్ దోవల్, విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిశ్రి, యుఎస్‌లోని భారత రాయబారి వినయ్ మోహన్ క్వాత్రా ఉండవచ్చునని ఆ వర్గాలు తెలియజేశాయి. చర్చల అనంతరం వాన్స్‌లు, వారి వెంట ఉన్న అమెరికన్ అధికారుల కోసం మోడీ విందుకు ఆతిథ్యం ఇస్తారు. వాన్స్, ఆయన కుటుంబం సోమవారం రాత్రి జైపూర్‌కు బయలుదేరి వెళతారని ఆ వర్గాలు తెలిపాయి. వాన్స్ కుటుంబం ఈ నెల 23న ఆగ్రా సందర్శిస్తుందని, వారు 24న జైపూర్ నుంచి యుఎస్‌కు తిరిగి బయలుదేరతారని ఆ వర్గాలు తెలియజేశాయి.



## సీఎం రేవంత్ బృందానికి కితాక్యూషూ మేయర్ ఘన స్వాగతం

జపాన్ లో పర్యటిస్తున్న తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం కితాక్యూషూ మేయర్ ను కలుసుకున్నారు. నగర మేయర్ కజుహిసా టకేచీ గారు తెలంగాణ బృందాన్ని అక్కడి సాంప్రదాయ రీతిలో ఘనంగా స్వాగతించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు మరియు అధికారులకు మేయర్ స్వాగతం పలికారు. ఒకప్పుడు జపాన్‌లో అత్యంత కాలుష్యంతో ఉన్న ఈ నగరం కితక్యూషూ. గాలి, నీరు, నేల విషపూరితంగా ఉండేవి. ఇప్పుడు ఈ నగరం పర్యావరణ పరిరక్షణలో ప్రపంచానికే ఉత్తమ ఉదాహరణగా నిలిచింది.

# ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

- పూజలు, కేక్ కటింగులు, బాణాసంచా పేలుళ్లతో సంబురాలు





తెలుగుదేశం పార్టీ జాతీయ పార్టీ అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి 75వ జన్మదినోత్సవ వేడుకను ఆదివారం హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ట్రస్టు భవన్‌లో తెలంగాణ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఘనంగా నిర్వహించారు. ఉదయం 7 గంటలకు జూబ్లీహిల్స్‌లోని టిటిడికి చెందిన శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి పేరు మీద, ఆయన కుటుంబ సభ్యుల పేర్లమీద ప్రత్యేక పూజలను చేయించారు. తరువాత తెలుగుదేశం పార్టీ ఎన్‌టిఆర్ ట్రస్ట్ భవన్‌లో స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి విగ్రహానికి నివాళులు అర్పించారు. పెద్ద ఎత్తు టపాకాయలు కాల్చి చంద్రబాబు గారి జన్మదిన వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా 75 కి.లోల కేక్‌ను కట్ చేశారు. టిటిడి బోర్డు సభ్యులు, జాతీయ పార్టీ అధికార ప్రతినిధి నన్నూరి నర్సిరెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పొలిట్‌బ్యూరో సభ్యులు, జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు మాట్లాడుతూ... ఎందుకు పుట్టామో అని తెలిసేది కొందరికే అని అన్నారు. స్వామి వివేకానంద ప్రపంచ దేశాలలో పర్యటించిన అనంతరం మన భారతదేశమంతా తిరిగి దేశంలో ప్రధానంగా పేదరికం, కులం, నెగ్లెట్ ఆఫ్ మాసెస్, స్త్రీల అణచివేత, నాణ్యత లేని విద్యావ్యవస్థ అనే ఈ ఐదు అంశాలను ఆయన గుర్తించారు. భవిష్యత్‌లో ఈ సమస్యలను పారద్రోలాలని అని చెప్పారు. భారత దేశంలో నాకు తెలిసి ఉన్నంత వరకు చంద్రబాబు గారు ఒక్కరే ఈ సమస్యలన్నింటినీ పారద్రోలడానికి అనేక కార్యక్రమాలను అమలు చేయడం జరిగిందని అన్నారు. చంద్రబాబు గారు ఒక రాజనీతజ్ఞుడని అన్నారు. భవిష్యత్‌లో యువకులకు అవకాశం ఇచ్చి ఎన్‌టిఆర్ ఆశయాలను, చంద్రబాబు గారి నాయకత్వంలో తెలుగువారమైన మనమందరం పని చేద్దామని అన్నారు. పొలిట్‌బ్యూరో సభ్యులు, ప్రస్తుత ఏపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ... చంద్రబాబు గారికి 75వ జన్మదిన శుభాకాంక్షలను తెలియజేస్తున్నామని అన్నారు. చంద్రబాబు గారు కష్టపడతారు, ప్రజలను ఆదుకుంటారని అన్నారు. ఈ రోజు తెలంగాణ రాష్ట్రం తలసరి ఆదాయంలో దేశంలోనే నెంబర్ 1గా ఉన్నదంటే దీనిలో పెద్ద పాత్ర పోషించిన నాయకుడు మన చంద్రబాబు గారు. వేము గతంలో గండిపేట్‌లో పార్టీ శిక్షణ పొందాము. ఇక్కడే ఉన్న హిమాయత్ పార్టీ ఆఫీసులో ఉన్నాము. ఇక్కడ ఎన్‌టిఆర్ ట్రస్ట్ భవన్‌లో పెరిగాము.. ఈ రోజు అమరావతి పార్టీ ఆఫీసులో ఉంటున్నాము. ఎన్‌టిఆర్, చంద్రబాబు గార్ల దగ్గర నుంచి మూడోతరం నారా లోకేష్ గారితో కూడా ప్రయాణం చేస్తున్నాము. ఇది సంతోషకరం. కానీ నాకు మీరు దూరమయ్యారనే బాధ ఉంది. మీకు అక్కడ ఓడలు, బీచ్‌లు వంటివి లేకుండా మీరు కోల్పోయరని అన్నారు. మనమందరం కలిసి ఉండాల్సింది. ఏదిఏమైనా హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి అయ్యింది. ఈ రోజు అమరావతి అంతర్జాతీయ స్థాయిలో నెంబర్‌వన్ సిటీగా రూపుదిద్దుకునే పరిస్థితులు వచ్చాయంటే అది కేవలం చంద్రబాబు గారి వల్లనే. గత ఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో ఏపీ రాష్ట్రం మొత్తం పతనమైంది. మళ్లీ దానిని తిరిగి గాడిలో పెట్టే శక్తి ఉన్న నాయకుడు చంద్రబాబు గారేనని అన్నారు. పొలిట్‌బ్యూరో సభ్యులు, అరవింద్ కుమార్‌గౌడ్ మాట్లాడుతూ... చంద్రబాబు గారి గురించి ఇక్కడి ప్రజలే చెబుతారని, ఆయన చేసిన అభివృద్ధే చెబుతుందని అన్నారు. చంద్రబాబు గురించి హైటెక్ సిటీ వంటి అంతర్జాతీయ స్థాయి లో మౌలిక వసతులను కల్పించి అంతర్జాతీయ కంపెనీలను తీసుకొచ్చి, యువతకు ఉపాధిని కల్పించారని అన్నారు. తెలుగువారి ప్రతిష్టను ప్రపంచంలో ఎన్‌టిఆర్ నిలబెడితే.. చంద్రబాబు గారు దానిని శక్తివంతంగా కొత్తకొత్త ఆలోచనలతో నిలబెడుతున్నారు. చంద్రబాబు గారి ప్రజల వద్దకు పాలనలో అధికారులు, ప్రజానాయకులందరూ ప్రజల వద్దకు వెళ్లి సేవ చేసేవారు. ఆయన వంద సంవత్సరాలు ఆయురారోగ్యాలు బ్రతికి ఆయన మనకు సేవ చేయాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నానని అన్నారు.మాజీ ఎంపీ, కనకమేడల రవీంద్ర కుమార్ మాట్లాడుతూ... తెలంగాణలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు ముందుకు గా అభినందనలు తెలియజేస్తున్నాము. ఎందుకంటే చంద్రబాబు గారు తెలంగాణ ప్రాంతంలో లేకున్నా కూడా పార్టీని మోస్తున్నవారందరికీ ధన్యవాదములు అని అన్నారు. దీనికి కారణం మన విజనరీ నాయకుడు చంద్రబాబు గారు దూరదృష్టితో విజన్ %-%2020 అనే కార్యక్రమాన్ని తీసుకుని హైదరాబాద్‌కు ఎలా పునాదులు వేశారో అలాగే అమరాతికి విజన్%-%2047 కార్యక్రమాన్ని తీసుకుని అమరావతికి పునాదులు వేసే కార్యక్రమానికి పరుగులు పెట్టిస్తున్నారు. చంద్రబాబు గారికి పదవులు అవసరం లేదు. ఆయన అవసరం ఏపీ రాష్ట్రానికి ఉన్నదని అన్నారు. ఈ వేళ ఏపీ రాష్ట్రాన్ని చంద్రబాబు గారు అభివృద్ధిలో ముందుకుతీసుకెళ్తున్నారని చెప్పడానికి ఈ పది నెలల పాలనే ఉదాహరణ అని అన్నారు. మనకన్నా మన భావితరాలకు ఆయన నాయకత్వం అవసరమని, అందుకనే ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో రాజకీయాలలో ఉంటూ, ప్రజలకు సేవలందించాలని భగవంతుడిని కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలను తెలియజేస్తున్నామని అన్నారు.జాతీయ పార్టీ క్రమ శిక్షణ కమిటీ సభ్యులు, బంటు వేంకటేశ్వర్లు మాట్లాడుతూ... ఏపీలోని చిన్నపల్లెటూరు అయిన నారా వారి పల్లెలో అమ్మణ్ణమ్మ, ఖర్జూరపు నాయుడు పుణ్యదంపతులకు జన్మించిన మన నాయకుడు చంద్రబాబు గారు. ఎన్‌టిఆర్ చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చంద్రబాబుగారు కొనసాగిస్తూనే.. అంతర్జాతీయ స్థాయిలో వస్తున్న ఐటీ వంటి మార్పులను అందిపుచ్చుకుని యువతను దానికి అనుసంధానించి ఉపాధి కల్పించడంలో ఆయన చేసిన కృషి యెనలేనిది.. ఎవరూ కాదనలేనిది.రాష్ట్ర పార్టీ నాయకురాలు, నందమూరి సుహాసిని మాట్లాడుతూ... చంద్రబాబు గారు ఇలాంటి పుట్టిన రోజు కార్యక్రమాలను ఎన్నో జరుపుకుని ప్రజలకు సేవ చేయాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నామని అన్నారు. లాంగ్ లీవ్ చంద్రబాబు గారు.. జై చంద్రబాబు గారు.. జైజై చంద్రబాబు గారు అంటూ నాయకులకు, కార్యకర్తలకు ఉత్సాహాన్ని నింపారు.

## హిందువులకు ఒకే ఆలయం, ఒకే బావి ఉండాలి

**: మోహన్ భగవత్**

అలీఘఢ్: దేశంలోని హిందువులకు ఒకే ఆలయం , ఒకే బావి ఉండాలని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్ ) అధినేత మోహన్ భగవత్ పిలుపు నిచ్చారు. హిందువులంతా కలిసికట్టుగా ఉండాలి. మతపరమైన సామరస్యాన్ని పెంపొందింపచేయాలని ఆయన కోరారు. అంతా కలిసి ఒకే గుడికి వెళ్లాలి. ఒకే జలాశయానికి వెళ్లి మంచినీరు తీసుకోవాలని, అప్పుడే వారి మధ్య ఉండాల్సిన సోదర బంధం ఇనుమడిస్తుందని తెలిపారు. ఉత్తరప్రదేశ్‌లోని అలీఘఢ్‌లో ఆయన ఐదు రోజుల పర్యటనకు ఆదివారం వచ్చారు. ఐక్యతకు ప్రతీక దేవుడు, జలం, మరణానంతర అంత్యక్రియలు ఇవన్నీ కూడా సామూహికంగా జరగాల్సి ఉంది.హిందూ సమాజానికి విలువలు, సంస్కారం కీలకం, సాంప్రదాయం, సాంస్కృతిక విలువుల , నైతిక సూత్రాల మూలాలు ఉన్న సామాజిక వ్యవస్థ నిర్మాణంలో అంతా పాలుపంచుకోవల్సి ఉంటుందని స్పష్టం చేశారు. స్వయం సేవకులను ఉద్దేశించి ఆయన భావోద్వేగంతో మాట్లాడారు. సమైక్యత , సామరస్య మూల సిద్ధాంతాలను ఇంటిలోనూ బయట ఎప్పటికప్పుడు తమ సందేశం వెలువరిస్తూ ఉండాలి, ఆచరిస్తూ ఉండాలని కోరారు. సమాజానికి నిర్మాణాత్మక శక్తిగా స్వయం సేవక్‌ల బృందం ఉంటుందని తెలిపారు. పండుగలు వస్తే సామూహికత ఉట్టిపడాల్సి ఉంటుంది. జాతీయవాదం, సామాజిక సహజీవన లక్షణాలు అణువణువునా ద్యోతకం కావల్సి ఉందని చెప్పారు.

## ఘనంగా రాష్ట ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 75వ జన్మ దిన వేడుకలు.

- భారీ కేక్ ను కట్ చేసి పంచి పెట్టిన ఎమ్మెల్యే పులివర్తి నాని .



తిరుపతి జిల్లా, చంద్రగిరి, యర్రావారిపాలెం, ఏప్రిల్ 20 (వుదయం ప్రతినిధి): రాష్ట్ర ముఖ్య మంత్రి నారాచంద్ర బాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గం వ్యాప్తంగా రాష్ట్ర ముఖ్యమంత్రి టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు 75వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం అభినందనీయం అని తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గాన్ని ప్రత్యేకంగా చూస్తూ ఎమ్మెల్యేగా నేను ఏ అభివృద్ధి కార్యక్రమం గూర్చి అడిగినా లేదు అనకుండా అనుమతులను మంజూరు చేస్తున్నారని కొనియాడారు. చంద్రగిరి నియోజకవర్గం పైన ఆయనకు ఉన్నటువంటి ప్రేమ అటువంటిదని అన్నారు. యర్రావారిపాలెం మండలం, ఉదయమాణిక్యం గ్రామంలోని శివాలయంలో చంద్రబాబు నాయుడు పేరిట ప్రత్యేక పూజలు లు నిర్వహించారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు పంచిపెట్టారు. చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సుదీర్ఘంగా 40 ఏళ్లకు పైగా రాజకీయ ప్రస్థానంలో ఎన్నో ఇబ్బందులు, రాష్ట్ర ప్రజల కోసం ,వారి అభివృద్ధి కోసం నిరంతరం ఆలోచించే మహెూన్నత వ్యక్తి మన నారా చంద్రబాబు నాయుడు అని తెలిపారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని నిరంతరం రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో వివిధ సంస్థల ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టిస్తూ ఉద్యోగ భృతి కల్పిస్తూ ముందు చూపుతో వెళ్తున్నారని అన్నారు. విజన్ 2047 ను పెట్టి దేశంలోనే ఆంధ్ర రాష్ట్రాన్ని మొదటి స్థానంలో ఉంచడానికి ఒక ప్రయత్నం చేస్తున్నారని కొనియాడారు.

## సంపాదకీయం

### త్రిశంకు స్వర్గంలో ఇంటర్ విద్య

ప్రైవేటు రంగంలో ఇంటర్మీడియట్ బోధించే కళాశాలల సంఖ్య 1385 ఉన్నాయి. అంటే ప్రైవేటు రంగంలోనే జూనియర్ కళాశాలలు అధిక సంఖ్యలో ఉన్నాయి. ఇక కార్పొరేట్ కళాశాలలు అయితే ఒక్కో పట్టణం లో పది జూనియర్ కళా శాలలు బ్రాంచీలు పెట్టి నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కేవలం ఇంట ర్మీడియట్ మాత్రమే బోధిస్తారు. ఇంటర్మీడియట్ బోధించే లెక్చరర్లు పిజి టీచర్లు ప్రభుత్వ రంగంలో 6,992 మంది ఉన్నారు. ఇంత మంది లెక్చరర్స్ ఉన్న ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థుల సంఖ్య ఎందుకు నానాటికీ తీసికట్టు నాగంబొట్టు అనే సామెత గా మారింది. పదవ తరగతి పరీక్షలు అవగానే ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలల కరస్పాండెంట్లు, ప్రతినిధులు, మరో మాటలో చెప్పాలంటే ఏజెంట్లు తల్లిదండ్రుల వెంటపడి అడ్మిషన్ల తంతు పూర్తి చేసుకుంటున్నారు. కొన్ని కళాశాలలైతే వేసవి సెలవుల నిబంధనలు తుంగలో తొక్కి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. నిరోధించాలసిన విద్యాశాఖ ఓ పత్రికా ప్రకటన జారీ చేసి కళ్ళు మూసుకుంటుంది. అటు ఉన్నత విద్య డిగ్రీకి, ఇటు ప్రాథమిక విద్యకు మధ్య ఇంటర్మీడియట్ విద్య అత్యంత కీలకమైన పునాది అంశం కావడంతో తల్లిదండ్రులు కాస్తా ఇంటర్‌పై ఆసక్తి చూపిస్తూ ఉంటారు. కనుక దానిని ఆసరాగా చేసుకుని ప్రైవేటు కళాశాలలు యాజమాన్యం ఇంటర్ విద్య ను కీలకమైన వ్యాపారంగా స్వీకరించింది. ఒకప్పుడు ఇంటర్మీడియట్ విద్యకు ప్రభుత్వ కళాశాలలే కీలక అంశంగా ఉండేవి. ప్రభుత్వ కళాశాలలోనే చదువుతూ ఎంసెట్ కోచింగ్ కు సబ్జెక్టులవారీగా బయట తీసుకునేవారు. ప్రైవేటు కళాశాలలు కుప్పలుతెప్పలుగా వెలిసిన తర్వాత బోధన, కోచింగ్ ఒకే చోట లభించడంతో ప్రైవేటు కళాశాలలు వైపు విద్యార్థులు మరలుతున్నారు. కీలకమైన గణితం, సైన్స్ ప్రాధాన్యత ఉన్న ఇంటర్ గ్రూపుల కోసం ప్రైవేటు కళాశాలలు, కార్పొరేట్ కళాశాలలను ఆశ్రయిస్తున్నారు. ఇక ఫీజులు కట్టలేని పేదలు మాత్రమే అరకొర ప్రభుత్వ కళాశాలలో చేరి కామర్స్, ఆర్ట్ లాంటి హెచ్ఇసి, సిఇసి లాంటి గ్రూపుల్లో చేరుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో 6వ తరగతి నుండి ఇంటర్ వరకు ఉన్న గురుకుల పాఠశాలలు 500 వరకు ఉండగా, కేవలం ఇంటర్మీడియట్ బోధిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలు 469 మాత్రమే ఉన్నాయి. ఇక ప్రైవేటు రంగంలో ఇంటర్మీడియట్ బోధించే కళాశాలల సంఖ్య 1385 ఉన్నాయి. అంటే ప్రైవేటు రంగంలోనే జూనియర్ కళాశాలలు అధిక సంఖ్యలో ఉన్నాయి. ఇక కార్పొరేట్ కళాశాలలు అయితే ఒక్కో పట్టణం లో పది జూనియర్ కళాశాలలు బ్రాంచీలు పెట్టి నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కేవలం ఇంటర్మీడియట్ మాత్రమే బోధిస్తారు. ఇంటర్మీడియట్ బోధించే లెక్చరర్లు పిజి టీచర్లు ప్రభుత్వ రంగంలో 6,992 మంది ఉన్నారు. ఇంత మంది లెక్చరర్స్ ఉన్న ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థుల సంఖ్య ఎందుకు నానాటికీ తీసికట్టు నాగంబొట్టు అనే సామెత గా మారింది. జూనియర్ కళాశాల వ్యవస్థ పతనంలో చాలా కారణాలు ఉన్నాయి. ఇక్కడ బోధించే ఉపాధ్యాయులు తమ క్యాచ్‌మెంట్ ఏరియాలోని విద్యార్థులను తమ కళాశాలలో చేరమని కనీసం అడగరు. జూనియర్ కళాశాలల్లో సరైన మానెటరింగ్ ప్రక్రియ ఉండడం లేదు. జూనియర్ లెక్చరర్ల నియామకంలో కూడా పిజి అరకొర పూర్తి చేసిన బోధనేతర సిబ్బందిని ప్రమోషన్లపై లెక్చరర్లుగా నియమించడం కూడా ఒక రకంగా విద్యా ప్రమాణాల తరుగుదలకు కారణం అవుతున్నది. ఇప్పుడు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో బోధించే లెక్చరర్లు అన్ని సబ్జెక్టులకు ఉన్నప్పటికీ విద్యార్థుల సంఖ్య మాత్రం అందుకనుగుణంగా లేదు. నూతన విద్యా విదానం 2020 ప్రకారం, విద్యాహక్కు చట్టం -2009 ప్రకారం 2ం3ం3ం4 ప్యాట్రన్ ప్రకారం 9, 10 తరగతుల్లో ఇంటర్ విద్యను పాఠశాలలోనే నిర్వహించవలసి ఉంది. కానీ, చట్టం వచ్చి 15 ఏళ్ళు అయినా ఆ ప్యాట్రన్ అమలు జరపడంలో ఇంకా ప్రభుత్వాలు మీనమేషాలు లెక్కిస్తున్నారు. ఇంటర్ కళాశాలల్లో బోధించే జూనియర్ లెక్చరర్స్ కూడా ఇంటర్మీడియట్ విద్యను పాఠశాలలో విలీనం చేయడాన్ని వ్యతిరేకిస్తున్నారు. ఇంటర్ విద్య పాఠశాలలో కొనసాగించడం వలన ప్రైవేటు కళాశాల వ్యవస్థ కొంతలో కొంతైనా దెబ్బ తింటుంది. సామాన్య ప్రజలకు ఇంటర్మీడియట్ చదువులో ఫీజులు భారం కూడా తగ్గే అవకాశం ఉంది. ప్రభుత్వాలు ఎంతసేపు ఉన్న వ్యవస్థలను డొలుపుకుపోయో ధోరణి తప్ప నూతన మార్పులు స్వీకరించే పరిస్థితి లేదు? ఇంకా ప్రైవేటు జూనియర్ కళాశాలలు, కార్పొరేట్ కళాశాలలు ఫీజులదందా మామూలు గా లేదు. ఒక్క 'డే' స్కాలర్‌కే లక్ష రూపాయలు ఫీజు వసూలు చేస్తున్నారు. ఇక రెసిడెన్షియల్ కళాశాలలోనైతే రెండు లక్షల నుండి మూడు లక్షలు దండుకుంటున్నారు. మొదట విద్యార్థుల చేర్చుకుని వరకు సౌమ్యంగా కనిపించిన యాజమాన్యం ఫీజులు వసూలు సమయానికి కఠినంగా మారుతున్నారు. సామాన్యుల ఆర్థిక స్థితిగతులు కూడా ఎంతమాత్రం పరిగణలోనికి తీసుకోకుండా వేధింపులకు గురిచేస్తారు. పిల్లలను కూడా మానసికంగా, భౌతికంగా చేసే వేధింపులకు తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలు అనేకం వెలుగు చూస్తున్నాయి. ప్రైవేటు కళాశాలలు ఎక్కువ మంది ఎంఎల్‌సిలు, ఎంఎల్ఏలు నడపడం వలన పరోక్షంగా ప్రభుత్వం మద్దతు కూడా వీరికి అన్యోపదేశంగా లభిస్తుంది. ఇకపోతే ఇప్పటికే ఇంటర్మీడియట్ అనుబంధంగా ఉన్న గురుకుల పాఠశాల అనుభవాలు తీసుకొని కొన్ని పాఠశాలల్లోనైనా ఇంటర్ అందుబాటులోకి వస్తే బాలికల డ్రాప్‌అవుట్స్ సంఖ్య, బాల్యవివాహాలు సంఖ్య కొంత వరకు తగ్గే అవకాశం ఉంది. ఇక పాఠశాల ఇంటర్ విద్యలో పాలిటెక్నిక్ విద్యను విలీనం చేయాల్సిన అవసరం ఉంది. లేబరేటరీ టెక్నీషియన్, నర్స్ శిక్షణ, పారిశ్రామిక శిక్షణ, కంప్యూటర్ విద్య, కృత్రిమ మేధ, ఫ్యాషన్ డిజైన్, అగ్రికల్చర్, సిరికల్చర్, హార్టికల్చర్ లాంటి వృత్తి విద్యా కోర్సులు చేర్చడం వలన బడుగుబలహీన వర్గాల విద్యార్థులకు న్యాయం జరగడంతోపాటు ప్రభుత్వ పాఠశాల జూనియర్ కళాశాలలుకు ప్రాణప్రతిష్ట చేసినట్లు అవుతుంది. ఈ దశలో ఎంసెట్ లాంటి శిక్షణతో పాటు, లైంగిక విద్య, నైతిక విద్య సైతం బోధించడం ఇంటర్మీడియట్ స్థాయిలో సామాజిక అవసరంగా భావించాల్సి ఉంటుంది. అంతేకాక, ఇంటర్మీడియట్ స్థాయిలో విద్యార్థుల మాతృభాషను లాంగ్వేజ్‌గా తప్పనిసరిగా చేయాల్సిన అవసరం కూడా ఉంది. ప్రైవేటు కళాశాలలు వేసవి సెలవులులో ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఇంగీష్, తెలుగు, సంస్కృతం లాంటి లాంగ్వేజ్ సిలబస్ పూర్తి చేసుకొని ఇంకా సమయమంతా గణితం, సైన్స్ బోధనపై దృష్టి పెట్టడం వలన ప్రవేశ పరీక్షలలో రాణిస్తున్నారు. ఒత్తిడి లేని, స్వేచ్ఛాయుత వాతావరణంలో విద్య ఒక్క ప్రభుత్వ రంగంలోనే లభిస్తుంది. కనుక కీలకమైన ఇంటర్మీడియట్ విద్యలో విద్యార్థిని తమ భవిష్యత్ లక్ష్యాల వైపు మళ్ళించే శాస్త్రీయ విద్య తప్పనిసరిగా అవసరం అవుతుంది. తాము ఇంటర్మీడియట్ స్థాయిలో నేర్చుకునే విద్య జీవితానుభవంలో ఉపయోగపడేది. తమ ఉపాధి అవకాశాలు కల్పించేదిగా, కనీసం పెంచేదిగా ఉండాలి. ఆ దిశగా ప్రభుత్వ ఆలోచనలు ఉండాలని, ఇంటర్ విద్యలో గౌరవప్రదమైన సంస్కరణలు రావాలని కోరుకుందాం. ఇంటర్ చదువుత్రిశంకు స్వర్గంలా కాకుండా విద్యార్థుల భవిష్యత్‌కు బాటలు వేసే సంపూర్ణ అనుభవాలు, నైపుణ్యాలు నేర్పేదిగా, తీర్చిదిద్దేది గా ఆ మార్పులు ఉండాలని కోరుకుందాం

# దేశానికే ఉక్కు చట్రంగా నిలుస్తున్న సివిల్ సర్వెంట్స్



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

ప్రభుత్వ పాలన సజావుగా జరగడానికి, అర్హులందరికీ పథకాలు చేరడానికి, అవినీతిరహిత పాలనకు, కొత్త పథకాలను రచించి అమలు చేయడానికి, అన్ని ప్రభుత్వ విభాగాలను సమన్వయపరుస్తూ అభివృద్ధిని పరుగులు పెట్టించడానికి, అందరికీ సమన్యాయం చేయడానికి, శాంతిభద్రతల పరిరక్షణ, అంకిత భావంతో నిస్వార్థ సేవకు నిలువెత్తు నిదర్శనంగా జాతీయ సినిల్ సర్వీసెస్‌కు సంబంధించిన ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ లాంటి పలు రకాలైన ఉన్నతాధికారులు నిలుస్తున్నారు. సివిల్ సర్వెంట్లు జాతికి ఉక్కు చట్రాలుగా నిలుస్తున్నారని సర్దార్ పటేల్ అనడం సముచితంగా ఉన్నది. ప్రభుత్వ యంత్రాంగంలో ప్రత్యేక స్థానం ఏర్పరచుకున్న సివిల్ సర్వెంట్ల గూర్చి అవగాహన కల్పించడానికి, వారి అమూల్య నిస్వార్థ సేవలను కొనియాడడానికి ప్రతి ఏట 21 ఏప్రిల్ రోజున దేశవ్యాప్తంగా "జాతీయ సివిల్ సర్వీసెస్ దినోత్సవం" జరుపుకోవడం ఆనవాయితీగా మారింది.

జాతీయ సివిల్ సర్వీసెస్ దినోత్సవం చరిత్ర:

21 ఏప్రిల్ 1947న నాటి స్వతంత్ర భారత తొలి గృహాల మంత్రి సర్దార్ పటేల్ తొలి బ్యాచ్ ఐఏఎస్ ప్రొబేషనర్లను ఉద్దేశించి మాట్లాడుతూ "భారత దేశానికే ఉక్కు చట్రాలు (స్టీల్ ఫ్రేమ్స్)గా సివిల్ సర్వెంట్స్" నిలుస్తారని పేర్కొనడం జరిగింది. జాతీయ సమైక్యతను కాపాడుతూ సమగ్రాభివృద్ధి దిశగా ముందుకు సాగడానికి సివిల్ సర్వెంట్స్ చేసేతున్న సేవలు అనన్య సామాన్యని కొనియాడడం నేటికీ జరుగుతూనే ఉన్నది. సివిల్ సర్వెంట్స్ అనాదిగా చూపుతున్న అంకితభావం, అమూల్య సేవలు, అవసర సంస్కరణలు, సుపరిపాలన, విలక్షణ పని తీరు లాంటి అంశాలను గుర్తు చేసుకోవడానికి 2006 నుంచి ప్రతి ఏట 21 ఏప్రిల్ రోజున జాతీయ సివిల్ సర్వీసెస్ దినోత్సవం నిర్వహిణచుకుంటున్నాం.

భారత సివిల్ సర్వీసెస్ పితామహుడు:

బ్రిటీష్ ఇండియా గవర్నర్ జనరల్ (1786 – 93) "చార్లెస్ కార్న్‌వాలిస్" తొలిసారి భారత సివిల్ సర్వీస్ విభాగాన్ని ప్రారంభించడం, దాని క్రమశిక్షణాయుత నిర్మాణంతో పాటు భారతీయ యువతకు కూడా సివిల్ సర్వీసుల్లో చేరడానికి అవకాశం కల్పించడం కారణంగా చార్లెస్ కార్న్‌వాలిస్‌ను భారత సివిల్ సర్వీసెస్ పితామహుడిగా అభివర్ణించారు. కార్న్‌వాలిస్ చొరవతో ప్రతిభ ఆధారిత పదోన్నతుల కల్పన, అవినీతికి తావులేకుండా సివిల్ సర్వెంట్స్‌కు ఉన్నత వేతనాలు అందించడం, నైతిక విలువల ప్రమాణాలు అమలు చేయడం లాంటి ప్రగతిశీల విధానాలను అమలులోకి తేవడం కూడా జరిగిందని గమనించాలి. నేటి సివిల్ సర్వీసెస్ విభాగానికి నాటి సంస్కరణలే పునాది మారడం హర్షణీయం.

యుపిఎస్‌సి పరీక్షలతో సివిల్ సర్వెంట్స్ ఎంపిక:


ఇండియన్ సివిల్ సర్వీసెస్ ఆక్ట్ 1861 ప్రకారం పోటీ పరీక్షలను నిర్వహించి సివిల్ సర్వెంట్స్‌ను ఎంపిక చేస్తారు. నేడు ప్రతి ఏట యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ లేదా యూపిఎస్‌సి నేతృత్వంలో మూడు దశల్లో సివిల్ సర్వెంట్స్ ఎంపిక పరీక్షను పకడ్బందీగా నిర్వహిస్తున్నారు. తొలుత ప్రిలిమినరీ రాత పరీక్ష, తర్వాత మెయిన్స్ రాత పరీక్ష, అంతిమంగా వ్యక్తిగత ఇంటర్వ్యూలను పారదర్శకంగా నిర్వహించి అభ్యర్థులను సివిల్ సర్వెంట్స్‌గా ఎంపికచేస్తారు. సివిల్ సర్వీస్ విభాగాన్ని క్రీ. పూ. 200 కాలంలోనే చైనాలో అమలు పరిచారని గమనించాలి.

జిల్లా కలెక్టర్లు, పోలీసు కమీషనర్లు లేదా ఎస్పీలు లాంటి సివిల్ సర్వెంట్స్ నిత్యం క్షేత్రస్థాయిలో తమ అపారమైన విధులను అవిశ్రాంతంగా నిర్వహిస్తున్నారు. ఆదర్శ ఉన్నతాధికారులుగా ఎనలేని సేవలు చేసేతున్న సివిల్ సర్వెంట్లలలో కొందరు స్వార్థం గుప్పిట్లో చిక్కి అవినీతి అక్రమాలు చేయడం, అధికారాలను దుర్వినియోగం చేయడం, రాజకీయ నాయకులకు గులాంగిరీ చేయడం లాంటి లంచాలు, అపకీర్తి మరకలతో సివిల్ సర్వెంట్ల వర్గానికే అపకీర్తి తేవడం విచారకరం. ఇప్పటికైనా సివిల్ సర్వెంట్లు తమ తమ విధులను సక్రమంగా నిర్వహిస్తూ పేదల పక్షపాతులుగా, నైతిక విలువల పరిరక్షకులుగా నిలవాలని కోరుకుందాం, నికార్సయిన సివిల్ సర్వెంట్లకు శుభాకాంక్షలు తెలియజేద్దాం.

# పాలనా యంత్రాంగానికి వెన్నెముకలు పౌర సేవలు

జాతీయ పౌర సేవల దినోత్సవం ఏప్రిల్ 21న దేశవ్యాప్తంగా ప్రతి ఏట నిర్వహిస్తారు. భారత పౌర సేవలు, (సివిల్ సర్వీసెస్) అంటే ప్రభుత్వ అధికా రులు దేశానికి, ప్రజలకు చేసే సేవలు. భారత పరిపాలనా వ్యవస్థలో ఈ "భారత పౌర సేవలు" అతిముఖ్య రంగం. భారతీయ పార్లమెంటరీ ప్రజాతంత్ర వ్యవస్థలో పరిపాలనా బాధ్యతలను నిర్వర్తిం చే గురుతర బాధ్యత ఈ రంగానిది. ప్రజాస్వామ్యంలో ప్రజలచే ఎన్నుకోబడ్డ ప్రతినిధులు ప్రభుత్వంలో ఉంటూ మంత్రులుగా వ్యవహరిస్తారు. అలా కొద్ది మంది ప్రజా ప్రతినిధులు పరిపాలన సాగించడం సాధ్యం కాని విషయం. సేవారంగంలో గల సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొనే బాధ్యతను పౌర సేవల అధికారు లు నిర్వర్తిస్తారు. ప్రభుత్వ ప్రతినిధులుగా శాసన కర్తలుగా, మంత్రులు పాలసీలను తయారు చేస్తే, సేవారంగం వాటిని అమలు పరుస్తుంది.

పౌర సేవల వ్యవస్థ పరిపాలన యంత్రాంగానికి వెన్నుముక లాంటిది. ఇది రిపబ్లిక్ ఆఫ్ ఇండియా శాశ్వత కార్యనిర్వాహక శాఖ. ప్రభుత్వం రూపొందించిన విధానాలను, పథకాలను క్షేత్ర స్థాయిలో విజయ వంతంగా అమలు జరిపే బాధ్యత పౌర సేవకులదే. పౌర సేవల విభాగాలు మూడుగా విభజింప బడ్డాయి. ఇవి రాజ్యాంగ అధికారాలచే ఏర్పాటు చేయబడ్డాయి. ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ (ఐఏఎస్), ఇండియన్ పోలీస్ సర్వీస్ (ఐపీఎస్), ఇండియన్ ఫారెన్ సర్వీస్ (ఐఎఫ్ఎస్) లతోపాటు సెంట్రల్ గ్రూప్ ఏ అండ్ గ్రూప్ బీ తదితర సర్వీసులు. ప్రస్తుతం అమలులో వున్న భారత పౌరసేవా రంగం (ఇండియన్ సివిల్ సర్వీసెస్) పూర్వ బ్రిటీషు ఇండియా భారత ప్రజా సేవ విధానాలపై ఆధారపడి భారత విభజన జరిగిన 1947 తరువాత నుండి అమలులోకి వచ్చింది. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, తద్వారా ప్రజలు వారివారి ప్రాథమిక హక్కులను పొందేలా చూడాలన్న ఉద్దేశ్యంతో జాతీయ పౌర సేవల సంస్థ 2016, ఏప్రిల్ 21 ఈ పౌర సేవల దినోత్సవాన్ని ప్రారంభించింది. పౌర సేవల అధికారుల పనుల కార్యక్రమాలను ప్రోత్సహించేందుకు, ప్రశంసిం చేందుకు పౌర సేవలం దినోత్సవాన్ని ప్రతి ఏడాది




నిర్వహిస్తున్నారు. బ్రిటిష్ కాలంలోనే పౌర సేవలు అనే పదం పుట్టింది. వారన్ హెస్టింగ్స్, చార్లెస్ కార్న్ వాలిస్, ఈ సేవలకు పునాదులు వేశారు. బ్రిటిష్ రాజ్ నుంచి పూర్తిగా స్వేచ్ఛ విముక్తులైన తర్వాత అడ్మినిస్ట్రేటివ్ విధానాన్ని పరిపాలనా విభాగం చూసు కునేది. భారతీయుల పౌర సేవల స్థానంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీసులను తీసుకొచ్చారు. బ్రిటిష్ పాలనలో ఉన్న ఇండియన్ సివిల్ సర్వీస్ భారత స్వతంత్ర ప్రతిపత్తి అనంతరం ఆల్ ఇండియా సివిల్ సర్వీస్ గా మారింది. ఏప్రిల్ 21, 1947న స్వదేశీ పార్లమెంటు సభ్యుడు సర్దార్ వ్లభాయ్ పటేల్ అఖిల భారత సేవలను ప్రారంభిం చారు. 1947లో ఢిల్లీలోని మెట్‌కాల్ఫ్ హౌస్‌లో స్వతంత్ర భారత తొలి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీసెస్ ఆఫీసర్ల ప్రొబేషనర్లను ఉద్దేశించి ప్రసంగించిన రోజు జ్ఞాపకా ర్థం ఈ తేదీని ఎంచుకున్నారు. అతను సివిల్ సర్వెంట్లను స్టీల్ ఫ్రేం (ఉక్కు చట్రం) ఆఫ్ ఇండియాగా పేర్కొన్నాడు. అటువంటి మొదటి కార్యక్రమం 21 ఏప్రిల్ 2006న న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగింది. పౌర సేవల అధికారులు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రాలు, పబ్లిక్ రంగ సంస్థలలో పట్టున్న, వ్యూహాత్మక స్థానాలున్నవారు. ఈ అధికారులు ప్రభుత్వ విధానాలను అమలు పరచి పర్యవేక్షిస్తారు.

ప్రభుత్వం వారు చేపట్టే పనులకు, విధానాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుంది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఉన్నతమైన సేవలందించిన వ్యక్తులకు బృందాలను పురస్కారాలను ప్రదానం చేస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన చాలా నుంది. అధికారులకు వారి అసాధారణమైన సేవలకు గుర్తింపుగా ప్రధాన మంత్రి పురస్కారాన్ని ఇస్తారు. అత్యుత్తమ సేవలను అందించిన వారికి "ప్రధాన మంత్రి "అవార్డును ఇస్తారు.

పౌర సేవల విషయంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవటానికి భవిష్యత్తులో ఎలాంటి ప్రణాళికలు రూపొందించాలోనన్న అంశంపై పౌర సేవల ఉద్యోగులకు శిక్షణా కార్యాక్రమాలు నిర్వహించ బడుతాయి. పౌర సేవల గురించి, పౌరుల హక్కుల గురించి గ్రామస్థాయిలో గ్రామస్తులకు, విద్యార్థులకు అవగాహన కలిపిస్తారు. విశ్వవిద్యాలయ పట్టభద్రులు, పైబడి విద్యగల వారిని యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యు.పి.ఎస్.సి) ఒక ప్రత్యేక పరీక్షా విధానం ద్వారా సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్, ఇండియన్ ఇంజనీరింగ్ సర్వీసెస్ పరీక్షలు నిర్వహించి అర్హత పొందినవారిని ఆయా సేవా రంగాలలో నియమిస్తారు. ముఖ్యమైన కార్యక్రమాలకు వినూత్న ఆవిష్కరణలకు చెందిన కేటగిరీలలో పురస్కారాలను ఇస్తుంటారు. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన, దీన్ దయాళ్ ఉపాధ్యాయ కౌసల్ యోజన, నమామి గంగే యోజన, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, స్వచ్ఛ భారత్, డిజిటల్ చెల్లింపుల వంటి కీలక కార్యక్రమాల అమలు ప్రాతి పదికన అవార్డుల ప్రదానం చేస్తారు. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమాలు నవీన భారతానికి ఎంతో కీలకంగా ఉంటున్నాయి. నూతన భారత కలలను సాకారం చేసేందుకు ఈ అవార్డులను ప్రోత్సాహకంగా అందిస్తున్నారు.

# నటనకు జీవితాన్ని అంకితం చేసిన భాను ప్రకాష్



బాల్యం నుండే నటనపై ఆసక్తి కలిగి, చివరి శ్వాస వరకు నాటకం కోసమే జీవించిన కృషీవలుడు భానుప్రకాష్. నటనలో, దర్శకత్వం వహించడంలో, నటులను తీర్చి దిద్దడంలో భాను ప్రకాశ్ అందెవేసిన చేయిగా పేరొందాడు.

భాను ప్రకాష్ (బొల్లంపల్లి భాను ప్రకాష్ రావు) (ఏప్రిల్ 21, 1939 – జూన్ 7, 2009) తెలంగాణ రాష్ట్ర ప్రముఖ రంగస్థల నటుడు, దర్శకుడు. భాను ప్రకాష్ 1939, ఏప్రిల్ 21న వెంకటహరి, అండాలమ్మ దంపతులకు నల్లగొండలో జన్మించాడు. హెచ్.ఎ.ఎల్.లో ఉద్యోగం చేసేవాడు. ఆయన మేనమామ ధరణి శ్రీనివాసరావు నాటక రచయిత అవ్వడంవల్ల భాను ప్రకాష్ కేశవ్ మెమోరియల్ స్కూల్లో చదువుతున్న సమయంలో 11 ఏళ్ల వయస్సులోనే తొలిసారిగా వార్షికోత్సవాల సందర్భంగా స్టేజీపై తార్‌మార్ నాటకంలో నటించాడు. ప్రిన్సిపాల్ మొమెంటోతో ప్రశంసించడంతో నటనపట్ల తనలోని ఆసక్తిని పెంచుకున్న భాను ప్రకాష్ తమ కాలనీలోని మిత్రులతో కలిసి నాటకాలు రూపొందించి వినాయకచవితి మండపాల్లో ప్రదర్శించేవాడు. హైదరాబాదులో ఎస్.కె. ఆంజనేయులుకు చెందిన నాటక సంస్థ నిర్వహించే 'విస్మృతి' నాట్యమండలి నాటకాలు, రిహార్సల్స్‌ని చూసి తాను కూడా నాటక దర్శకత్వం చేయాలను కున్నాడు. ఇంటర్ కాలేజీస్థాయి నాటక పోటీల్లో సైఫాబాద్ సైన్స్ కళాశాల నుండి స్వీయ దర్శకత్వంలో 'డాక్టర్ యజ్ఞం' నాటికలో డా. యజ్ఞం పాత్రలో నటించాడు. ఆ పోటీలో బహుమతులు రావడంతో దర్శకుడిగా తొలి ప్రయత్నంలోనే విజయం సాధించాడు. ఆ తరువాత 'గాలివాన', 'గుడిగంటలు', 'గాలిపటం', 'శ్రీమాన్ శ్రీమతి' వంటి నాటకాలలో నటిస్తూ, దర్శకత్వం వహించాడు. 1964లో 'యాచకులు'లో భాను ప్రకాష్ నటనకు మంచి గుర్తింపు వచ్చింది. 'కళారాధన' సంస్థను స్థాపించి 'వలయం', ' గాలివాన', ' కెరటాలు' వంటి నాటకాలు ప్రదర్శించాడు. ఈ సంస్థను 'గ్రేట్ ఈస్ట్రన్ సర్కస్8 కంపెని' అని పిలిచేవారు. ఈ సంస్థ ద్వారా నటుడు నూతన్ ప్రసాద్ నాటకరంగానికి పరిచయ మయ్యాడు. 'చీకటి కోణాలు' నాటకంలో భాను ప్రకాష్ నటనను స్థానం నరసింహారావు అభినందించాడు. 'ఆకాశవాణి'లో కూడా ఆయన 'ఏ గ్రేడ్' ఆర్టిస్టుగా చాలా నాటకాల్లో పాల్గొన్నాడు. ఢిల్లీ, మద్రాస్, కలకత్తా, కాన్పూర్‌లలో నాటకాలను ప్రదర్శించాడు. 'చంద్రగుప్త', 'కన్యాశుల్కం', 'విశ్వశాంతి', 'సుడిగాలి', 'ఆపద్బాంధవులు', 'న్యాయం', 'పత్తర్ కె ఆంసూ', 'తాజ్ కీ ఛాయామే', 'గాలివాన ', 'జీవన్నాటకం', 'ఒంటి కాలి పురుగు', 'గాలి గోపురం', 'బాపూ బాటలో' వంటి నాటకాలు మంచి పేరు తెచ్చాయి. 'ప్రతిధ్వనులు', 'ప్రతిబింబాలు', 'వాన వెలిసింది', 'గాలిపటం', 'కాలం వెనక్కు వెళ్లింది' వంటి నాటికల్లో తన నటన ద్వారాను మంచిపేరు పొందాడు. ప్రధానంగా హైదరాబాదు రాష్ట్రంలో సాంఘిక నాటకానికి నాంది పలికాడు. భాను ప్రకాష్ నాటకాన్ని చూసిన నిర్మాత దుక్కిపాటి మధు సూదనరావు 1964లో డాక్టర్ చక్రవర్తి సినిమాలో చిన్న పాత్రను ఇచ్చాడు. ఆ తర్వాత పూలరంగడులో ఎలాంటి టెస్టు లేకుండానే పూర్తి నిడివిగల విలనీ పాత్రను ఇచ్చాడు.

డాక్టర్ చక్రవర్తి (1964), పూల రంగడు (1967), చదువుకున్న అమ్మాయిలు (1963),

బుద్ధిమంతుడు, ఆత్మీయులు (1969), అమాయకురాలు (1971), విచిత్ర బంధం (1972), భక్త తుకారాం (1973),

అన్నదమ్ముల అనుబంధం (1975), కల్పన (1977), అన్నదమ్ముల సవాల్ (1978), ముద్దుల కొడుకు, సీతే రాముడైతే (1979), పారిజాతం, శుభోదయం, అగ్ని సంస్కారం (1980), నాగురుశిష్యులు (1981), పెళ్లీడు పిల్లలు (1982), యుగ కర్తలు(1987), పల్లె పిలిచింది, రాధాకృష్ణ, చిల్లర దేవుళ్లు, దయామయుడు, శంకర్‌దాదా జిందాబాద్ (చివరి సినిమా) తదితర చిత్రాలలో విభిన్న పాత్రలు పోషించాడు. 50 ఏళ్లకు పైగా రంగస్థల, సినీ రంగాలకు ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా అనేక అవార్డులు, పురస్కారాలు లభించాయి. 'సుడిగాలి', 'గాలివాన', 'కెరటాలు' నాటకాలకు ఉత్తమ దర్శకుడిగా వరుసగా మూడుసార్లు ఎంపికై 'రోలింగ్ షీల్డ్' అందుకున్నాడు. 1972లో మరో రెండు బంగారు పతకాలను, 1974లో 'బళ్లారి రాఘవ' అవార్డుతో వెండి కిరీటం పొందాడు.

'యువ కళావాహిని' సంస్థ కె. వెంకటేశ్వరరావు అవార్డు, అవార్డు, తెలుగు విశ్వ విద్యాలయం ఉత్తమ నటుడి అవార్డు, 1992లో ఎ.ఆర్.కృష్ణ స్మారక పురస్కారం, 1998లో ఉగాది పురస్కారం, జూలూరు వీరేశలింగం అవార్డు, కిన్నెర ఉగాది పురస్కారం, నాటక కృషీవలుడు పురస్కారం, రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక నందమూరి తారక రామారావు రంగస్థల పురస్కారం (2017) ఆయనకు లభించాయి. చివరి శ్వాస వరకు నాటకం కోసమే జీవించిన భాను ప్రకాష్ 2009, జూన్ 7 న తన 70వ యేట తనువు చాలించారు.

# అసమాన మేధావి....శకుంతలా దేవి

ఆమె అంక గణితంలో నిపుణురాలు. గణితావధాని. చాలా వేగంగా గణనలు చేయగల సామర్థ్యం కలిగిన ఆమెను "మానవ కంప్యూటర్" అని పిలుస్తారు. గణిత మాంత్రికురాలిగా సుప్రసిద్ధులు. శతాబ్దంలో ఆమెకు ఏదైనా తేదీ ఇస్తే, అది వారంలో ఏ రోజు పడిపోయిందో చెప్పగలిగిన అసాధారణ ప్రజ్ఞాశాలి. మైండ్ డైనమిక్స్' అని పిలిచే భావనను అభివృద్ధి చేసిన మేధావి. ఆమెనే మానవ నిర్మిత కంప్యూటర్ కన్న గొప్ప గణకురాలిగా ప్రపంచ వ్యాప్త గుర్తింపు పొందిన గణిత శాస్త్ర వేత్త శకుంతలా దేవి. శకుంతలా దేవిని (నవంబరు 4, 1929 ఏప్రిల్ 21, 2013 ) మానవ గణన యంత్రము అని పిలుస్తారు. ఆమె ప్రపంచ వ్యాప్తంగా అనేక గణితావధానములు నిర్వహించి గణన యంత్రము కంటే వేగంగా పలు సమస్యలను పరిష్కరించారు. ప్రపంచంలో అతి వేగంగా గణనలు చేయుటలో గిన్నిస్ వరల్డ్ రికార్డును స్వంతం చేసుకున్నారు. బెంగళూరులోని బ్రాహ్మణ పూజారుల ప్రసిద్ధ కుటుంబంలో జన్మించిన శకుంతల దేవి తన తాత నుండి గణితంలో ప్రారంభ పాఠాలు పొందారు. ఐదు సంవత్సరాల వయస్సులో ఆమె చైల్డ్ ప్రాడిజీగా మరియు సంక్లిష్ట మానసిక అంక గణితంలో నిపుణురాలిగా గుర్తించబడింది. ఆ చిన్న వయస్సులో, ఆమె క్యూబ్ మూలాలను లెక్కించటం వంటి గణిత సమస్యలను పరిష్కరించడంలో నిపుణురాలు అయ్యింది. ఒక సంవత్సరం తరువాత మైసూర్ విశ్వ విద్యాలయంలోని విద్యార్థులు, ప్రొఫెసర్ల పెద్ద సమావేశానికి వెళ్ళి ఆమె తన ప్రతిభను ప్రదర్శించింది. ఎనిమిదేళ్ల వయసులో అన్నామలై విశ్వ విద్యాలయంలో ఆమె ప్రదర్శనతో శకుంతలాదేవిని బాలమేధావిగా గుర్తించారు. శకుంతలాదేవి 1960లో కోల్ కతాకు చెందిన ఐఏఎస్ పరితోష్ బెనర్జీని వివాహం చేసుకున్నారు. బెనర్జీ స్వలింగ సంపర్కం గురించి వెల్లడి కావడంతో ఆ వివాహం త్వరలోనే విడిపోయింది. అయితే ఈ ఘటన శకుంతల దేవికి, ఉత్ప్రేరకంగా పనిచేసింది, ఆమె మానవత్వం గురించి లోతుగా పరిశోధించడానికి సహాయపడింది. 1977 లో ది వరల్డ్ ఆఫ్ హోమోసెక్సువల్స్ అనే పుస్తకాన్ని రాయడానికి ఆమెను దారితీసింది. అమె రాసిన పుస్తకంలో స్వలింగ సంపర్కం అనైతికం అనే విషయాన్ని ఆమె సవాలు చేసింది. శకుంతలాదేవి తన సామర్థ్యాలను, తన సామర్థ్యాలను ఉపయోగించు కుంటూ, తన జీవితాన్ని అన్వేషించి, మానవత్వాన్ని చాటుకునే తపనతో, తన జీవితాన్ని గురించి ప్రసంగాలలో చెబుతూ ఉండేవారు. ఆమె ఎన్నో రచనకు చేశారు. మానవ మనస్సు కంప్యూటర్ కంటే సాటిలేని సామర్థ్యాలను కలిగి ఉందని, మానవ మనస్సును కంప్యూటర్లతో పోల్చడం సముచితం కాదని ఆమె అభిప్రాయ పడ్డారు. శకుంతలా దేవి తమ గణిత ప్రతిభను ప్రదర్శిస్తూ ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలలో పర్యటించారు. ఆమె తన తండ్రితో కలిసి 1944 లో లండన్‌కు వెళ్లారు. ఆమె 1950 లో ఐరోపా పర్యటన 1976లో న్యూయార్క్ నగరంలో ప్రదర్శనలు ఇచ్చారు. 1988 లో, బర్కిలీలోని కాలిఫోర్నియా విశ్వ విద్యాలయంలో విద్యా మనస్తత్వ శాస్త్రం ప్రొఫెసర్ ఆర్థర్ జెన్సన్ వద్ద అధ్యయనం చేయటానికి ఆమె వెళ్లారు. ఆర్థర్ జెన్సెన్ స్వయంగా శకుంతలా దేవి గణిత ప్రతిభను పరిశీలించి అవాక్కయ్యారు. 1977లో అమెరికాలో ఓసారి ఒక కంప్యూటర్ తో శకుంతలా దేవికి పోటీ పెట్టారు. 188132517 అనే సంఖ్యకు మూడో వర్గం కనుక్కోవడంలో పోటీ పెట్టగా, ఆమె కంప్యూటర్ ను ఓడించారు. 1980 జూన్ నెలలో 13 అంకెలున్న రెండు సంఖ్యలు తీసుకున్నారు. 76,86,36,97,74,870 అనే సంఖ్యతో 24,65,09,97,45,779 అనే సంఖ్యను హెచ్చవేస్తే ఎంత వస్తుందని లండన్ ఇంపీరియల్ కాలేజిలోని కంప్యూటర్ విభాగంలోని ఓ సూపర్ కంప్యూటర్ శకుంతలా దేవిని ప్రశ్నించింది. దానికిఅయితే ఆమె కేవలం 28 సెకన్లలో... 18,947,668,177,995,426,462,773,730...సమాధానం ఇచ్చారు. ఆలా గిన్నీస్ బుక్ రికార్డ్ ఆమె సొంతం అయింది. ఆమె గత శతాబ్ద కాలంలో ఏ తేదీ చెప్పినా అది ఏ వారం అవుతుందో క్షణంలో ఆమె చెప్పేవారు. దేవి 1969 లో ఫిలిప్పీన్స్ విశ్వవిద్యాలయం విశిష్ట మహిళల పురస్కారాన్ని గెలుచుకుంది. ఆమె 1988 లో వాషింగ్టన్ డిసిలో రామానుజన్ మ్యాథమెటికల్ జీనియస్ అవార్డుతో సత్కరించింది. తమ 83వ ఏట 2013 ఏప్రిల్ 21న ఆమె బెంగళూరులోని ఓ ఆస్పత్రిలో కన్ను మూశారు. గణితశాస్త్రాన్ని, ప్రాచీనకాలం నుండి ఎంతోమంది భారతీయులు అభివృద్ధి పరుస్తూ వచ్చారు. భారతీయ గణిత ఆవిష్కరణల్లో ముఖ్యమైనవిగా సున్నా వాడకం, బీజగణితం వంటివాటిని చెబుతారు. ప్రపంచంలో మేధావులుగా గుర్తించ బడిన ఆర్యభట్ట, వరాహ మిహిర కాలం నుండి అంకగణిత ప్రాధాన్యత ఉన్నప్పటికీ, ఇటీవలి సంవత్సరాలలో విద్యార్థులలో గణిత ఫోబియా అధికం అవుతుంది. ఉన్నత చదువుల కోసం గణితాన్ని ఎంచుకునే విద్యార్థుల సంఖ్య తగ్గుతున్నది. భారతదేశంలో సుమారు 1.3 మిలియన్ల పాఠశాలలు, 800 విశ్వవిద్యాలయాలను కలిగి ఉన్నా, గణిత ఉపాధ్యాయుల సంఖ్య నానాటికీ దిగదుడుపే అవుతున్నది. దేశంలో ఇంజనీరింగ్, ఉత్పత్తి, సమాచార సాంకేతికత, అంతరిక్ష తదితర శాస్త్రాలలో గణిత శాస్త్ర నిపుణులు అవసరం ఉన్న దృష్ట్యా, ప్రభుత్వాలు గణిత శాస్త్ర నిపుణులను తయారు చేయాల్సి ఉంది.

# పాత్రికేయుల మరణాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

-ఆపదలో ఉన్న జర్నలిస్టులను ఆదుకోవాలి
-జర్నలిస్టుల ఆరోగ్య భద్రతకు ప్రత్యేక పాలసీ తీసుకురావాలి
-నాగరాజు సంతాపసభలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్





హైదరాబాద్ ఏప్రిల్20(వుదయం ప్రతినిధి): రాష్ట్రంలో నిరంతరంగా కొనసాగుతున్న జర్నలిస్టుల ఆత్మహత్యలు,అనారోగ్య మరణాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారని, ఫలితంగా అనేక మంది జర్నలిస్టులు ఆర్థిక,ఆరోగ్య సమస్యలతో చనిపోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం హైదరాబాద్ చిక్కడపల్లిలోని త్యాగరాయగాన సభలో జరిగిన దివంగత సీనియర్ జర్నలిస్టు యడ్లపల్లి నాగరాజు సంతాప సభలో ఆయన పాల్గొని నాగరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ...ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమాన్ని ప్రభుత్వం విస్మరిస్తుందని ధ్వజమెత్తారు.

ఏళ్ళతరబడి జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల ఇవ్వకపోవడం, సరైన వైద్య ఆరోగ్య సదుపాయాలు కల్పించకపోవడం వల్ల ఎంతో మంది జర్నలిస్టులు ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలు చేసుకోవడం, అనారోగ్యంతో మరణించడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గడిచిన పదేళ్లలో నాగరాజు లాంటి జర్నలిస్టులు వందల సంఖ్యలో చనిపోయారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జర్నలిస్టుల సంక్షేమానికి నూతన పాలసీ తీసుకువచ్చి సంక్షేమ చర్యలు చేపట్టాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు అన్ని ప్రైవేటు, కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఉచిత వైద్య ఆరోగ్య సదుపాయం కల్పిస్తూ హెల్త్ కార్డులు జారీ చేయాలని, ఆర్థిక,ఆరోగ్య సమస్యలతో ఇబ్బందుల్లో ఉన్న జర్నలిస్టులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు. దాదాపు మూడున్నర దశాబ్దాలకు పైగా జర్నలిస్టుగా వివిధ పత్రికలు, టీవీ చానళ్లలో పనిచేసిన యడ్లపల్లి నాగరాజు నిబద్ధత కలిగిన నికార్సయిన జర్నలిస్టు అని ఆయన కొనియాడారు. ఒకవైపు జర్నలిజం వృత్తిలో విలువలకు ప్రాధాన్యమిస్తూనే మరోవైపు జర్నలిస్టుల సమస్యలపై పోరాడిన నాగరాజు మరణం జర్నలిజం వృత్తికి, జర్నలిస్టులకు తీరని లోటు అని అన్నారు. ఈ సంతాపసభలో సీనియర్ జర్నలిస్టులు, పూర్వం నాగరాజుతో కలిసి పనిచేసిన సహ పాత్రికేయులు ఉప్పు సత్యనారాయణ, జే.పద్మారావు, మోహన్ రావు, జగన్ రెడ్డి, యుగంధర్, పొగాకుబాలకృష్ణ, రమేష్, జీహెచ్ జె హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ యర్రమిల్లి రామారావు, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె.పాండురంగారావు, ఫోటో జర్నలిస్టులు శ్రీధర్,రహీం, పర్వతాలు తదితరులు పాల్గొని దివంగత నాగరాజుకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దివంగత జర్నలిస్టు నాగరాజు క్రమశిక్షణ,నిబద్ధత కలిగిన జర్నలిస్టు అని, ఎవరికీ తలవంచని నిగర్వి అని అన్నారు. నాగరాజు మరణంతో తాము ఓ మంచి జర్నలిస్టు మిత్రుడిని కోల్పోయామని అన్నారు.

# మానవత్వం చాటుకున్న కాకర్ల భీమయ్య సురేష్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు




నారాయణపేట టౌన్ ఏప్రిల్ 20(వుదయం ప్రతినిధి) నారాయణపేట జిల్లా కేంద్రానికి చెందిన కాకర్ల సురేష్ వెల్ఫేర్ సొసైటీ ద్వారా నిరుపేదలకు సహాయ సహకారాలు విస్తృతం చేస్తూ పలువురి మన్ననలు పొందుతున్నారు. సొసైటీ నిర్వాహకులు కాకర్ల భీమయ్య ఆదివారం నారాయణపేట పట్టణంలోని పాత బస్టాండ్ లో ఏర్పాటు చేసిన చలివేంద్రంలో వికలాంగునికి బట్టలు నిత్యవసర సరుకులను అందించారు. గత కొంతకాలంగా పట్టణంలోని పాత బస్టాండ్ లో గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రతినిత్యం పట్టణాలకు వస్తుండడంతో వేసవికాలం లో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రతి సంవత్సరం చలివేంద్రని ఏర్పాటు చేసి ప్రజల మన్ననలు పొందుతున్నారు. మూడవ వార్డ్ లోని నిరుపేద కుటుంబాలకు చెందిన పెళ్లి కూతుళ్లకు తాళిబొట్లను అందిస్తూ పెళ్లి తంతుల్లో తన వంతు సహకారం చేస్తూ ఆడబిడ్డల కుటుంబాలకు అండగా నిలుస్తున్నారు. మూడవ వార్డులో కాకర్ల సురేష్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పలు స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహిస్తూ యువకుల ను క్రీడల్లో రాణించేందుకు కూడా కాకర్ల సురేష్ వెల్ఫేర్ సొసైటీ ద్వారా ప్రతి సంవత్సరం క్రికెట్ పోటీలను నిర్వహిస్తూ వస్తున్నారు. ఆదివారం వికలాంగుడైన నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తికి బట్టలను నిత్యవసర సరుకులను అందించారు. దీంతో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండడంతో పట్టణంలోని ప్రముఖులు కాకర్ల భీమయ్యను అభినందిస్తున్నారు. సేవ చేయడంలో కాకర్ల భీమయ్య సేవలు వెలకట్టలేనివ్వని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తూ అభినందిస్తున్నారు.

# ఘనంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు

ఏప్రిల్ 21 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దమ్మపేట గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి. నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు దమ్మపేట బాలాజీ సెంటర్లో దొడ్డ సుబ్బారావు షాపు వద్ద దమ్మపేట తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం.9 గంటలకు. తెలుగుదేశం ముఖ్య కార్యకర్తల నడుమ కేక్ కట్ చేసి ఆంధ్రప్రదేశ్ నారాచంద్రబాబు నాయుడు .జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో తెలుగు రైతు అధ్యక్షులు గడ్డిపాటి సత్యనారాయణ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఎండి.వలి పాషా. మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు జన్మదినం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని చంద్రబాబు లాంటి ముఖ్యమంత్రి ఏ రాష్ట్రానికి ఉన్న ఆ రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెల్లడం ఖాయమని వారు అన్నారు అదేవిధంగా చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్లు సుఖ సంతోషంగా ఉండి మరి మరెన్నో పుట్టినరోజులు



జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో దమ్మపేట హమాలీ సంఘం అధ్యక్షుడు భోగి సత్యం. తెలుగుదేశం పార్టీ బీసీ నాయకుడు బంధం శ్రీనివాసరావు. నిదానపు మధుసూదన్ రావు. జంగిబిల్లి నాగరాజు. పామర్తి సర్వేశ్వరరావు. రాయల.వెంకటేశ్వరరావు. తదితర తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆశీర్వదించిన



రాయపర్తి ఏప్రిల్ 20 (వుదయం ప్రతినిధి ):మండలం,సూర్య తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మూనావత్ శంకర్-వాలి దంపతుల కుమారుడు మునవత్ రాజేష్ నాయక్-రేణుక ల వివాహ మహోత్సవ వేడుకల్లో పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొన్ని నూతన వధూవరులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలిపారు.ఝాన్సీ రాజేందర్ రెడ్డి వెంట బ్లాక్ అధ్యక్షులు హమ్య నాయక్, టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి పాలకుర్తి దేవస్థాన చైర్మన్ కృష్ణమాచార్యులు, మాచర్ల ప్రభాకర్ రెంటాల గోవర్ధన్ రెడ్డి సుదర్శన్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మహేందర్ రెడ్డి ఉల్లెంగళ నరసయ్య, మల్యాల నరసింహామూర్తి ,ఎస్టీ సెల్ మడల అధ్యక్షులు గూగుల్ శ్రీనివాస్ నాయక్ , గ్రామ పార్టీ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల లక్ష్మీ 4వ వర్ధంతి వేడుకలు...

**నివేదిత కృష్ణారావు ఆశ్రమంలో కోరుట్ల బస్టాండ్ ఆవరణలోని నిరాశ్రయులకు అన్న వితరణ...**
**కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్**





కోరుట్ల ఏప్రిల్ 20 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ తల్లి లక్ష్మి 4వ వర్ధంతి సందర్భంగా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో గల నివేదిత కృష్ణారావు ఆశ్రమంలో నివసిస్తున్న నిరాశ్రయులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం కోరుట్ల బస్టాండ్ ఆవరణలోని నిరాశ్రయులకు అన్న వితరణ చేపట్టారు ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ వసంత దంపతులతో పాటు తోడేటి శంకర్ గౌడ్ మ్యాకల నర్సయ్య కోట గంగాధర్ గౌడ్ తెడ్డువిజయ్ గంగాధర్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# 1962 ఉద్యోగుల వేతనాల వెతలు

- అర్థాకలి తో ఉద్యోగుల ఆకలి కేకలు
- సేవలు సరే జీతాల ఊసే లేదు
- 15నెలలుగా ఫండ్ ఇవ్వని ప్రభుత్వం
- జీతాలు రాక ఉద్యోగుల అరిగోస
- వచ్చే నెల సమ్మె యోచనలో ఉద్యోగులు




జగిత్యాల ఏప్రిల్ 20(వుదయం విలేకరి):ఆరోగ్యశ్రీ సేవల్లో భాగంగా 108 అంబులెన్స్ సర్వీసులు ప్రజల్లో ఎంత ప్రాచుర్యం పొందాయో అదే స్ఫూర్తితో మూగ జీవాలకు చికిత్స అందించాలని ఉద్దేశంతో అప్పటి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 1962 సంచార పశు వైద్య సంచార వాహనాలను రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి ఒకటి చొప్పున మొత్తం 100 అంబులె న్స్ లను 2017వ సంవత్సరంలో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించారు. 1962 వాహనాలు గ్రామీణ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో మూగజీవాలకు వైద్యం అందిస్తూ పాడి రైతుల మన్ననలు పొందాయి. ఒక్కో అంబులెన్స్ కు ఒక పశు వైద్య అధికారి పారావేట్ డ్రైవర్ హెల్పర్ లు ఉండగా రాష్ట్ర వ్యాప్తంగా 400 మంది సిబ్బందితో సేవలు అందిస్తున్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసే వాహన సిబ్బందికి సకాలంలో జీతాలు రాక అప్పుల్లో కూరుకుపోతున్నారు. గత 15 నెలలుగా ప్రభుత్వం 1962 సంచార వాహనాలను నిర్వహిస్తున్న సంస్థకు నిధులు చెల్లించకపోవడంతో 13 నెలలుగా సంస్థ ఉద్యోగులకు సొంతంగా జీతాలు చెల్లిస్తుంది. 3 నెలలకు ఒక సారి ఒక నెల కు సంబందించి జీతాలు సంస్థ చెల్లించినా అరకొర జీతంతో పూట గడవడమే కష్టంగా మారిందని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగులకు జీతాలు నిలిపివేయడంతో ఉద్యోగుల భవిష్యత్తు అగమ్య గోచరంలా మారింది. ప్రభుత్వం నిధులు సకాలంలో ఇవ్వకపో యినా క్షేత్ర స్థాయిలో సేవలకు అంతరాయం కలగకుండా సేవలు అందిస్తున్నా ప్రభుత్వం నిధులు విడుదల చేయటం లో జాప్యం చేస్తోందని ఉద్యోగులు వాపోతున్నారు.

**అరకొర జీతాలతో ఉద్యోగుల పస్తులు**

1962 సంచార వాహన వైద్య సేవలో సేవలు అందించే సిబ్బంది కి అరకుర వేతనాలు అందుతున్న సేవల పట్ల అంకితభావంతో పనిచేస్తూ తమ నిబద్ధతను చాటుతున్నారు. అయినప్ప టికీ ప్రభుత్వం అరకొర వేతనాలు అందిస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నా రు. పశు వైద్యానికి అందించే నిధులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా అందిస్తున్న ప్రస్తుతం పని చేస్తున్న వైద్యులకు 35 వేలు, అసిస్టెంట్ కు 14 వేలు, డ్రైవర్లకు 8 వేలు మాత్రమే చెల్లిస్తున్నారని, కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వు ల ప్రకారం పశు వైద్యునికి 56 వేలు, అసిస్టెంట్ కు 20 వేలు, డ్రైవర్ కు 18 వెల చొప్పున చెల్లించాలని నిబంధన ఉన్న అమలు చేయడం లేదని ఉద్యోగులు ఆరోపిస్తున్నారు.ఇప్పటి కైనా సకాలంలో నిధులు విడుదల చేసి నిబంధనల ప్రకారం వేతనాలు చెల్లించాలని ఉద్యోగులు కోరుతు న్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం నిధులు విడుదల చేసి పెండింగ్ వేతనాలు చెల్లించకపోతే ఆగస్టు నెలలో సమ్మెకు దిగుతామని ఉద్యోగ సంఘాల నేతలు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి...

**కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**



మేట్ పల్లి ఏప్రిల్ 20 (వుదయం విలేఖరి) పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిలుస్తుందని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం మండలంలోని పలు గ్రామాలకు చెందిన ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను జువ్వాడి నర్సింగరావు స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రిలో అత్యవసర వైద్య చికిత్సలు పొందిన పేదలకు ముఖ్యమంత్రి సహా నిధి ఎంతో దోహదపడుతుందన్నారు 40 మంది లబ్ధిదారులకు 14 లక్షల 25 వేల రూపాయల విలువగల ముఖ్యమంత్రి సహాయ చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూడా శ్రీకాంత్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు వైస్ చైర్మన్ ఎల్లాల వెంకటరెడ్డి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దూదిగం గంగాధర్ మాజీ మండల పరిషత్ అధ్యక్షులు నేరెళ్ల దేవేందర్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# రైతు సంక్షేమ సేవసంఘం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఆబోతు రాజు యాదవ్

**వ్యవస్థాపక అధ్యక్షులు కొమ్ము ప్రేమ్ సాగర్ యాదవ్.**



నర్సంపేట వుదయం ప్రతినిధి ఏప్రిల్ 21.రైతు సంక్షేమ సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఆబోతు రాజు యాదవ్ ను రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా తీర్మానించి నియామక పత్రం అందజేసినట్టు ప్రేమ్ సాగర్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా కొమ్ము ప్రేమ్ సాగర్ యాదవ్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణానికి చెందిన రైతుబిడ్డ రైతు హక్కుల కోసం రైతు సంక్షేమం కోసం రైతు సమస్యలకు పరిష్కారం మార్గం చూపే రైతు బిడ్డను రైతు సంక్షేమ సేవ సంఘం రాష్ట్ర సారధిగా నియమించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆబోతు రాజు యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉండబడిన రైతుల యొక్క సంక్షేమమే లక్ష్యంగా ఈ దేశానికి అన్నం పెట్టే రైతుకు అన్నం తినే ప్రతి ఒక్కరూ అండగా నిలవాల్సిన అవసరం ఉందనే విషయాన్ని గుర్తు చేస్తూ రైతుకు రైతు సంక్షేమ సేవా సంఘం కొంత అండగా ఉండాలని రైతుకు సహాయం చేయాలనే ఉద్దేశంతో రైతు సంక్షేమ సేవా సంఘం పనిచేస్తుందని అన్నారు. ఎన్నికకు సహకరించి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా నాపై బాధ్యతలు పెట్టిన రైతు సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కొమ్ము ప్రేమ్ సాగర్ యాదవ్ కి వివిధ జిల్లాల అధ్యక్షులకు కృతజ్ఞతలు చేసినారు.

# ఈ నెల 27 న మోడల్ స్కూల్ "ప్రవేశ పరీక్ష"



తుంగతుర్తి/ శాలిగౌరారం, ఏప్రిల్ 20, (వుదయం ప్రతినిధి):శాలిగౌరారం మండల పరిధిలోని వల్లాల మోడల్ స్కూల్ ( ఆదర్శ పాఠశాల)లో 6 నుండి 10 తరగతులలో ప్రవేశాల కొరకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఈనెల 27 న( ఆదివారం) ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కె కృష్ణమోహన్ తెలిపారు. 6వ తరగతిలో ప్రవేశం పొందు విద్యార్థులకు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు,7 నుండి10 తరగతుల విద్యార్థులకు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ప్రవేశ పరీక్షలు నిర్వహించబడతాయి. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఈ నెల 21 తేది నుండి నెట్ సెంటర్ల నుండి హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకోవచ్చని ప్రిన్సిపాల్ తెలిపారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం.!

**- గ్రామ స్థాయి నుండి నియోజకవర్గ స్థాయి వరకు ప్రజలంతా అధిక సంఖ్యలో పాల్గొనాలి**
**- గోవిందు అరవింద్ పిలుపు**



పరకాల, ఏప్రిల్ 20(వుదయం ప్రతినిధి) : భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) రజతోత్సవ సభను విజయవంతంగా చేయాలని పార్టీ శ్రేణులకు గోవిందు అరవింద్ పిలుపు ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి, నియోజకవర్గ స్థాయి వరకు ప్రజలంతా భారీ సంఖ్యలో హాజరయ్యేలా కదిలిరావాలని పార్టీ నాయకత్వం పిలుపునిచ్చింది.సభ విజయానికి ప్రతి కార్యకర్త ముందుండాలని, ప్రజలతో నేరుగా సంపర్కం కలిగి వారికి సభ ప్రాముఖ్యతను వివరించాలని సూచనలు జారీ చేశారు. బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం సాధించిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను సభ వేదికగా ప్రజలకు వివరించేందుకు సమగ్ర కార్యాచరణ రూపొందించాల్సిన అవసరం ఉందని నేతలు తెలిపారు. గ్రామస్థాయి పంచాయతీ నుంచి మున్సిపాలిటీ, కార్పొరేషన్ స్థాయి వరకు అన్ని స్థానాల్లో ప్రచార కార్యక్రమాలు జోరుగా సాగనున్నాయని, ప్రజల భాగస్వామ్యంతో రజతోత్సవ సభ చరిత్రలో మైలురాయిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# మహిళలు అన్ని రంగాలలో ముందుండాలి

డాక్టర్ దీపిక ప్రసాద్ శెటి



నారాయణపేట టౌన్ ఏప్రిల్ 20(వుదయం ప్రతినిధి)నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని సునంద ఆసుపత్రి డాక్టర్ దీపికా ప్రసాద్ శెట్టి సూచించారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వినాయక కంప్యూటర్ కోచింగ్ సెంటర్ ను డా.దీపిక ప్రసాద్ శెట్టి ఆదివారం సందర్శించారు. కోచింగ్ సెంటర్ కు వస్తున్న విద్యార్థులతో కాసేపు ముచ్చటిస్తూ అమ్మాయిలు తమ భవిష్యత్తును ఎలా నిర్మించుకోవలో నేటి సమాజంలో మహిళలు ఏ రంగాలలో రాణించాలో కూడా ఆమె సూచించారు. తమ కాళ్లపై తాము నిలబడేలా కష్టపడాలని వారిని కోరారు. అంతేకాక నారాయణపేట జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్గా శిక్త పట్నాయక్ ,ఎమ్మెల్యేగా డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి లతోపాటు వివిధ కార్యాలయాలలో సైతం మహిళలు ఉన్నారని వారిని ప్రతి ఒక్క విద్యార్థిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ఆమె పిలుపునిచ్చారు. ఇలాంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు శ్రీ వినాయక కంప్యూటర్ వారిని ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో వినాయక కంప్యూటర్ యజమాని అనిల్, గటన్ నరసింహ, హుల్సూర్ వరుణ్, లక్ష్మణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# పేటలో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు



నారాయణపేట టౌన్ ఏప్రిల్ 20(వుదయం ప్రతినిధి) ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను నారాయణపేట తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం సద్గురు అవధూత నర్సింహా స్వామి మఠంలో ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు స్వామి వారికి మహా అభిషేకం చంద్రబాబు నాయుడు పేరు పై అర్చన, ప్రత్యేకపూజలతోపాటు భక్తులకు పండ్లు పంపిణి చేశారు. ఈసందర్భంగా టిడిపి పట్టణ అధ్యక్షులు గోపాల్ యాదవ్ రాష్ట్రనాయకులు ఓంప్రకాష్ ముదిరాజ్ మాట్లాడుతు ఉమ్మడి రాష్ట్రం లో తెలుగు దేశం ప్రభుత్వహయాంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధి నిరంతరం కృషి చేసి రాష్ట్ర అభివృద్ధి కి బాటలు వేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుఅని తెలుగోడి ఘనకీర్తిని దేశ నలు దిశల చాటిన నాయకుడని అన్నారు. ఈ కార్యక్రమంలో వద్ది నారాయణ,యాబన్న చౌదరి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పేటలో ఘనంగా బిజెపి ఫ్లో లీడర్ జన్మదిన వేడుకలు



నారాయణపేట టౌన్ ఏప్రిల్ 20(వుదయం ప్రతినిధి) నారాయణపేట జిల్లా బిజెపి ఫ్లో లీడర్ సుతారి సత్య రఘుపాల్ జన్మదిన వేడుకలను ఆ పార్టీ నాయకులు అభిమానులు ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అంతకుముందు వివిధ ఆలయాలలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లు అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బీజేపీ ఫ్లో లీడర్ గా ఆయన నారాయణపేటకు ఎనలేని సేవలు చేస్తున్నారని పార్టీ కార్యకర్తల అభివృద్ధికి కృషి చేస్తున్నారని వారు గుర్తు చేశారు. ఇలాంటి సేవలు భవిష్యత్తులో మరిన్ని చేయాలని వారు ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు పోషల్ వినోద్ అన్వూర్ కార్తీక్, మాజీ కౌన్సిలర్ రఘు, విశ్వమని నందకిషోర్లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐసిసి కార్యదర్శి విశ్వనాథన్ పెరుమాళ్ ను మార్యదపూర్వకంగా కలిసిన నాయిని, ఈవి



హనుమకొండ, ఏప్రిల్ 20(వుదయం జిల్లా ప్రతినిధి) : హన్మకొండ జై బాపు జై భీం జై సంవిదాన్ అభియాన్ కార్యక్రమాల్లో పాల్గొనడం కోసం హన్మకొండకు వచ్చిన మాజీ ఎం.పి. ఏఐసిసి కార్యదర్శి, తెలంగాణా రాష్ట్ర ఇంచార్జి విశ్వనాథన్ పెరుమాళ్ ను వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, ఈ.వి. శ్రీనివాస్ రావు పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులు తాజా రాజకీయ స్థితిగతులపై వారు చర్చించారు.

# తొగరు చెన్నారెడ్డి తల్లి విజయమ్మకు ఘనంగా నివాళులు అర్పించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.



చెన్నరావుపేట. ఏప్రిల్20(వుదయం ప్రతినిధి): చెన్నారావుపేట మండలం జల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు తొగరు చెన్నారెడ్డి తల్లి విజయమ్మ సంవత్సరీకం కార్యక్రమానికి హాజరైన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఇటీవల మరణించిన పింగిలి ఆష్వంత్ రెడ్డి మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పెండెం రామనంద్ పాల్వాయి శ్రీనివాస్ నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి మాజీ ఎంపీపీలు కేతిడి వీరారెడ్డి బాధవత్ విజేందర్ కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాధు మధు సుధన్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ధన రమేష్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలు నాయక్ తొగరు వెంకట్ రెడ్డి తొగరు మల్లారెడ్డి తొగరు దేవేందర్ రెడ్డి తోగరు నరేందర్ రెడ్డి తొగరు రవీందర్ రెడ్డి తొగరు బుచ్చిరెడ్డి కేతిడి యాకూబ్ రెడ్డి కేతిడి మల్లారెడ్డి కేతిడి అశోక్ రెడ్డి కేతిడి కమలాకర్ రెడ్డి కేతిడి జైపాల్ రెడ్డి అంబాల రవి బిట్ల శ్రీను చెవ్వ వెంకన్న బోడ వీరభద్రు కొంకాల బాబు కొంకల బద్ర స్వామి జరుపుల కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ మాదిరిగా భూధార్...





జగిత్యాల ఏప్రిల్ 20 (వుదయం ప్రతినిధి) ఆధార్ తో దేశంలోని ప్రతి పౌరునికి గుర్తింపు ఇచ్చినట్లుగానే రైతులకు సంబంధించిన భూకమతానికి 14 అంకెలతో కూడిన విశిష్ట సంఖ్య (యూనిక్ కోడ్) ను కేటాయించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది వ్యవసాయ అనంగాన్ని పూర్తిగా డిజిటలైజేషన్ చేయాలని కేంద్ర ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకానికి శ్రీకారం చుట్టం ఉంది ఎందుకు సంబంధించి ఇటీవల హైదరాబాదులో వ్యవసాయ శాఖ కార్యాలయంలో అన్ని జిల్లాల వ్యవసాయ అధికారులకు ఒక్కరోజు శిక్షణ ఇచ్చింది రైతుల భూముల వివరాలతో ఈ ఫార్మర్ రిజిస్ట్రేషన్ నిర్వహించనుందని తెలుస్తోంది

అనుసంధానం చేసేది ఇలా

రైతు విశిష్ట సంఖ్య పెంపొందేందుకు ఆధార్ కార్డు తో పాటు దానితో అనుసంధానించిన మొబైల్ ఫోన్ నెంబర్ భూ యాజమాన్య పాస్బుక్ అవసరం వీటి ఆధారంగా ఆయా కస్టమర్ల పరిధిలోని వ్యవసాయ విస్తరణాధికారులు ఏఈ తో రైతులకు గుర్తింపు సంఖ్యలు కేటాయిస్తారు అయితే రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న రైతు భరోసా రైతు రుణమాఫీ తదితరాలకు ఈ గుర్తింపు సంఖ్యలకు ఎలాంటి సంబంధం ఉండదని కేవలం కేంద్ర ప్రభుత్వ పథకాలకు మాత్రమే భూదారును ప్రామాణికంగా తీసుకోనున్నట్లు అధికారులు చెబుతున్నారు పీఎం కిసాన్ సమ్మర్ పథకం లబ్ధిదారులకు తదుపరి విడత సొమ్ములు జమ చేసేందుకు ఈ ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రామాణికంగా తీసుకోవాలని కేంద్ర మార్గదర్శకాలను వెలువరించింది 14 అంకెల విశిష్ట గుర్తింపు కేటాయింపులపై మాస్టర్ ట్రైనీల ఆధ్వర్యంలో ఏవోలకు ఏఈఓ లకు శిక్షణ ఇస్తారు శిక్షణ నిర్వహించిన అనంతరం త్వరలోనే అనుసంధాన ప్రక్రియ చేపట్టనున్నట్లు అధికారులు చెబుతున్నారు

భూధార్ ప్రయోజనాలు ఇవే

తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ జగిత్యాల మాజీ అధ్యక్షులు హరి అశోక్ కుమార్

భూ కమతాలకు విశిష్ట గుర్తింపు కేటాయించడం అంటే భూమికి ప్రత్యేక గుర్తింపునివ్వడం ఇది భూ యజమాని స్థానం విస్తీర్ణం మొదలైన వివరాలను సులభంగా గుర్తించేందుకు భూదారు ఉపయోగపడుతుంది విశిష్ట గుర్తింపు సంకెల వలన భూములను బ్యాంకింగ్ భీమా వ్యవస్థలతో సులభంగా అనుసంధానం చేసే వీలుంది భూమి ఉపయోగాన్ని నిర్ధారించవచ్చు ఆక్రమణలు అక్రమ కట్టడాలకు అడ్డుకట్ట వేసే వీలుంటుంది నివారించవచ్చు భూ యజమాని హక్కులను తేలికగా గుర్తించే వీరుంది దీనివల్ల భూవివాదాల%అబ% అరికట్టి పారదర్శకతను పెంచేందుకు ఆస్కారం ఉంటుంది భూ వివరాలను డిజిటల్ రూపంలో నిల్వ చేయడం సులభతరం అవుతుంది రెవెన్యూ శాఖ ద్వారా సేకరించిన భూ యజమాని వివరాలను రైతు ఆధార్ సంఖ్యతో అనుసంధానం చేయడం ద్వారా యూనిక్ కోడును రూపొందిస్తారు 14 అంకెలతో కూడిన విశిష్ట సంఖ్యను ఏ రకమైన చట్టబద్ధ యాజమాన్య హక్కులను కల్పించారు కేవలం రైతుల వద్దనున్న భూ యజమాని వివరాలను ప్రామాణికంగా తీసుకొని రైతులకు గుర్తింపు సంఖ్య కేటాయిస్తారు

# ఇందిరమ్మ చెరువు బాట కార్యక్రమం ఎమ్మెల్యే జారే





ఏప్రిల్ 20 దమ్మపేట, (వుదయం ప్రతినిధి:

అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఆధ్వర్యంలో ఇందిరమ్మ చెరువుబాట అశ్వారావుపేట నియోజకవర్గంలో చెరువులు కుంటలు పంట కాలువలకు మరమ్మత్తులు చేపట్టారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ పట్టుదలతో పనిచేస్తోంది అని అందులో భాగంగా ఇందిరమ్మ చెరువు బాట కార్యక్రమాన్ని పునరుత్తేజితంగా దమ్మపేట మండలం నాగుపల్లిలో ప్రారంభించారు ఈ కార్యక్రమం క్రింద చెరువుల మరమ్మత్తులు కుంటల పునరుద్ధరణ పంట కాలువల అభివృద్ధి వంటి పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు నాగుపల్లి, నాయుడుపేట, గున్నేపల్లి,ముష్టిబండ, దమ్మపేట, లింగాలపల్లి, గ్రామాలలో పలు చెరువులు కుంటలు పంట కాలవలు చెక్ డ్యామ్ ల మరమ్మత్తులు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారుఈ కార్యక్రమాల ద్వారా రైతులకు నీటి లభ్యత పెరిగి సాగు విస్తీర్ణం పెరగడం చెరువులు తిరిగి ప్రాణం పొంది గ్రామీణ నీటి వనరులు భూగర్భజలాలు బలోపేతం అవుతాయని పంట కాలువల ఆధునీకరణ ద్వారా సాగు వ్యవస్థ మరింత సమర్థవంతంగా మారనుందని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ రంగ అభివృద్ధి కోసం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలోఆర్డబ్ల్యూఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె సురేష్ కుమార్ , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎల్ కృష్ణ ,ఏఈఈలు కె కృష్ణ ,జి గోపాల్ రావు , రావు గంగాధర్ రావు, కోటగిరి సత్యంబాబు

, కుంపటి వేణు, చిన్న శెట్టి యుగంధర్ , అత్తులూరి వెంకట రామారావు , ముల్లపూడి వెంకటేశ్వరరావు , రావు పండు ,మడకం రాజేష్ , ఆలమూరి కామేశ్వరరావు , కందుల వెంకటేశ్వరరావు , పగడాల రాంబాబు , చిన్నశెట్టి చిట్టిబాబు , దొడ్డ భాస్కరరావు , సోయం రామారావు ,రొయ్యల కుమార్ , తంగెళ్ల విశ్వనాథ్ , చిన్నశెట్టి మధు , శంకర్ , భద్రరావు , జే ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు గ్రామశాఖ అధ్యక్షులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు...

# తెలంగాణ క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో కోదాడ క్రీడాకారుల ప్రతిభ.



కోదాడ టౌన్ ఏప్రిల్ 20(వుదయం)

తెలంగాణ క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ చాంపియన్ షిప్ 2025 పోటీల్లో కోదాడ ఖ్యాతి స్పోర్ట్స్ అకాడమీ క్రీడాకారులు సత్తా చాటారు. హైదరాబాదులో రెండు రోజులపాటు జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో సూర్యాపేట జిల్లాలో కోదాడ ఖ్యాతి స్పోర్ట్స్ అకాడమీ కోచ్ పాలడుగు ఖ్యాతి నుంచి శిక్షణ పొందిన 14 మంది క్రీడాకారులు పాల్గొని రాష్ట్రస్థాయిలో రెండవ స్థానంలో నిలిచారు. సాధిఖ్, పవిత్ర, సౌజన్య రాష్ట్రస్థాయిలో మూడో స్థానంలో నిలిచి కాంస్య పతకం అందుకున్నారు. లక్ష్మీ ప్రసన్న, విజయ,మహేశ్వరి, వర్షిత, ఖాతిజాబేగం లు గోల్డ్ మెడల్ అందుకోగా ఊహవిజేత,గౌరీ, అనూష లు వెండి పతకాలను తెలంగాణ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా కోచ్ ఖ్యాతి మాట్లాడుతూ తన అకాడమి నుంచి క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరచడం తనకు ఎంతో సంతోషకరంగా ఉందని రానున్న రోజుల్లో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో జరిగే పవర్ లిఫ్టింగ్, వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో కూడా కోదాడ ప్రాంతం నుంచి క్రీడాకారులను తీర్చుదిద్దుతానని తెలిపారు.

# సార్వత్రిక విద్యాపీఠము పరీక్షలు ప్రారంభం

జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 20(వుదయం ప్రతినిధి) జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో సార్వత్రిక విద్యాపీఠము (టాస్ ఓపెన్ స్కూల్ సొసైటీ ) పరీక్షలు ఆదివారం నుండి ప్రారంభమయ్యాయని భూపాలపల్లి జిల్లా విద్యాశాఖ అధికారి యం. రాజేందర్ ఒక ప్రకటలో పేర్కొన్నారు జిల్లాలోని మూడు పరీక్షా కేంద్రాలలో సార్వత్రిక విద్యాపీఠము (టాస్, ఓపెన్ స్కూల్ సొసైటీ) ఇంటర్ మరియు పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు తెలిపారు భూపాలపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల భూపాలపల్లి,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జంగేడు పరీక్షా కేంద్రాల్లో ఇంటర్ పరీక్షకు 369 మంది దరఖాస్తు చేసుకోగా 346 మంది హాజరైనట్లు 23 మంది గైర్హాజరైనట్లు వెల్లడించారు భూపాలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో పదవ తరగతికి 197 మంది దరఖాస్తు చేసుకోగా 172 మంది హాజరైనట్లు 25 మంది గైర్హాజరైనట్లు వివరించారు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందము మాస్ కాపీయింగ్ జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు అని. వైద్యం సిబ్బంది తోపాటు త్రాగునీరు మౌళిక సదుపాయాలు పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు పోలీసు శాఖ వారు మూడు పరీక్ష కేంద్రాల్లో బందోబస్తు నిర్వహించి పరీక్షలు ప్రశాంతంగా కొనసాగించారని అన్నారు ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి మందల రవీందర్ రెడ్డి మూడు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు.

# లక్ష్మీ వెంకటేశ్వర స్వామి జాతర మహెూత్సవంలో పాల్గొన్న కూన గోవర్ధన్



మేట్ పల్లి ఏప్రిల్ 20 (వుదయం విలేఖరి) మల్లాపూర్ మండలం గొర్రెపల్లి గ్రామంలో గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి జాతర మహోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ తో పాటు మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి జిల్లా కిసాన్ ఉపాధ్యక్షులు దామెర రాజశేఖర్ రెడ్డి మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాషా కల్లెడ గంగాధర్ గోపిడి నరేష్ గాజుల రంజిత్ కోరే రాజకుమార్ గ్రామ విడిసి సభ్యులు దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# కొనసాగుతున్న పేకాట స్థావరంపై సీసీఎస్ పోలీసుల దాడులు..

**పోలీసుల అదుపులో ఐదుగురు...**

**17 వేల 60 రూపాయల నగదు 5మొబైల్స్ స్వాధీనం ...**

**జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ఆదేశాలతో అక్రమ కార్యక్రమాలపై పటిష్ఠ నిఘా...**


**పేకాట ఆడిన నిర్వహణ స్థావరాలు ఏర్పాటు చేసినా చట్ట ప్రకారం కఠిన చర్యలు...**



కోరుట్ల ఏప్రిల్ 20 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకటాపూర్ గ్రామ శివారులో గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తున్న పేకాట స్థావరం పై సీసీఎస్ పోలీసులు దాడి చేసి 5 గురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 17 వేల 60 రూపాయల నగదు 5 మొబైల్స్ స్వాధీనం చేసుకున్నారు ఈ సందర్భంగా సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ఆదేశాలతో అక్రమ అసాంఘిక కార్యక్రమాలపై నిఘా పటిష్టం చేసి.పక్క సమాచారంతో దాడులు నిర్వహిస్తున్నట్ల తెలిపారు ఈ తనిఖీలో కానిస్టేబుల్ లు రమేష్ వినోద్ ఆఫ్రోజ్ కమలాకర్ లు పాల్గొన్నారు

# ఎల్ఓసి మంజూరుకు కృషి...

ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్



కోరుట్ల ఏప్రిల్ 20 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ శ్రీనివాస రోడ్డుకు చెందిన బెజ్జారపు శ్రీధర్ అనారోగ్య సమస్యతో బాధపడుతూ అత్యవసర చికిత్స అవసరం ఉండగా ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న విషయాన్ని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు లు ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గం శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలో వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ ప్రభుత్వం నుండి 1 లక్ష 50 వేల రూపాయలు ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు ఎల్ఓసి మంజూరు చేయించారు ఎల్ఓసి మంజూరు చేయించడం పట్ల బాధిత కుటుంబ సభ్యులు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

# ఆలయ నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం

మార్కెట్ కమిటీ చైర్మన్ వావిళ్ళ మనీలా సంజీవ్ యాదవ్..



వెల్దండ ఏప్రిల్ 20 (వు దయం ప్రతినిధి. )మండల కేంద్రం సమీపంలోని కురుమ కులదైవమైన బిరప్ప గుడి ఆలయ నిర్మాణానికి ఆదివారం కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ యాదవ్ లు. 1.లక్ష రూపాయలు అందజేశారు. ఆలయ నిర్మాణానికి సహకరించిన ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో. [redacted]దం కృష్ణయ్య కురుమ. తంబాలు కురుమ. నమ్ము[redacted]న్న వెంకటయ్య. కురుమ. జంగయ్య కురుమ. [redacted]ాములు కురుమ. కుమార్ కురుమ. జంగయ్య [redacted]ురుమ. కుమార్ కురుమ. జంగయ్య కురుమ. [redacted]తరులు పాల్గొన్నారు

# గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా సాగుతున్న ప్రజా పాలన

**మధిరలో రూ. 72.33 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

**మధిర మండలం సిరిపురంలో చెక్ డ్యాం, ఐటిఐ కళాశాల, జూనియర్ కళాశాల భవనాలకు, రాయపట్నంలో లిఫ్ట్ ఇరిగేషన్, అంబారుపేటలో**

**ఆర్ అండ్ బి రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన**

**వైరా నదిపై మహాదేవపురంలో ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**







మధిర ఏప్రిల్ 20 (వుదయం ప్రతినిధి) ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ప్రజాపాలన కొనసాగిస్తున్నదని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం ఖమ్మం జిల్లా, మధిర నియోజకవర్గం, మధిర మండలంలోని పలు గ్రామాల్లో రూ. 72.33 కోట్ల అభివృద్ధి పనులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేశారు. గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలు అభివృద్ధితోనే మెరుగుపడతాయని భావిస్తున్న ప్రజా ప్రభుత్వం వ్యవసాయం, విద్య, వైద్యానికి పెద్దపీట వేయడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు పెద్ద ఎత్తున నిధులు వెచ్చిస్తున్నదని వివరించారు. రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా మధిర ను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు వివరించారు. ఆదివారం ఉదయం హైదరాబాద్ ప్రజా భవన్ నుంచి రోడ్డు మార్గం ద్వారా మధిర మండలం సిరిపురం గ్రామానికి చేరుకున్నారు. సిరిపురం గ్రామానికి చేరుకున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు గ్రామ శివారులో మహిళలు మంగళ హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. జూనియర్ కళాశాల ప్రాంగణం వరకు దారి వెంట బంతిపూల వర్షం కురిపిస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు.

గ్రామస్తులను కాంగ్రెస్ పార్టీ శ్రేణులను ఆప్యాయంగా పలకరిస్తూ వారికి యోగక్షేమాలు అడుగుతూ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ముందుకు సాగారు. అనంతరం 471 లక్షల రూపాయలతో నిర్మాణం చేయనున్న చెక్ డ్యాం పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామంలో 500 లక్షల రూపాయలతో ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన సముదాయానికి, 1137.21 లక్షల రూపాయలతో ఐటిఐ కళాశాల భవన సముదాయానికి శంకుస్థాపన చేశారు. అనంతరం

సిరిపురం గ్రామం నుంచి మహాదేవపురం గ్రామానికి చేరుకుని వైరా రివర్ పై మహాదేవపురం వద్ద 1213.95 లక్షల రూపాయలతో నిర్మాణం చేసిన మహాదేవపురం ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించి రైతులకు అంకితం చేశారు. ఈ పథకం ద్వారా 16.40 క్యూసెక్కుల నీటిని వైరా నది నుంచి వచ్చి పోయడం వల్ల 952 ఎకరాల వ్యవసాయ భూములు సస్యశ్యామలం కానున్నాయి. ఇది కేవలం నీటి సరఫరా మాత్రమే కాకుండా, రైతు జీవితాల్లో ఒక దీర్ఘకాలిక మార్పుని తీసుకురానుంది. అదే విధంగా

ఈ ప్రాజెక్టు వలన రైతు కష్టానికి ఫలితంగా పండిన పంటలు, వృద్ధి చెందిన ఆదాయం, మెరుగైన జీవన ప్రమాణాలు అభివృద్ధి చెందనున్నాయి. అనంతరం

రాయపట్నం గ్రామానికి చేరుకొని వైరా రివర్ కుడి కాలువపై రాయపట్నం గ్రామం వద్ద 1906 లక్షల రూపాయలతో 1079 ఎకరాలకు సాగునీరు అందించే లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు శంకుస్థాపన చేశారు. అక్కడి నుంచి మధిర క్యాంపు కార్యాలయానికి చేరుకుని క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. శంకుస్థాపన చేసిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి నిర్దిష్ట గడువులోగా పనులు పూర్తికావడానికి క్యాలెండర్ ఫిక్స్ చేసుకొని వారం, 15 రోజులు, నెల రోజులు పనుల పురోగతి లక్ష్యం నిర్దేశించుకుని చేరుకోవాలని సూచించారు. అనంతరం అంబారుపేట గ్రామానికి చేరుకుంటారు. అంబారుపేట గ్రామంలో మధిర నుంచి ములుగుమాడు వయా నిదానపురం గ్రామం వరకు 2500 లక్షల రూపాయలతో విస్తరిస్తున్న ఆర్ అండ్ బి రోడ్డు పనులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు.

# తెలంగాణలో మిస్ వరల్డ్ పోటీలను రద్దు చేయాలి





నారాయణపేట టౌన్ ఏప్రిల్ 20(వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్రంలో మే 7 నుంచి 30వ తేదీ వరకు జరిగే 72వ మిస్ వరల్డ్ పోటీలను రద్దు చేయాలనీ ( పి ఓ డబ్ల్యు ) రాష్ట్ర సహాయ కార్యదర్శి విజయలక్ష్మి , (ఐద్వా ) జిల్లా అధ్యక్షురాలు రాజేశ్వరి డిమాండ్ చేశారు. తెలంగాణలో జరిగే 72వ మిస్ వరల్డ్ పోటీలను వ్యతిరేకిస్తూ (పిఓడబ్ల్యు – ఐద్వా – పివైఎల్ – పిడిఎస్ యు – ఎస్ఎఫ్ఐ ) సంఘాల ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కేంద్రంలోనీ అంబేద్కర్ చౌరస్తా నుంచి మున్సిపల్ పార్క్ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించి పార్కు ముందు నిరసన కార్యక్రమాన్ని ఆదివారం చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమానికి (పిఓడబ్ల్యు) జిల్లా అధ్యక్షురాలు శారద అధ్యక్షత వహించగా (పి ఓ డబ్ల్యు )రాష్ట్ర సహాయ కార్యదర్శి విజయలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలను కించపరిచే విధంగా మిస్ వరల్డ్ కార్యక్రమాలను చేపడుతున్నారని ఇలాంటి కార్యక్రమాలను భారత దేశంలో రద్దు చేసి తెలంగాణలో అసలు నిర్వహించరాదని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో,(ఐద్వా )జిల్లా అధ్యక్షురాలు రాజేశ్వరి, (పి వై ఎల్) జిల్లా కార్యదర్శి ప్రతాప్ , (పిడిఎస్ యు) జిల్లా అధ్యక్షుడు ఎస్.సాయికుమార్ , (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర నాయకులు నరహరి ,(పి ఓ డబ్ల్యు )జిల్లా కార్యదర్శి సౌజన్య , జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మి ,( ఐద్వా) జిల్లా కార్యదర్శి సమ్రిన్ బేగం , జిల్లా నాయకులు దస్తమ్మ ,చంద్రకళ ,(పి ఓ డబ్ల్యు) జిల్లా నాయకులు మంజుల సునీత , సరళ ,(టియుసిఐ )జిల్లా కార్యదర్శి నరసింహ ,(పిడిఎస్ యు )జిల్లా ఉపాధ్యక్షులు గౌస్ ,సంధ్య , (ఎస్ఎఫ్ఐ) జిల్లా కార్యదర్శి పవన్ , (పిడిఎస్ యు )జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్ , జిల్లా నాయకులు నందిని రాజు, గణేష్ , కృష్ణ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించే సివిల్ సప్లై హమాలి కార్మికుల జిల్లా మహాసభలను జయప్రదం చేయండి.



నర్సంపేట వుదయం ప్రతినిధి ఏప్రిల్ 21. నేడు సివిల్ సప్లై గోదాం ప్రాంగణం యందు సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. 11-5-2025 రోజున వరంగల్ ఎనమాముల మార్కెట్ గోదాములో నిర్వహించు తెలంగాణ స్టేట్ సివిల్ సప్లై హమాలి యూనియన్ వరంగల్ జిల్లా 2వ,"మహాసభ"లను జయప్రదం చేయాలని తెలంగాణ స్టేట్ సివిల్ సప్లై రాష్ట్ర అధ్యక్షులు గుంపెల్లి మునీశ్వరుడు అన్నారు. తదుపరి రాష్ట్ర అధ్యక్షులు సమావేశంలో మాట్లాడుతూ సివిల్ సప్లై హమాలీలను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని. ప్రమాదవశాత్తు సివిల్ సప్లై అమాలి కార్మికులు చనిపోతే 10 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని ఈఎస్ఐ అమలు చేసి హెల్త్ కార్డులు ఇవ్వాలని సహజ మరణం చెందుతే 30 వేల రూపాయలు ఇవ్వాలని కార్మికులు సాధించుకున్న హక్కుల పైన కేంద్ర ప్రభుత్వం పెత్తనమేందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలన్నారు. సివిల్ సప్లై కార్మికుల జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహేందర్, రవి, కిషోర్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ ఎన్నిక...



మెట్ పల్లి ఏప్రిల్ 20 (వుదయం విలేఖరి) టీయూడబ్ల్యూజే ఐజేయు ప్రింట్ మీడియా ఎన్నికలు ఆదివారం మెట్పల్లి ప్రెస్ క్లబ్ లో నిర్వహించారు ఇట్టి ఎన్నికలకు కార్యనిర్వహణ అధికారులుగా ముత్యాల రమేష్ ఆదిల్ అఫ్రోచ్ లు వ్యవహరించారు నూతన అధ్యక్షులుగా బూరం సంజీవ్ ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ అజీమ్ ఉపాధ్యక్షులుగా జంగా విజయ్ సాజిద్ పాషా కోశాధికారిగా ఎస్ కె మక్సూద్ సహాయ కార్యదర్శిగా పింజరి శివ పి శశికాంత్ రెడ్డి ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎండి సమియోద్దీన్ కార్యవర్గ సభ్యులుగా ముత్యాల రమేష్ మహమ్మద్ అఫ్రోజ్ షేక్ రఫీ ఉల్లా సిరికొండ సాగర్ పాణిగంటి మహేందర్ భాషెట్టి హరీష్ కుర్ర రాజేందర్ యానం రాకేష్ కుమార్ ఎండి హైమద్ లతోపాటు ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులుగా ఆగ సురేష్ గౌరవ సలహాదారులుగా మానుక ప్రవీణ్ ని ఎన్నుకోవడం జరిగింది విత్ ఎన్నిక ఏకగ్రీవంగా జరగడంతో పలువురు అభినందించారు

# అగ్నిమాపక వారోత్సవాల ముగింపు కార్యక్రమం.

**ఫైర్ యాక్సిడెంట్ పై అవగాహన సదస్సు..**





పరకాల ఏప్రిల్ 20 (వుదయం ప్రతినిధి): పరకాల పట్టణంలోని అగ్నిమాపక కేంద్రంలో జరిగిన అగ్నిమాపక వారోత్సవం లో భాగంగా ఆదివారం రోజు జరిగిన కార్యక్రమంలో ఫైర్ ఆఫీసర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఫైర్ ఆక్సిడెంట్ జరిగినప్పుడు ఏవిధంగా వ్యవహరించాలి, ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అని అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథిలుగా ఏఎంసి మాజీ చైర్మన్ బండి సారంగపాణి , పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ మరియు మాజీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గందే వెంకటేశ్వర్లు మరియు వార్డు ప్రజలు అగ్నిమాపక సిబ్బంది పలువురు పాల్గొనారు...

# పుస్తకావిష్కరణ సభలో పాల్గొన్న లింగంపల్లి శ్రీనివాసరావు



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 20(వుదయం ప్రతినిధి) ఒక ప్రస్థానం పుస్తకావిష్కరణ సభలో ఆదివారం బి ఆర్ ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు తో కలిసి మహాదేవపూర్ మండల అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ జన్మదినాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ జలవిహార్ లో ఏర్పాటు చేసిన కొప్పుల ఈశ్వర్ యాభై ఏళ్ల రాజకీయ ప్రస్తానానికి సంబంధించి రచించిన ఒక ప్రస్థానం పుస్తకావిష్కరణ సభకు మంథని నియోజకవర్గానికి చెందిన లింగంపల్లి శ్రీనివాస రావు, పూదరి సత్యనారాయణ గౌడ్, మండల రాజిరెడ్డి, గుజ్జుల రాజిరెడ్డిలు హాజరయ్యారు. కొప్పుల ఈశ్వర్ జీవన ప్రస్తానానికి సంబందించిన ఈ పుస్తకాన్ని కెసిఆర్ ఎర్రవెల్లి ఫార్మ్ హౌస్ లో ఆవిష్కరించగా జలవిహార్ లో ఏర్పాటు చేసిన సభకు మాజీ మంత్రి హరీష్ రావు, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ తో పాటు పలువురు రాజకీయ సినీ రంగ ప్రముఖులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలి

ఎమ్మెల్యే జీఎస్సార్





జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 20(వుదయం ప్రతినిధి) కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు డిమాండ్ చేశారు ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై ముస్లిం సంఘాలు ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తూ నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమాలు చేపట్టారు దానిలో భాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వక్ఫ్ బోర్డు చట్టాన్ని రద్దు పరచాలని వినతి పత్రాన్ని అందించారు ఈ కార్యక్రమానికి మద్దతుగా భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు హాజరైనారు. ఎమ్మెల్యే పట్టణంలోని జామా మసీదు నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ముస్లిం సోదరులు నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముస్లిమ్ పూర్వీకులు దానం చేసిన ఆస్తులతో సహా వక్ఫ్ ఆస్తులను అక్రమంగా స్వాధీనం చేసుకుని, వాటిని కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతోందని తీవ్రంగా ఆరోపించారు. వక్ఫ్ బోర్డుల స్వయంప్రతిపత్తిని దెబ్బతీసే ఈ ప్రయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ముస్లిమ్ ల ఆస్తులను హరించే కుట్ర అని విమర్శించారు. కేంద్రం ఈ చట్ట సవరణను పునఃపరిశీలించి, వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిమ్ సోదరులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



ఖానాపూర్, ఏప్రిల్ 20(వుదయం విలేకరి) జన్నారం మండల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని ఆదివారం రోజున స్థానిక ఎస్బిఐ మేనేజర్ మహేష్, ఎంఈఓ విజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. ప్రజల దాహార్తిని తీర్చడం కోసం 50 రోజులపాటు చల్లని మినరల్ వాటర్ ను ప్రజలకు అందజేస్తామని లైన్స్ క్లబ్ అధ్యక్షుడు కస్తూరి సతీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్ పర్సన్ అంజితరావు, ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ తోట లచ్చన్న, సభ్యులు గుండ పవన్, జాజాల శ్రీనివాస్, బండారి మారుతి రాజ్, నాన్ లయన్ మెంబర్స్ గుండ సుధాకర్, రామ్ టెంకి బుచ్చన్న, కస్తూరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజును పురస్కరించుకొని రోగులకు పండ్ల పంపిణీ..



పరకాల ఏప్రిల్ 20 (వుదయం ప్రతినిధి): పరకాల బీసీ ముస్లిం ఐక్య చైతన్య వేదిక రాష్ట్ర కన్వీనర్ ఎండి ఖాదర్ మొయినుద్దీన్ జన్మదినాన్ని పురస్కరించుకొని అలాయి బలాయి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరకాల లోని ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎండి ఖాదర్ మోయిను ద్దీన్ మాట్లాడుతూ... హిందూ ముస్లిం భాయి భాయి మనమంతా భారతీయులం కుల మతాలకు అతీతంగా తన వంతు సమాజానికి సేవ చేయాలనే సదుద్దేశంతో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంచుతూ తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియపరుస్తూ మునుముందు ప్రజా సేవ కార్యక్రమాలు నిర్వహిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి పాషా దావూద్ హనీఫ్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# మధిరలో నేడు మెగా జాబ్ మేళా




మధిర ఏప్రిల్ 20 (వుదయం ప్రతినిధి) మధిర నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించే లక్ష్యంగా 80 కంపెనీలతో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సారధ్యంలో రెడ్డి గార్డెన్స్ ఫంక్షన్ హాల్ వేదికగా సోమవారం జరగనున్న మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రారంభిస్తారు .నియోజకవర్గంలోని 5వేల మందికిపైగా నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలు ఇప్పించడానికి నిర్వహించే ఈ జాబ్ మేళాకు రాష్ట్ర రాజధాని హైదరాబాదు నుంచి 80 ప్రైవేటు కంపెనీలు రానున్నాయి. జాబ్ మేళా కు హాజరయ్యే అభ్యర్థులను వారి విద్యా అర్హతను బట్టి ఆ కంపెనీ ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక చేస్తారు. ఉద్యోగాల కోసం ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేస్తారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సారధ్యంలో జరిగే ఈ మెగా జాబ్ మేళాకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. గత వారం రోజుల నుంచి మెగా జాబ్ మేళాకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆయా గ్రామాల్లో కరపత్రాలు పంపిణీ చేయడంతో పాటు వాల్ పోస్టర్లు అంటించి, ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి విస్తృతంగా ప్రచారం చేశారు. అభ్యర్థుల పేరు నమోదు కోసం ప్రత్యేకంగా క్యూఆర్ కోడ్ ను కూడా ఏర్పాటు చేశారు. మధిరలో నేడు జరిగే జాబ్ మేళాకు నియోజకవర్గంలో నుంచి వేల సంఖ్యలో పెద్ద ఎత్తున నిరుద్యోగ యువతీ యువకులు రానున్న నేపథ్యంలో అందుకు తగ్గట్టుగా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

## అభయ ఆస్పత్రి ప్రారంభోత్సవంలో జువ్వాడి నర్సింగరావు



కోరుట్ల ఏప్రిల్ 20 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో నూతనంగా ప్రారంభిస్తున్న అభయ ఆసుపత్రి ప్రారంభోత్సవంలో పాల్గొన్న కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఈ సందర్భంగా ఆసుపత్రి నిర్వహకులు జువ్వాడి నర్సింగరావు నువ్వు శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తో పాటు ఆసుపత్రి నిర్వహకులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు.



ధర్మసాగర్ ఏప్రిల్20(వుదయం ప్రతినిధి): ఈరోజు హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం కరుణాపురం

గ్రామంలో ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు గౌరవ శ్రీ నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు వేడుకలను స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం, ధర్మసాగర్ మండలం కరుణాపురం లోని కరుణాలయ ఎయిడ్స్ హాస్పిటల్ లో ఉన్న పిల్లలకి మధ్యాహ్న భోజనం, బిస్కెట్లు, బ్రెడ్ పంపిణీ చేయడం జరిగింది అనంతరం కేక్ కటింగ్ చేసి గౌరవ శ్రీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. రెవరెండ్ ఫాదర్ అలెక్స్, టి ఎన్ యు ఎస్ రాష్ట్ర అధ్యక్షులు ముంజ వెంకట్రాజ్యం గౌడ్, తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పుట్ట రజనీకాంత్, మండల పార్టీ అధ్యక్షులు బత్తిని ఎల్లయ్య గౌడ్, మేకల రమేష్, ఆరూరి రాజు, కొట్టే దామోదర్ మరియు సిస్టర్స్ ఫాదర్స్ పాల్గొనడం జరిగింది.

# వెంకటేశ్వర దేవాలయ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం...

**ముఖ్యఅతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**



కోరుట్ల ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం శనివారం రాత్రి ఆలయ మండపంలో నిర్వహించారు ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేశారు నూతన కార్యవర్గ సభ్యులతో దేవాదాయాల కార్యనిర్వహణాధికారి ఎం రాజమౌళి ఆలయ ఈవో ఎం విక్రములు ప్రమాణ స్వీకారం చేయించారు నూతన అధ్యక్షులుగా ఎతిరాజం నర్సయ్య కార్యవర్గ సభ్యులుగా నేతి శ్రీనివాస్ కట్కం దివాకర్ కోట గంగాధర్ గోడికే రాములు చిలివేరి విజయ్ కుమార్ చిట్యాల పద్మ.లు ప్రమాణస్వీకారం చేశారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులకు రాకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు గత ప్రభుత్వం 10 సంవత్సరాల పాలనలో ఆలయ అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోలేదని కనీసం హనుమాన్ విశ్వక్సేన విగ్రహ ప్రతిష్టాపన కూడా చేపట్టకపోవడం గత పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 80 లక్షల రూపాయలతో శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండప అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించి టెండర్లు ప్రక్రియ కూడా పూర్తి కాబడిందని త్వరలోనే పనులు ప్రారంభిస్తామన్నారు వెంకటేశ్వర కళ్యాణ మండపం అభివృద్ధిలోకి వస్తే పేద బడుగు బలహీన వర్గాలకు ఎంతో ఉపయోగపడుతున్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో హనుమాన్ విగ్రహ విశ్వక్సేన విగ్రహ ప్రతిష్టాపన చేపట్టడమే కాకుండా ఆలయ ప్రాంగణంలో సిసి నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎప్పుడు పేద బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటుందన్నారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని కోరారు అలాగే పట్టణంలో గల 33 వార్డులలో ప్రతి వార్డుకు 25 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కృషి చేస్తానని కావున ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు అభివృద్ధికి తాను ఎప్పుడూ అండగా ఉంటానని ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానన్నారు ఈకార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ సత్యనారాయణ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్ మెట్పల్లి మాజీ జెడ్పిటిసి సభ్యులు ఆకుల లింగారెడ్డి పేస్ చైర్మన్ ఎలిశెట్టి భూమారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం వేణుగోపాల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నం అనిల్ పుప్పాల ప్రభాకర్ ఎంబేరి నాగభూషణం ఆడెపు మధు కర్ణాకర్ రావు నరేష్ జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సురేష్ వెంకటేశ్వర దేవాలయ నూతన అధ్యక్షులు ఎతిరాజం నర్సయ్య కార్యవర్గ సభ్యులుగా నేతి శ్రీనివాస్ కట్కం దివాకర్ కోట గంగాధర్ గోడికే రాములు చిలివేరి విజయ్ కుమార్ చిట్యాల పద్మ ఆలయాల కార్యనిర్వహణాధికారి ఎం రాజమౌళి ఆలయ ఈవో ఎం విక్రమ్ జూనియర్ అసిస్టెంట్ పేడిపల్లి నర్సయ్య ఆలయ ప్రధాన అర్చకులు ఈసీ మెంబర్ బీర్నంది నర్సింహాచారి కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# దేశం పరువు తీయడం రాహుల్ కు అలవాటే...

**రాహుల్ ఓ రాజకీయ అజ్ఞాని...**
**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్**



జగిత్యాల ఏప్రిల్ 20 (వుదయం ప్రతినిధి) అమెరికా అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్ సుంకాలు విధిస్తే నరేంద్ర మోడీ తలదించుకుని వచ్చారని ఆయన స్థానంలో నెహ్రూ ఉంటే ఆ పని చేసేవాడు కాదని రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు భారతదేశ ఔన్నత్యాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని భారత సమాజానికి రాహుల్ వెంటనే క్షమాపణలు చెప్పాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ డిమాండ్ చేశారు ఆదివారం జగిత్యాల పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు దేశ ప్రతిష్టను దిగజార్చే విధంగా మాట్లాడడం రాహుల్ కు అలవాటేనని గతంలో కూడా విదేశీ గడ్డపై ఎన్నో సార్లు దేశానికి వ్యతిరేకంగా మాట్లాడి భారతదేశంలో ఎవరికి రక్షణ లేదని హిందూ దేవిదేవతలు హింసావాదులని అందుకే వారి చేతుల్లో మారణాయుధాలైన శంఖు చక్రం గదా త్రిషూలం లాంటి ఆయుధాలు ఉంటాయని మాట్లాడి పరువు తీశారన్నారు నరేంద్ర మోడీ భారత్ మాతాకీ జై అంటాడు అని అసలు భరతమాత అంటే ఎవరు అసలు భారతమాత ఉందా అని ప్రశ్నించిన రాజకీయ అజ్ఞాని రాహుల్ అని అన్నారు భారతమాత అంటే ఎవరని నూట నలభై కోట్ల ప్రజానీకాన్ని ప్రశ్నించిన రాహుల్ గాంధీ సోనియా గాంధీని అవమానించినట్టేనని అన్నారు రాహుల్ గాంధీకి మన విదేశాంగ విధానంపై దేశ చరిత్రపై ఎలాంటి అవగాహన లేదని ట్రంపు మోడీని సంబోధిస్తూ ప్రపంచ వేదికపై మోది మా పెద్దన్న అని మాట్లాడిన వ్యాఖ్యలు ప్రపంచ వేదికపై కొంత మంది దేశాధ్యక్షులు నరేంద్ర మోడీకి పాదాభివందనం చేసిన విషయం రాహుల్ గుర్తు తెచ్చుకోవాలని అన్నారు నెహ్రూ ప్రధానిగా ఉన్నప్పుడే కమ్యూనిస్టు సోవియట్ చైనాతో అంటకాగడం వల్లే అమెరికా భారత్ కు దూరమై పాకిస్తాన్ కు అండగా నిలిచిందన్నారు నెహ్రూ కాలంలో చైనా టిబెట్టును ఆక్రమించుకోవడాన్ని సమర్థించి మరోవైపు దలైలామాకు భారత్లో ఆశ్రయం ఇవ్వడాన్ని ఆగ్రహించిన చైనా భారతదేశం మీద దండయాత్ర చేసి లడక్ లోని అక్సాయిచిన్ ప్రాంతాన్ని ఆక్రమించుకుందని నెహ్రూ వైఫల్యం వల్లనే చైనాతో జరిగిన యుద్ధంలో భారత్ ఓటమిపాలు అయిందని అంతేకాకుండా మన భూభాగాన్ని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు కానీ మోడీ వైఫల్యం వల్లనే చైనా మన భారత భూభాగాన్ని ఆక్రమించిందని అందమైన అబద్ధాలు చెప్పుతూ దేశం పరువు తీస్తున్న రాజకీయ పరిపక్వతలేని రాజకీయ అజ్ఞాని రాహుల్ అని అందుకే కాంగ్రెస్ ముక్త్ భారత్ అనే నినాదంతో ముందుకెల్లి భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పాలని దీనికోసం అందరం ఏకం అవ్వాలని పిలుపునిచ్చారు ఈసమావేశంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నలువాల తిరుపతి జిల్లా కోశాధికారి సుంకేటి దశరథ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మానవాళి మానాన్ని కాపాడిన శాస్త్రవేత్తలు పద్మశాలీలు - డా: పరికిపండ్ల అశోక్



హనుమకొండ, ఏప్రిల్ 20(వుదయం జిల్లా ప్రతినిధి) : ప్రపంచ మానవాళి మానాన్ని కాపాడే క్రమంలో గుండె నే కండే గ చేసి చేసి బట్టలు నేసి ప్రపంచ మానవాళి తల ఎత్తుకొని తిరిగేలా చేసిన శాస్త్రవేత్తలు పద్మశాలీలు అని, దారం దారాన్ని ఏకం చేసి బట్టలు నేసినప్పుడే మన నెట్వర్కింగ్ మొదలైందని అదే మన నెట్ వర్త్ అని, పద్మశాలి బిజినెస్ నెట్వర్క్ ముందు ముందు సామాజిక సేవా రంగాలలో వారి వనరులను ఉపయోగపడేలా చూడాలని తద్వారా మార్వాడి నెట్వర్క్ నమూనాను ఆదర్శంగా తీసుకుని ముందుకు రావాలని ప్రముఖ సామాజికవేత్త సైకాలజిస్ట్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ ఉద్బోధించారు. ఆదివారం నాడు పద్మశాలి బిజినెస్ నెట్వర్క్ %ాదీచీ% ఆధ్వర్యంలో హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితునిగా పాల్గొన్నారు, ఈ సందర్భంగా డాక్టర్ అశోక్ మాట్లాడుతూ పద్మశాలీలు భూమిపై ఉన్న మానవాళి మానాన్ని కాపాడే బట్టలను తయారు చేయడం మాత్రమే కాకుండా, ఈరోజు అంతరిక్షానికి వెళ్లే వ్యోమగాములకు సైతం బట్టలను తయారు చేసే పనిలో కీలకమైన ఒకే ఒక వ్యక్తి మన పద్మశాలి ముద్దుబిడ్డ జిల్లాకు చెందిన గార్ల వాసి, ఇస్రో సైంటిస్ట్ గంజి వెంకటరమణ కావడం ప్రతి పద్మశాలి గర్వించదగ్గ విషయమని తెలిపారు. లినెట్వర్క్ ఈజ్ నెట్ వర్త్లి అనే సిద్ధాంతాన్ని నమ్ముకుని ముందుకు సాగి రాజ్యాధికారం లక్ష్యంగా కొంతమంది మెరికలాంటి యువకులను తయారు చేసే వర్క్ షాప్ గా ఈ వేదిక పునాది కావాలని కోరారు. పద్మశాలి బిజినెస్ నెట్వర్క్ చైర్మన్ గంజి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కర్నూలు మాజీ ఎంపీ డాక్టర్ సంజీవ్ కుమార్, మాజీ రాజ్యసభ సభ్యులు రాపోలు ఆనంద్ భాస్కర్,బీసీ కమిషన్ మాజీ చైర్మన్ బిఎస్ రాములు, టిఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎల్ రమణ లతోపాటు దేశంలోని ఆరు రాష్ట్రాల నుండి ప్రతినిధులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ మీడియేటర్స్ నిష్పక్షపాతంగా వ్యవహరించాలి

**- తెలంగాణ రాష్ట్ర న్యాయసవాధికార సంస్థ సభ్య కార్యదర్శి సి.హెచ్.పంచాక్షరి**



హనుమకొండ, ఏప్రిల్ 20(వుదయం జిల్లా ప్రతినిధి) : ఉమ్మడి వరంగల్ జిల్లాలకు సంబంధించి ఆయా జిల్లాల న్యాయ సేవా సంస్థలు గుర్తించిన కమ్యూనిటీ మీడియేటర్ల మూడు రోజుల శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా చివరి రోజున తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి న్యాయమూర్తి ప్రసంగిస్తూ "సమాజంలోని వ్యక్తులు మరియు సమూహాల మధ్య వైరుధ్యాలు, సంఘర్షణలను పరిష్కరించుకోవడంలో శిక్షణ పొందిన మధ్యవర్తులు, ఇరుపక్షాల మధ్య వివాదాలలో పరస్పర ఆమోదయోగ్యమైన పరిష్కారానికై నిష్పక్షపాతంగా తమ వంతు సహాయం చేయాలి అని తెలిపారు. సంఘర్షణ ఆరంభ దశలోనే పరిష్కరించబడినట్లయితే డబ్బు మరియు విలువైన సమయాన్ని కాపాడుకోవచ్చు అని తెలిపారు. కమ్యూనిటీ స్థాయిలో వాదనలు, వివాదాల పరిష్కారంలో మధ్యస్థతా తత్వాన్ని ఎలా వినియోగించుకోవాలో శిక్షణ ద్వారా క్లుప్తంగా తెలియజేయడం జరిగింది.

వివాదాలను పరిష్కరించడంలో ఏదైనా సహాయం అవసరమైతే వారు నేరుగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థలను గాని, మండల న్యాయ సేవాధికార కమిటీని గాని సంప్రదించి సలహాలు, సూచనలు పొందాలని సూచించారు.

ఈ సందర్భంగా మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న కమ్యూనిటీ మీడియేటర్లకు "ప్రశంసా పత్రాలను" అందజేయడం జరిగింది. సమాజంలో శాంతి, న్యాయం, సామరస్యం కోసం ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు మరింత అవసరమని కమ్యూనిటీ పెద్దలు అభిప్రాయపడ్డారు.

ఈ శిక్షణ కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు వి.బి.నిర్మలా గీతాంబ, సి.హెచ్.రమేష్ బాబు, వరంగల్, హనుమకొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శులు యం.సాయి కుమార్, క్షమా దేశ్ పాండే, రిసోర్స్ పర్సన్స్ బాలకృష్ణ మరియు సీతాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఇప్పలగూడ ధ్యాన కేంద్రం 14 వ వార్షికోత్సవలు



కాసిపేట ఏప్రిల్ 20 (వుదయం విలేకరి) కాసిపేట మండలం లోని గట్రాపల్లి గ్రామపంచాయతీ పరిధి ఇప్పల గూడ లో గల శ్రీశ్రీశ్రీ పరమహంస సద్గురు పులాజీ బాబా ధ్యాన కేంద్రం 14 వ వార్షిక మహోత్సవాలు ఆదివారం సోమవారం రెండు రోజులు జరగనుండగా ఆదివారం ధ్యాన కేంద్రం 14 వ వార్షిక మహోత్సవాలను పురస్కరించుకొని బాబా భక్తులు ఆదివారం సాయంత్రం ఐదు గంటల 15 నిమిషాలకు ధ్వజారోహణ చేశారు అనంతరం హారతి చేసి ధ్యాన ధారణ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాత్రి వివిధ ధ్యాన కేంద్రాల నుండి వచ్చిన భక్తులచే భజన కార్యక్రమం ఉంటుందని తెలిపారు సోమవారం ఉదయం 10 గంటలకు గ్రంథ పూజ అనంతరం ముఖ్య సంస్థాన్ పట్నాపూర్ శాఖ నుండి వచ్చిన ముఖ్య అతిధుల చే అమృత వాణి ప్రవచన ఉంటుందని తెలిపారు ఆదివారం జరిగిన ధ్వజారోహణ కార్యక్రమానికి తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు బిజెపి ఎస్టీ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొట్నాక విజయ్ పాల్గొన్నారు ధ్యాన కేంద్రం అధ్యక్షులు పెంద్రం రాజు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరగగా గ్రామ పేటల్ రాయి సిడం తిరుపతి భక్తులు వెడ్మ బాపురావ్ కుర్సెంగ అచ్యుత్ రావ్ రాయి సిడం రాము కొమ్ముల బాపు కనక రాము కనక మన్కు కనక మారు మడవి తిరుపతి తదితర భక్తజనులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి



హనుమకొండ, ఏప్రిల్ 20(వుదయం జిల్లా ప్రతినిధి) : హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలంలోని జయగిరి, అనంతసాగర్, ధర్మసాగర్ మండలం ఉనికిచర్ల లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి ఆదివారం పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సుమారుగా ఎంత ధాన్యం వస్తుందని, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద చేసిన ఏర్పాట్లను నిర్వాహకులను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. లిమహాత్మా జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాల సందర్శనలి హసన్ పర్తి మండలం ఎల్లాపూర్ లోని మహాత్మా జ్యోతిబా ఫూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికఓల గురుకుల పాఠశాల, కళాశాలను జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి సందర్శించారు. ఈ పాఠశాలలో ఎంజేపి బ్యాక్లాగ్ సెట్ ఎంట్రన్స్ టెస్ట్ సెంటర్ ఏర్పాటు చేయగా పరీక్షా కేంద్రంలో పరీక్ష జరుగుతున్న తీరును అదనపు కలెక్టర్ పరిశీలించారు. అదేవిధంగా పాఠశాలలో విద్యార్థులకు అందించే ఆహార పదార్థాలు నిల్వచేసిన వంటగది, స్టోర్ రూమును అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం, ఆహార పదార్థాలను అందించాలని సూచించారు. కూరగాయలు, ఇతర పదార్థాలు నాణ్యతగా ఉండాలన్నారు. భోజన శాల వంటగది పరిశుభ్రంగా ఉండాలని సూచించారు.

# వర్ధన్నపేట మహిళా అధ్యక్షురాలుగా మారుపట్ల అరుణ



వరంగల్/వర్ధన్నపేట ఏప్రిల్ 20 (వుదయం ప్రతినిధి) : హనుమకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే నివాస క్యాంప్ కార్యాలయం నందు నూతనంగా నియమితులైన వర్ధన్నపేట మండల మహిళ అధ్యక్షురాలు మరుపల్ల అరుణ - సాయికుమార్, వరంగల్ జిల్లా అధ్యక్షురాలు కరణగంటి పార్వతమ్మ తో నియమాక పత్రాలను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు చేతుల మీదుగా అందించారు.అనంతరం ఎమ్మెల్యే నాగరాజు నియమితులైన మారుపట్ల అరుణ సాయికుమార్ కు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాళ్ళతో సత్కరించి మీకు ఇచ్చిన బాధ్యతను నెరవేరుస్తూ పార్టీకి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకుని రావాలని వారికి సూచించారు. మహిళ మండల అధ్యక్షురాలు మారుపట్ల అరుణ సాయికుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 500 రూపాయలకే గ్యాస్ , వడ్డీలేని రుణం ,మహిళలను పారిశ్రామికవేత్తలుగా అభివృద్ధిలో తీసుకు వెళ్తున్న ఏకైక సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి అని వారి నాయకత్వంలో వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజ్ అభివృద్ధి పనులను సంక్షేమ ఫలాలను ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి చేరే విధంగా వారి సహాయ సహకారాలతో కృషి చేస్తానని మారపట్ల అరుణ సాయికుమార్ తెలిపారు. ఈ నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా ,మండల, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్, వర్ధన్నపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కుల్లా యకాంతం తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ జన్మదిన వేడుకలు





ధర్మపురి ఏప్రిల్ 20(వుదయం విలేకరి):మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం ధర్మపురి పట్టణం తోపాటు,పలుగ్రామాల్లో జన్మదిన వేడు కలను బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీలక్ష్మీనరసింహస్వామి అలయం తోపాటు,అనుబంధ ఆలయాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నంది చౌక్ వద్ద డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ సంగి. సత్తెమ్మ,మాజీ ఎఎంసి చైర్మన్ అయ్యోరి రాజేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపు కున్నారు. ఈసందర్భంగా పలువురు డిసిఎంఎస్ చైర్మెన్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ,కొప్పుల ఈశ్వర్ ప్రజలకు మరెన్నో సేవలు అందించాలని,ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఒక విప్లవకారుడిగా,సామాజిక సేవకుడిగా,రాజకీయ నాయకు డిగా,నిరుపేద కుటుంబం నుండి వచ్చి, అనేక కుటుంబాలకు లబ్ది చేకూర్చిన,అసమాన్య నాయకుడు,కొప్పుల ఈశ్వర్ అని,సింగరేణి కార్మికునిగా తన ప్రస్థానం మొదలు పెట్టి ఆరు సార్లు ఎమ్మెల్యే గా గెలిచి తెలంగాణ ప్రభుత్వ విప్ గా,మంత్రిగా అనేక పదవి బాధ్యతలు స్వీకరించిన కొప్పుల ఈశ్వర్ తీర్థ ప్రస్థానం ఎందరికో ఆదర్శం అన్నారు. ధర్మపురిని మున్సిపాలిటీగా తీర్చిద్దిద్ది, పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇందారపు. రామన్న, ఆకుల. రాజేష్, సంగి.శేఖర్, మొగిలి శేఖర్, కిషోర్ రావు, స్తంభం కాడి మహేష్, గడ్డం బాలరాజు , బండారి అశోక్, అయ్యోరి వేణు, అనంతుల లక్ష్మణ్, జెట్టి రాజన్న,చుక్క రవి,చిర్నేని. నరసయ్య, నక్క రాజేందర్,ప్రేమ్ చందర్ రావు, బండారి రంజిత్, యూనుస్, లడ్డు,మొగులూరి .ప్రశాంత్,బాకి. శేఖర్, కంది.తిరుపతి,కల్లెపు. రాజిరెడ్డి, సురేష్ ,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పర్వతాపూర్ లో ఘనంగా ఉచిత మెగా హెల్త్ క్యాంప్

–సేవా భారతి ఆధ్వర్యంలో అపెక్స్ హాస్పిటల్ సౌజన్యంతో నిర్వహణ
– సద్వినియోగపరచుకున్న పర్వతాపూర్ డబుల్ బెడ్ రూమ్ కాలనీ వాసులు





మేడిపల్లి ఏప్రిల్20(వుదయం ప్రతినిధి): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పర్వతాపూర్ డబుల్ బెడ్ రూమ్ కాలనీలో ఆదివారం సేవా భారతి ఆధ్వర్యంలో అపెక్స్ హాస్పిటల్ పిర్జాదిగూడ వైద్య బృందంతో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది, డాక్టర్లు గాయత్రి ఆధ్వర్యంలో పర్వతాపూర్ డబుల్ బెడ్ రూమ్ కాలనీవాసులకు ఉచిత వైద్య పరీక్షలు బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించి వివిధ రకాల వ్యాధులకు ఉచితంగా మందుల పంపిణీ చేశారు ఈ వైద్య శిబిరాన్ని సుమారు 200 మందికి పైగా సద్వినియోగపరుచుకున్నారు,ఈ కార్యక్రమం లో హాస్పిటల్ సిబ్బంది శ్రీనివాస్, అనిల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యాసారం మహేష్ బొడిగె క్రిష్ణ గౌడ్, మరియు డబుల్ బెడ్ రూమ్ కాలనీవాసులు ఎం రామబ్రహ్మం బద్దుల సురేష్ బద్దుల లక్ష్మి మలుపోజు మహేష్, వై. వెంకటేష్, కటికూరి యాదమ్మ సందీప్ కుమార్ గౌడ్ మరియు దిబ్బి శ్రీను సోషల్ మీడియా వారియర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మధిర లో ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

మధిర ఏప్రిల్20(వుదయం ప్రతినిధి): తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదినోత్సవ వేడుకలు తెలుగు దేశం శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మధిర పట్టణ టిడిపి అధ్యక్షులు మల్లాది హనుమంతరావు అధ్యక్షతన జరిగిన వేడుకల్లో ఖమ్మం టిడిపి పార్లమెంటరీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం కేక్ కట్ చేసారు. డాక్టర్ రామనాథం మాట్లాడుతూ, తెలంగాణ లో కూడా చంద్రబాబు గారి నాయకత్వంలో టిడిపి ప్రభంజనం సృష్టిస్తుంద బోతున్నదని జోస్యం చెప్పారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ 177191 సభ్యత్వాలు కలిగివుందని,
ఖమ్మం పార్లమెంటు పరిధిలో ఖమ్మం (8926) మధిర (7394) వైరా(7163), సత్తుపల్లి (5326) పాలేరు (4699) వుందని, జిల్లా వ్యాప్తంగా మొదటి స్థానంలో ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం, రెండవ స్థానంలో మధిర, మూడవ స్థానంలో వైరా నాల్గవ




స్థానంలో సత్తుపల్లి ఐదవ స్థానంలో పాలేరు నియోజకవర్గాలున్నాయని, రాష్ట్ర వ్యాప్త ర్యాంకింగ్ లో కోదాడ నియోజకవర్గం మొదటిస్థానంలో, సికింద్రాబాద్ కంటోన్మెంట్ రెండవ స్థానంలో వుంటే, ఖమ్మం, పినపాక, మధిర నియోజకవర్గాలు వరుసగా 3, 4,5 స్థానాల్లో వున్నాయని, సభ్యత్వ నమోదులో పాలుపంచుకున్న ప్రతి తెలుగుదేశం కార్యకర్త కు శిరస్సు వంచి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని డాక్టర్ రామనాథం తెలిపారు.
చంద్రబాబు దార్శనికత, ఆంధ్ర ప్రదేశ్ లో ఆయన చేస్తున్న సమగ్ర అభివృద్ధి, పేదప్రజల సంక్షేమం పట్ల ఆయనకున్న అకుంఠిత దీక్ష, తెలంగాణ ప్రజలు కూడా గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ సంస్థాగతంగా పటిష్టమైన నిర్మాణంతో తెలంగాణ ప్రజల ముందుకు వస్తుందని డాక్టర్ రామనాథం ఆశాభావం వ్యక్తం చేసారు. టిడిపి రాష్ట్ర కార్యాలయం నుండి వచ్చిన సభ్యత్వ నమోదు కార్డులను డాక్టర్ రామనాథం లాంఛనంగా కార్యకర్తలకు పంపిణీ చేసారు. పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసిన అనంతరం డాక్టర్ రామనాథం ఆధ్వర్యంలో తెలుగుదేశం దేశం నాయకులు మల్లాది హనుమంతరావు, చేకూరి శేఖర్ బాబు, వేమూరి సునీల్, చెరుకూరి కృష్ణారావు తదితరులు. మధిర ఆదరణ ఫౌండేషన్ లో వృద్ధుల మానసిక వికలాంగుల సేవా కేంద్రంలో, రెడ్డి గార్డెన్స్ వద్ద వున్న ఆర్ కె ఫౌండేషన్ వృద్ధుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ టిడిపి కన్వీనర్ కొండబాల కరుణాకర్, టిడిపి నాయకులు వంగాల రామకోటి, మార్నీడి పుల్లారావు, మేడా వెంకటేశ్వరరావు, తెలుగు మహిళ బాధ్యులు కోనేరు రాణి, మేడేపల్లి రాణి, వీరవల్లి కోటేశ్వరరావు, బోణాల ప్రసాద్, వంగాల రామకోటి, పాశం రామనాథ, వాసిరెడ్డి ఉపేంద్ర, వేల్పుల కొండ, చట్టు వెంకటేశ్వర్లు, గద్దల నరసింహారావు, నాగభైరవచౌదరి, కేశవపట్నం రామయ్య, కర్నాటి వీరభద్రరావు, కోనేరు రాణి, కొర్లగంటి మాధవరావు, గద్దం రమేష్, గద్దం వెంకయ్య, చిన్నం స్వామి, దేవభక్తుని వెంకట్, అంగడాల గోపి, మట్టూరి దుర్గాప్రసాద్, మువ్వా రాజేష్, నాగులంచ శ్రీనివాసరావు, భూక్యా రాము, పోతినేని కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# ఐజేయు రాష్ట్ర అధ్యక్షునికి ఘన స్వాగతం



కల్వకుర్తి ఏప్రిల్ 20 (వు దయం ప్రతినిధి) నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజక వర్గం సోమశిలలో నిర్వహిస్తున్న ఐజేయూ స్టేట్ ఎగ్జిక్యూటివ్ జర్నలిస్ట్ ల సమావేశం లో పాల్గొన్న డానికి వెళ్తు వెల్దండ మండల కేంద్ర లో విజె ర్ వద్ద తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (%ఱయబ%)రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ బృందానికి నాగర్ కర్నూల్ జిల్లా టి యు డబ్ల్యూ జె ఐజేయు అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, జిల్లా నాయకులు బచ్చు రామకృష్ణ ల ఆధ్వర్యంలో శాలువాలు కప్పి గుచ్చాలు అందించి స్వాగతం పలికారు జర్నలిస్టుల సంఘ నాయకులు కృష్ణయ్య, శ్రీధర్, బాలయ్య, రవి,, రాజయ్య., శ్రీనివాస్,, రామకృష్ణ, శ్రీను, మల్లేష్, తో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబాలకు అండగా చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



వరంగల్/ రాయపర్తి ఏప్రిల్ 20 (వుదయం ప్రతినిధి):మండలం'కొండాపురం గ్రామంలో ఇటీవల వివిధ కారణాల వల్ల పాక సోములు , జీలుకర బిక్షపతి ,తరాల నర్సయ్య మరణించగా వారి కుటుంబాలను ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ లను ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి అందించారు. ఈ సహాయం ను వారి కుటుంబ సభ్యులకు పంపిణి చేసిన ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, ఫౌండేషన్ ప్రతినిధిలు గజావెల్లి ప్రసాద్, ఆశ్రఫ్ పాషా, చందు రామ్, ఎండీ మోహినొద్దీన్ ,స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షుడు తెరల యాకయ్య,పార్టీ ముఖ్య నాయకులు రాజు, పాక మహేందర్, కనుకుట్ల అశోక్,తదితరులు పాల్గొన్నారు.

# మహిళా చట్టాలపై అవగాహన సదస్సు...

జగిత్యాల ఏప్రిల్ 20 (వుదయం ప్రతినిధి) తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు న్యాయవాది హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో మహిళా చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు ఆదివారం జిల్లా కేంద్రంలోని సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన అవగాహన సదస్సులో 16 మంది వివిధ రంగాలకు చెందిన విశిష్ట మహిళలను సన్మానించారు ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధక చట్టం గృహ హింస కార్యాలయాల్లో కంపెనీల్లో పని చేస్తున్న మహిళా ఉద్యోగినులు ఎవరైనా వేధింపులకు గురైతే ధైర్యంగా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేధింపుల నిరోధక కమిటీకి ఫిర్యాదు చేయాలన్నారు నిందితులకు 50 వేల రూపాయల జరిమానాతో పాటు పదోన్నతులు నిలిపి వేయడం సస్పెన్షన్ కు కమిటీ సిఫార్సు చేస్తే జిల్లా అధికారి అమలు చేస్తారన్నారు బాధిత మహిళ క్రిమినల్ కేసు పెట్టాలని కోరితే ఆమెకు అధికారులు పూర్తిగా సహకరించాలన్నారు ఈ సదస్సులో రిటైర్డ్ తహశీల్దార్ పిసి హన్మంత్ రెడ్డి శ్రావణి సంస్థ అధ్యక్షులు దిండిగాల విఠల్ మహిళా సంఘాల జేఏసీ జిల్లా నేతలు కస్తూరి శ్రీమంజరి గంగం జలజ సింగం పద్మ బక్కశెట్టి లక్ష్మీ బైరి రాధ విజయ తదితరులు పాల్గొన్నారు




# తమిళనాడుపై హిందీని 'రుద్దడమే' త్రిభాషా విధానం, నీట్ లక్ష్యం

దయనిధి స్టాలిన్ ఆరోపణ

చెన్నై : కేంద్రంలో బిజెపి నాయకత్వంలోని ఎన్‌డిఎ త్రిభాషా విధానం, నీట్, కొత్త విద్యా విధానం (ఎన్ఇపి) అమలు చేయడం వెనుక అసలు ఉద్దేశం ఏదో విధంగా తమిళనాడుపై హిందీని 'రుద్దడమే' అని తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ ఆదివారం ఆరోపించారు. చెన్నైలోని నందనం ఆర్ట్ కళాశాలలో ఒక ఆడిటోరియంను ప్రారంభించిన అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన ఉదయనిధి కేంద్రం 'కుట్ర' పట్ల అప్రమత్తంగా ఉండవలసిందని వారిని కోరారు. నీట్, త్రిభాషా విధానం ద్వారా తమిళనాడులోని విద్యా వ్యవస్థకు ముప్పు కలిగిస్తున్నందుకు కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన నిశితంగా విమర్శించారు.'విద్యపై కేంద్రం కుట్రలు, అది కలిగిస్తున్న ముప్పులను మీరు అర్థం చేసుకోవాలి. మీ వైఖరిపై మీరు గట్టిగా నిలబడితే మన శత్రువులు మనపై నెగ్గజాలరని మీరు గ్రహించాలి' అని ఆయన అన్నారు. రూ. 4.80 కోట్ల వ్యయంతో కళాశాలలో వెయ్యి సీట్ల సామర్థంతో నిర్మించిన ఆడిటోరియానికి ఉదయనిధి ప్రారంభోత్సవం చేశారు. మాజీ ముఖ్యమంత్రరి ఎం కరుణానిధి పేరిట ఆడిటోరియానికి 'కలైర్ కలై అరంగం' అని నామకరణం చేశారు. రాష్ట్రంలో హిందీ 'నిర్బంధం' పట్ల నిరసన సూచకంగా 1986లో నందనం ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు ప్రదర్శన నిర్వహించారని ఉదయనిధి గుర్తు చేశారు.



# కోరుట్ల ట్రస్మా నూతన అధ్యక్షునిగా ఎంఏ భారీ...



కోరుట్ల ఏప్రిల్ 20 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ ట్రస్మా నూతన అధ్యక్షులుగా కేరళ హై స్కూల్ కరస్పాండెంట్ ఎంఏ భారీ ప్రధాన కార్యదర్శి గా గుజ్జేటి వెంకటేష్ కోశాధికారి గా తంగళ్లపల్లి దీపక్ లను ట్రస్మా సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు ఈ సందర్భంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ కోరుట్ల ట్రస్మాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో సాగేలా కృషి చేస్తామని రాష్ట్ర జిల్లా సంఘాలకు అనుబందంగా ఉంటూ పట్టణంలోని ట్రస్మా లో ఉన్న పాఠశాలల సమస్యలను మా దృష్టికి తే గలిగితే వాటిని పరిష్కరించే విధంగా కృషి చేస్తామని మా మీద నమ్మకంతో మమ్మల్ని ఎన్నుకొన్న ట్రస్మా కుటుంబ సభ్యులందరికి కృతజ్ఞతలు తెలిపారు ఈకార్యక్రమంలో జగిత్యాల జిల్లా ట్రస్మా గౌరవాధ్యక్షులు భోగ రవి ప్రసాద్ అధ్యక్షులు శ్రీధర్ రావు కోరుట్ల ట్రస్మా సభ్యులు తుమ్మనపల్లి సత్యనారాయణ చౌకి రమేష్ కూడేలు రాజేంద్ర ప్రసాద్ బండి మహాదేవ్ పిన్నంశెట్టి శ్రీధర్ దామోదర్ సిద్ధార్థ ఎంఏ కిజర్ కళాశాలల వ్యవస్థాపకులు ప్రవీణ్ రాజేష్ సభ్యులు పాల్గొని నూతనంగా ఎన్నిక కాబడిన కార్యావర్గాన్ని సన్మానించారు

# ఆలయ వార్షికోత్సవ వేడుకలో పాల్గొన్న కె ఎస్ అర్...



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 20,(వుదయం ప్రతినిధి),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, శ్రీనివాస నగర్ కాలనీ లోని శ్రీ శ్రీనివాస అభయాంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీ భూనీలా మేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తృతీయ బ్రహ్మోత్సవ ప్రత్యేక పూజలో ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఎంసి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఆలయ ధర్మకర్త రాఘవేంద్ర రావు శ్రీనివాస్ రెడ్డిని రాజశేఖర్ రెడ్డిని శాలువాతో సత్కరించి వారి ఆహ్వానాన్ని మన్నించి వచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, ఫణి, సత్య ప్రసాద్, ఏనుగుల మధుసూదన్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, ఏవి రావు, ఆది, సురేష్, బాలాజీ, శ్రీరామ్, శ్రీనివాస్, ప్రతాపరెడ్డి, రవి, సునీల్, గూడూరు మురళీకృష్ణ, అల్లాడి మహేష్, రఘు, బాలకృష్ణ, సురేష్, ప్రశాంత్ రెడ్డి, మహిపాల్, నర్సింగ్ రావు, రమణ బాబు, ఆదిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జెడి (యు), బిజెపిలది 'అవకాశవాద' పొత్తు

'అధికారం' కోసం నితీశ్ పక్షాలు మారుస్తుంటారు
కాంగ్రెస్ చీఫ్ ఖర్గే ఆరోపణ

బక్సార్ (బీహార్) : బీహార్‌లో అధికార జెడి (యు), బిజెపి మధ్య పొత్తు 'అవకాశవాదంతో కూడుకున్నది' అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆదివారం ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ 'అధికారం' కోసమే పక్షాలు మారుస్తుంటారని కూడా ఖర్గే ఆరోపించారు. బక్సార్‌లో దాల్సాగర్ స్టేడియంలో పార్టీ 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' ర్యాలీలో ఖర్గే ప్రసంగిస్తూ, ఈ ఏడాది ద్వితీయార్ధంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డిఎ ప్రభుత్వానికి అధికార చ్యుతి కలిగించవలసిందిగా రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 'నితీశ్ కుమార్, బిజెపి మధ్య పొత్తు అవకాశవాదంతో కూడుకున్నది. రాష్ట్ర ప్రజలకు అది మంచిది కాదు. నితీశ్ కుమార్ కేవలం పదవి కోసం పక్షాలు మారుస్తుంటారు.మహాత్మా గాంధీని హత్య చేసిన సిద్ధాంతంతో జెడి (యు) చీఫ్ చేతులు కలిపారు' అని ఖర్గే ఆరోపించారు. బీహార్ కోసం రూ. 1.25 లక్షల కోట్ల ప్యాకేజీపై ప్రధాని నరేంద్ర మోడీ చేసిన వాగ్దానం సంగతి ఏమిటని కూడా ఆయన అడిగారు. ప్రధాని 'అబద్ధాల కర్మాగారాన్ని' నడుపుతున్నారని ఖర్గే ఆరోపించారు. 'ప్రధాని మోడీ 2015 ఆగస్టు 15న బీహార్‌కు వాగ్దానం చేసిన రూ. 1.25 లక్షల కోట్ల ప్యాకేజి గతి ఏమిటని బీహార్ ప్రజలు ఆయనను ప్రశ్నించాలి. ప్రధాని 'అబద్ధాల ఫ్యాక్టరీని' నడుపుతున్నారని ఖర్గే ఆరోపించారు. బీహార్‌లో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డిఎ ప్రభుత్వాన్ని ఓడించాలని ఆయన పిలుపు ఇచ్చారు.తదుపరి రాష్ట్ర ఎన్నికల్లో 'మహాఘట్‌బంధన్' కోసం ప్రజలు వోటు వేయాలని ఖర్గే కోరారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీపైన, రాహుల్ గాంధీపైన ఇడి ఇటీవల దాఖలు చేసిన చార్జి షీట్ గురించి ఖర్గే ప్రస్తావిస్తూ, 'కాంగ్రెస్‌నే లక్ష్యం చేసుకునేందుకే ఇది చేశారు. మా నేతలు భయపడజాలరు. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం తమ ప్రాణాలు త్యాగం చేశారు' అని తెలిపారు. ఆర్ఎస్ఎస్, బిజెపి 'సమాజంలోని బలహీన వర్గాల సంక్షేమానికి అనుకూలం కాదు' అని కూడా కాంగ్రెస్ అధ్యక్షుడు ఆరోపించారు. 'వారు సమాజంలోని నిరుపేదలు, మహిళలు, బలహీన వర్గాలకు వ్యతిరేకులు%ఁ%వారు సమాజం శ్రేయస్సు కోసం ఆలోచించలేరు. కులం, మతం ఆధారంగా సమాజాన్ని చీల్చడంపైనే వాటికి విశ్వాసం ఉంది' అని ఆయన విమర్శించచారు. 'పార్లమెంట్ ఆమోదించిన వక్ఫ్ (సవరణ) మతాల మధ్య చీలిక సృష్టికి బిజెపి, ఆర్ఎస్ఎస్ పన్నిన కుట్ర' అని కూడా ఖర్గే ఆరోపించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించి ఝాన్సీ రెడ్డి



వరంగల్/రాయపర్తి ఏప్రిల్ 20 (వుదయం ప్రతినిధి):మండలం,సూర్య తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మూనావత్ శంకర్–వాలి దంపతుల కుమారుడు మునవత్ రాజేష్ నాయక్–రేణుక ల వివాహ మహోత్సవ వేడుకల్లో పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ అనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఝాన్సీ రాజేందర్ రెడ్డి వెంట బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్, టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి,మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, పాలకుర్తి దేవస్థాన చైర్మన్ కృష్ణమాచార్యులు, మండల నాయకులు మాచర్ల ప్రభాకర్ రెంటాల గోవర్ధన్ రెడ్డి పెండ్లి మహేందర్ రెడ్డి ఎస్ రెడ్డి శ్రీనివాసరెడ్డి సుదర్శన్ రెడ్డి ఉల్లెంగల నరసయ్య, మల్యాల నరసింహమూర్తి,,గ్రామ పార్టీ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏషియన్ పెయింట్స్ ఆధ్వర్యంలో పెయింటర్స్ కి ఆరు రోజుల శిక్షణ తరగతులు



జన్నారం, ఏప్రిల్ 20(వుదయం విలేకరి) జన్నారం మండలంలో ఏషియన్ పెయింట్స్ ఆధ్వర్యంలో పెయింటర్స్ కి ఆరు రోజులు శిక్షణ తరగతులను నిర్వహించారు.స్థానిక హరిత రిసార్ట్స్ లో ఏషియన్ పెయింట్ డీలర్ బి రాజలింగం ఐరన్ హార్డ్వేర్ ఆధ్వర్యంలో పెయింటర్లకు ఆరు రోజులపాటు శిక్షణ తరగతులను నిర్వహింపజేసి పెయింటర్లకు ఐడి కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా ఏషియన్ పెయింట్స్ తెలంగాణ ట్రైనర్ నరసింహారావు మాట్లాడుతూ పెయింటర్లకి శిక్షణ ఇవ్వడం ద్వారా వారిలో ఇంకా నైపుణ్యం పెరుగుతుందని తెలిపారు.ప్రపంచంలోనే పేరుగాంచినవి ఏషియన్ పెయింట్స్ నాణ్యతతో కూడినవని తద్వారా షాపింగ్ మాల్స్ కి గృహ నివాసాలకు ఈ పెయింట్స్ ఎంతో అందాన్ని ఇస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏషియన్ పెయింట్ డీలర్ బండారు రాజకృష్ణ,రంగ శ్రీనివాస్, పెయింటర్స్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాలల్లో ప్రవేశ పరీక్షలు

జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 20(వుదయం ప్రతినిధి) జిల్లాలోని మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాలల్లో విద్యార్థులకు ప్రవేశ పరీక్షలు నిర్వహించినట్లు కన్వీనర్ ఏ. వెంకటేశ్వర్లు ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని నాలుగు మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాలల్లో ఆరవ ఏడవ ఎనిమిదవ తొమ్మిదవ తరగతిలో మిగిలి ఉన్న సీట్ల కొరకు లింగాల క్రాస్ రోడ్ మరియు మొగుళ్లపల్లి జ్యోతిరావు పూలే పాఠశాలలో ప్రవేశ పరీక్ష నిర్వహించినట్లు తెలియజేశారు 394 మంది దరఖాస్తు చేసుకోగా 362 మంది హాజరైనట్లు 32 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి యం. రాజేందర్ పరీక్ష కేంద్రాలను సందర్శించి పరీక్ష నిర్వహణ పట్ల మరియు పరీక్ష కేంద్రంలో ఏర్పాటు చేసిన మౌలిక సదుపాయాల పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు.

## బిజినెస్

### త్వరలోనే చైనాతో మంచి డీల్



అమెరికా ఫెడరల్ రిజర్వ్ ఛైర్మన్ జెరోమ్ పావెల్‌పై డొనాల్డ్ ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు చైనాతోనూ సానుకూల చర్చలు జరుపుతున్నట్లు వెల్లడించారు. ట్రంప్ టారిఫ్ విధానాలపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన జెరోమ్ పావెల్‌ను పరోక్షంగా హెచ్చరించారు. పావెల్ తొలగింపు త్వరగా జరగకూడదని భావిస్తున్నట్లు ట్రంప్ పేర్కొనడమే ఇందుకు నిదర్శనం. ఇతర సెంట్రల్ బ్యాంకులు వడ్డీరేట్లను తగ్గిస్తున్నప్పటికీ తాను అనుకున్న విధంగా యుఎస్ ఫెడ్ వేగంగా రేట్లను తగ్గించడం లేదని గురువారం పేర్కొన్నారు. యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ (ఇసిబి) ఎప్పుడో రేట్లు తగ్గించిందన్నారు. ఇకనైనా పావెల్ రేట్ల కోత చేపట్టాలన్నారు. 2026 చివరి వరకు పావెల్ పదవీ కాలం ఉంది. ఆయనను 2017లో ట్రంప్ నియమించారు. తర్వాత 2022లో పావెల్ పదవీకాలాన్ని బైడెన్ నాలుగేళ్ల పాటు పొడగించారు. ట్రంప్ వాణిజ్య విధానాలతో అమెరికాకు తీవ్ర పరిణామాలు తప్పవని జోరోమ్ పావెల్ ఇంతక్రితం రోజు అన్నారు. తమ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అవలంభిస్తోన్న అధిక టారిఫ్‌ల విధానంతో అమెరికాకు తీవ్ర ముప్పేనని అన్నారు. ట్రంప్ యంత్రాంగం ఇప్పటి వరకూ ప్రకటించిన సుంకాలు ఊహించిన దానికంటే ఎక్కువగా ఉన్నాయన్నారు. ట్రంప్ పాలనలో విధానపరమైన మార్పులు తమ కేంద్ర బ్యాంక్‌ను ముంచేశాయని ఆయన తీవ్ర స్థాయిలో విమర్శించారు. టారిఫ్‌ల వల్ల నెలకొన్న అనిశ్చితి ఆర్థిక వ్యవస్థకు శాశ్వత నష్టాన్ని కలిగించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. తీవ్ర అనిశ్చితి పరిస్థితుల నేపథ్యంలో అమెరికా ఆర్థిక వ్యవస్థ మందగమనంలోకి అడుగుపెట్టొచ్చని పావెల్ అన్నారు. పావెల్ వ్యాఖ్యలను జీర్ణించుకోలేని ట్రంప్ పరోక్షంగా తీవ్ర హెచ్చరికలు చేయడం గమనార్హం.

### వోక్స్‌వ్యాగన్ టిగువాన్ నయా ఎడిషన్ లాంచ్!



భారతదేశంలో బడ్జెట్ ఫ్రెండ్లీ కార్లతో ప్రీమియం కార్ల అమ్మకాలు కూడా అధికంగా ఉంటాయి. పిండి కొద్దీ రొట్టె అనే చందాన సొమ్ము బట్టి కార్‌లోని ఫీచర్లు ఉంటాయి. ముఖ్యంగా ప్రీమయం కార్లు అంటే టక్కున గుర్తొచ్చే వోక్స్‌వ్యాగన్ తన టిగువాన్ కారులో ఆర్ లైన్ పేరుతో నయా ఎడిషన్ లాంచ్ చేసింది. ఈ కారు ఎలా ఉందో? టీవీ-9 ప్రతినిధి స్వయంగా రివ్యూ చేశారు. భారతదేశంలో ప్రీమియం కార్ల ప్రియులు వోక్స్‌వ్యాగన్‌కు సంబంధించిన టాప్-లైన్ ప్రీమియం ఎస్‌యూవీ వోక్స్‌వాగన్‌కు టిగువాన్ అప్‌డేట్ వెర్షన్ కోసం చాలా రోజులుగా వేచి చూస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా వోక్స్‌వ్యాగన్ కంపెనీ తన అప్‌డేటెడ్ వెర్షన్ వోక్స్‌వ్యాగన్ టిగువాన్ ఆర్-లైన్‌ను విడుదల చేసింది. రూ.49 లక్షల ప్రారంభ ధరతో రిలీజ్ చేసిన ఈ కారు దూరప్రయణాల్లో ఎలాంటి అనుభూతినిస్తుందనే విషయాన్ని ఓ ప్రత్యేక వీడియో ద్వారా చూద్దాం.. ఉదయపూర్ నుంచి జైపూర్ వరకు 400 కిలోమీటర్లకు పైగా ప్రయాణంలో టీవీ9 బృందం వోక్స్‌వ్యాగన్ టిగువాన్ ఆర్-లైన్‌ను ఎంచుకుంది. ఈ కారులోని క్లైమేట్ కంట్రోల్ ఫీచర్ 42-43 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత మధ్య కారు లోపల సౌకర్యాన్ని మెరుగుపరుస్తుంది. అంతేకాకుండా కారులో ఉన్న ఏడీఎస్, మల్టీ డ్రైవ్ మోడ్ కారణంగా గంటకు 100 కి.మీ వేగంతో ఈజీగా దూసుకుపోవచ్చు. వోక్స్‌వ్యాగన్ టిగువాన్ ఆర్-లైన్ ఎస్‌యూవీ 2 లీటర్ ఇంజిన్‌తో వస్తుంది. అలాగే ఈ కారు 204 హెచ్‌పీ, 320 ఎన్ఎం టార్క్ ఉత్పత్తి చేస్తుంది. మీరు కారు యాక్సిలరేటర్ నొక్కిన వెంటనే లీనియర్ పవర్ పొందిన వెంటనే పికప్ మిమ్మల్ని ఆశ్చర్యానికి గురి చేస్తుంది.

# బంగారం అమ్మకాల్లో రెండో ముంబై..



ప్రొద్దుటూరు బంగారం వ్యాపారానికి 150ఏళ్ల చరిత్ర ఉంది. మొదట 20 మంది స్థానికులు ఈ బంగారం వ్యాపారాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత వ్యాపారులతో పాటు స్వర్ణకారుల సంఖ్య రోజు రోజుకూ పెరుగుతూ వచ్చింది. బంగారు ఆభరణాలు తయారు చేయడంలో ఇక్కడి స్వర్ణకారులు మంచి నైపుణ్యం సంపాదించుకున్నారు. తెలుగు రాష్ట్రాల నుంచే కాదు... కర్ణాటక, తమిళనాడు నుంచి కూడా బంగారు కొనుగోళ్ల కోసం ఇక్కడికి వస్తుంటారు. ప్రొద్దుటూరు బంగారం వ్యాపారానికి 150ఏళ్ల చరిత్ర ఉంది. మొదట 20 మంది స్థానికులు ఈ బంగారం వ్యాపారాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత వ్యాపారులతో పాటు స్వర్ణకారుల సంఖ్య రోజు రోజుకూ పెరుగుతూ వచ్చింది. బంగారు ఆభరణాలు తయారు చేయడంలో ఇక్కడి స్వర్ణకారులు మంచి నైపుణ్యం సంపాదించుకున్నారు. తెలుగు రాష్ట్రాల నుంచే కాదు%%% కర్ణాటక, తమిళనాడు నుంచి కూడా బంగారు కొనుగోళ్ల కోసం ఇక్కడికి వస్తుంటారు. 1960లో అప్పటి జనతా ప్రభుత్వం గోల్డ్ కంట్రోల్ యాక్ట్‌ను తీసుకొచ్చింది. ఈ యాక్ట్ ప్రకారం దేశంలో లైసెన్సు లేకుండా ఏ ఒక్కరూ బంగారు దుకాణాలు నిర్వహించకూడదు. రాయలసీమలోని కడపతో పాటు చిత్తూరు, అనంతపురం, కర్నూలు జిల్లాల్లో కూడా బంగారు దుకాణాలు నిర్వహించుకునేవారు. వీరంతా లైసెన్సు లేకుండా వ్యాపారాలు చేసేవారు. కానీ ఒక్క ప్రొద్దుటూరులో మాత్రం అప్పట్లోనే లైసెన్సు కలిగిన దుకాణాలు ఉండేవి. దీంతో రాయలసీమలోని ఇతర ప్రాంత వ్యాపారులు ప్రొద్దుటూరుపై ఆధారపడేవారు. ఇక్కడి నుంచి బంగారు కొనుగోలు చేసి వారి ప్రాంతాల్లో విక్రయించేవారు. నాటి భారత ప్రభుత్వం బంగారాన్ని టెండర్ల ద్వారా విక్రయించేది. ఆ టెండర్లలో పాల్గొన్న ప్రొద్దుటూరు వర్తకులు 90 శాతం బంగారాన్ని దక్కించుకునేవారు. పెద్ద మొత్తంలో బంగారాన్ని దక్కించుకోవడంతో దేశమంతా ప్రొద్దుటూరు వైపు చూసింది. ఆ రోజు నుంచి రెండో ముంబైగా, పసిడిపురిగా ప్రొద్దుటూరును పిలుస్తారు. ప్రొద్దుటూరు బంగారు వ్యాపారం తెలుగు రాష్ట్రాల్లోనే పెద్ద పరిశ్రమగా వెలుగొందుతోంది. ఒకప్పుడు మెయిన్‌బజార్‌లో మాత్రమే దుకాణాలు ఉండగా ప్రస్తుతం 10 వీధులకు దుకాణాలు, వర్క్ షాపులు విస్తరించాయి. సుమారు 1600కు పైగా బంగారు విక్రయించే దుకాణాలు, 1500కు పైగా వర్క్ షాపులు ఉన్నాయి. 5వేల మంది స్వర్ణకారులు ఈ రంగంపై ఆధార పడి జీవిస్తున్నారు. ముంబై, బెంగళూరు, చెన్నై మహానగరాలకు దీటుగా ఇక్కడ పసిడి విక్రయాలు జరుగుతున్నాయి. కేవలం నాణ్యతను మాత్రమే నమ్ముకున్నారు ఇక్కడి వ్యాపారస్తులు. ప్రొద్దుటూరుతో పాటు రాయలసీమ, నెల్లూరు జిల్లాలకు చెందిన స్వర్ణకారులు ఇక్కడ పని చేస్తున్నారు. మిషనరీ అందుబాటులో లేని రోజుల్లో ఇక్కడి స్వర్ణకారులు చేసిన ఆభరణాలకు మంచి గుర్తింపు ఉండేది. బెంగాల్ రాష్ట్రానికి చెందిన స్వర్ణకారులు అత్యధికంగా ప్రొద్దుటూరులో పని చేస్తున్నారు. కోరిన డిజైన్లలో నగలు తయారు చేయడంలో ఇక్కడి స్వర్ణకారులు సిద్ధహస్తులు. వివాహ ముహుర్తాలు, పండుగలు, అక్షయ తృతీయ రోజున ప్రొద్దుటూరు గోల్డ్ మార్కెట్ నూతన శోభను సంతరించుకుంటుంది. ఆన్‌లైన్‌ధరల ప్రకారం బంగారు విక్రయాలు నిర్వహిస్తారు. దీంతో ఏ షాపునకు వెళ్లినా ఒకటే ధర ఉంటుంది. అందువల్ల ప్రొద్దుటూరు బంగారాన్ని అందరూ ఇష్టపడతారు. దీంతో ప్రొద్దుటూరు ఫుల్ ఫేమస్ అయ్యింది. పసిడిపురిగా పేరుగాంచింది.

# పరిమితి దాటితే పన్ను బాదుడు షురూ!



దేశవ్యాప్తంగా డిజిటల్ లావాదేవీలు పెరుగుతున్నాయంటే ప్రజలు తమ ఆర్థిక నిర్వహణ కోసం పొదుపు బ్యాంకు ఖాతాలను ఎక్కువగా వినియోగిస్తున్నారని అర్థం. అయితే ఆ ఖాతాలకు ఆర్థిక పరిమితి ఉందని అది దాటితే ఆదాయపు పన్ను శాఖ నోటీసులు ఇస్తుందనే విషయం చాలా మందికి తెలియదు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్దేశించిన నిబంధనల ప్రకారం ప్రజలు ఒక ఆర్థిక సంవత్సరంలో తమ పొదుపు ఖాతాలో రూ. 10 లక్షల వరకు నగదు జమ చేయడానికి అనుమతి ఉంటుంది. అయితే ఈ పరిమితిని మించిపోవడం వల్ల ఆటోమెటిక్‌గా పన్ను విధించరు. అయితే ఆదాయపు పన్ను శాఖ అధికారులు మాత్రం నోటీసులు ఇస్తారు. వార్షిక సమాచార రిటర్న్ (ఏఐఆర్) ఫ్రేమ్‌వర్క్ కింద బ్యాంకులు అధిక విలువ కలిగిన నగదు లావాదేవీలను ఆదాయపు పన్ను శాఖకు నివేదించాల్సి ఉంటుంది. మీ డిపాజిట్లు రూ. 10 లక్షల పరిమితిని దాటితే ఆ నిధుల మూలాన్ని మీరు వివరించాల్సి ఉంటుంది. మూలాన్ని అధికారులకు నివేదించడంతో ఇబ్బందులు ఎదురైతే ఆ మొత్తంపై 60 శాతం వరకు పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ప్రస్తుత బ్యాంకుల్లో రూ. 50,000 వరకు నగదు డిపాజిట్ల కోసం మీరు మీ పాన్ కార్డును చూపించాల్సిన అవసరం లేదు. ఆ మొత్తాన్ని మించిన ఏదైనా లావాదేవీ చేయాలంటే కచ్చితంగా పాన్ వివరాలను అందించాల్సి ఉంటుంది. ఈ నిబంధన వల్ల లెక్కించని సంపదను పర్యవేక్షించడానికి, అలాగే బ్యాంకింగ్ మార్గాల ద్వారా సంభావ్య మనీలాం డరింగ్‌ను అరికట్టడానికి వీలు అవుతుంది. అలాగే ప్రజలు స్మార్ట్‌ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌లు లేదా డిజిటల్ కెమెరాలు వంటి అధిక-విలువ కొనుగోళ్లకు రసీదులు, ఇన్‌వాయిస్‌లను నిర్వహించడం కూడా చాలా ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. ఆదాయపు పన్ను అంచనాల సమయంలో ఈ రికార్డులు కీలకమైన డాక్యుమెంటేషన్‌గా ఉపయోగపడతాయి. ప్రత్యేకించి అలాంటి వస్తువుల విలువ మీరు నివేదించిన ఆదాయానికి అసమానంగా కనిపించినప్పుడు. మీ పొదుపు ఖాతాలో డబ్బు ఉంచుకోవడం పూర్తిగా చట్టబద్ధమైనదే అయినప్పటికీ నియంత్రణా సరిహద్దుల్లోనే ఉండటం చాలా ముఖ్యం. ఆదాయ పత్రాలకు మద్దతు లేకుండా అకస్మాత్తుగా పెద్ద మొత్తాలు రావడం వల్ల సమస్యలు తలెత్తవచ్చు. సురక్షితంగా ఉండటానికి ఆదాయ వనరుల స్పష్టమైన వివరాలను మీ వద్ద ఉంచుకోవాలి.

# నరాలు తెగే ఉత్కంఠ.. ఆఖరికి..

## స్పోర్ట్స్

వన్డే ప్రపంచకప్ ఆడాలన్న స్కాట్లాండ్ ఆశలు ఆవిరయ్యాయి. ఐసీసీ టోర్నీ బరిలో నిలవాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో స్కాటిష్ జట్టు ఓటమిపాలైంది. కాగా ఈ ఏడాది సెప్టెంబర్ - అక్టోబర్‌లలో భారత్ వేదికగా మహిళల వన్డే వరల్డ్‌కప్ టోర్నీ జరుగనున్న విషయం తెలిసిందే.

**ఒక్క వికెట్ తేడాతో**

ఈ నేపథ్యంలో పాకిస్తాన్ వేదికగా ఇందుకు సంబంధించి క్వాలిఫయర్ మ్యాచ్‌లు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం జరిగిన వరల్డ్‌కప్ క్వాలిఫయింగ్ టోర్నీ లీగ్ మ్యాచ్‌లో ఐర్లాండ్ ఒక్క వికెట్ తేడాతో స్కాట్లాండ్‌ను ఓడించింది. ఒకవేళ ఈ మ్యాచ్‌లో స్కాట్లాండ్ గెలిచి... శనివారం పాకిస్తాన్‌తో జరిగే మ్యాచ్‌లో బంగ్లాదేశ్ ఓడిపోతే స్కాట్లాండ్ ప్రపంచకప్ టోర్నీకి అర్హత సాధించేది. కానీ స్కాట్లాండ్ ఆశలపై ఐర్లాండ్ నీళ్లు కుమ్మరించింది.

**కేథరీన్ బ్రైస్ అజేయ సెంచరీ వృథా**

లాహోర్ వేదికగా ఐర్లాండ్‌తో పోరులో ముందుగా బ్యాటింగ్‌కు దిగిన స్కాట్లాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లకు 268 పరుగులు సాధించింది. కెప్టెన్ కేథరీన్ బ్రైస్ 137 బంతుల్లో 131 నాటౌట్‌బీ 14 ఫోర్లు, 2 సిక్స్‌లు) అజేయ సెంచరీ చేసి స్కాట్లాండ్‌కు గౌరవప్రద స్కోరు అందించింది.

**నరాలు తెగే ఉత్కంఠ.. ఆఖరికి..**

అనంతరం ఐర్లాండ్ జట్టు సరిగ్గా 50 ఓవర్లు ఆడి 9 వికెట్లు కోల్పోయి 269 పరుగులు చేసి విజయాన్ని అందుకుంది. ఓపెనర్లు సారా ఫోర్బ్స్ (55బీ 6 ఫోర్లు), కెప్టెన్ గ్యాబీ






లూయిస్ (61బీ 9 ఫోర్లు), లౌరా డెలానీ (57 నాటౌట్‌బీ 4 ఫోర్లు) అర్ధ సెంచరీలు చేసి ఐర్లాండ్ విజయంలో ముఖ్యపాత్ర పోషించారు. ఆరు జట్లు పోటీపడుతున్న ఈ క్వాలిఫయింగ్ టోర్నీలో స్కాట్లాండ్, ఐర్లాండ్ తమ ఐదు లీగ్ మ్యాచ్‌లను పూర్తి చేసుకొని నాలుగు పాయింట్లతో వరుసగా మూడో, నాలుగో స్థానంలో నిలిచాయి.

**పాక్ బెర్తు ఖరారు**

ఇక చివరి రౌండ్ లీగ్ మ్యాచ్‌ల్లో బంగ్లాదేశ్ జట్టుతో పాకిస్తాన్.. థాయ్‌లాండ్ జట్టుతో వెస్టిండీస్ శనివారం తలపడతాయి. ఇదిలా ఉంటే.. హ్యాట్రిక్ విజయాలతో పాకిస్తాన్ ఇప్పటికే వరల్డ్‌కప్‌కు అర్హత పొందగా... రెండో బెర్త్ కోసం బంగ్లాదేశ్, వెస్టిండీస్ రేసులో ఉన్నాయి. బంగ్లాదేశ్ ఆరు పాయింట్లతో రెండో స్థానంలో ఉంది.

### పంజాబ్ ఆల్‌రౌండర్‌కు నయా వాల్ మాస్ వార్నింగ్



ఐపీఎల్ 2025లో పంజాబ్ కింగ్స్ ఆల్ రౌండర్ గ్లెన్ మాక్స్వెల్ నిరాశజనకంగా ఆడుతున్నాడు. ఆరు మ్యాచ్‌ల్లో చాలా తక్కువ పరుగులు చేసి, స్థిరత లేకపోవడంతో పుజారా ఘాటుగా స్పందించాడు. "ఇప్పటికైనా మేలుకో" అంటూ పుజారా హెచ్చరించగా, మరో ఆటగాడైతే జట్టులో ఉండే అవకాశం లేదని పేర్కొన్నారు. అభిమానులు, నిపుణులు మాక్స్వెల్ ఫామ్‌పై అసంతృప్తి వ్యక్తం చేస్తుండగా, అతను తటస్థంగా కాకుండా బాధ్యతతో ఆడాలని సూచనలు వస్తున్నాయి. పంజాబ్ కింగ్స్ ఆల్‌రౌండర్ గ్లెన్ మాక్స్వెల్‌కు ఈ ఐపీఎల్ 2025 సీజన్ ఇప్పటివరకు పూర్తి నిరాశను మిగిల్చింది. మెగా వేలంలో రూ. 4.2 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేయబడ్డ మాక్స్వెల్, తన ప్రదర్శనలతో అస్సలు న్యాయం చేయలేకపోతున్నాడు. ఆరు మ్యాచ్‌ల్లో కేవలం 8.20 సగటుతో 41 పరుగులు మాత్రమే చేసి, బంతితో కొంచెం మెరుగ్గా 4 వికెట్లు మాత్రమే తీసుకున్నాడు. బ్యాట్‌తో చూపిన దారుణమైన ప్రదర్శనపై భారత జట్టు మాజీ బ్యాట్స్‌మన్ చతేశ్వర్ పుజారా తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తూ, మాక్స్వెల్‌కి ఘాటు హెచ్చరిక జారీ చేశాడు. మాక్స్వెల్ మేల్కొనాల్సిన అవసరం ఉందని, ఇదే స్థాయిలో ప్రదర్శన ఇచ్చిన మరే ఆటగాడైనా ఇప్పటికీ జట్టు నుండి బయటపడిపోయేవాడని పుజారా పేర్కొన్నారు. మాక్స్వెల్ తన ఆటను ఎలా ఆడుతున్నాడో, ఐపీఎల్‌ను ఎలా అర్థం చేసుకుంటున్నాడో ఎప్పటికప్పుడు మారడం లేదని, ఎనిమిది-పది సంవత్సరాల క్రితం ఎలా ఆడాడో ఇప్పుడు కూడా అలానే వ్యవహరిస్తున్నాడని పుజారా వ్యాఖ్యానించారు. "ఒక ఆటగాడిగా మేల్కొనాల్సిన సమయం వచ్చిందని నాకనిపిస్తుంది," అంటూ జుగ్రాచీ జతీఱఎఱఅటశీ ు20 టైమ్ అవుట్ షోలో వ్యాఖ్యానించాడు. ఐపీఎల్‌లో మాక్స్వెల్ కొన్ని అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ఆడినప్పటికీ, అతని స్థిరత్వం ఎప్పటికీ ప్రశ్నార్థకంగా మారిన అంశంగా నిలుస్తోంది. అభిమానులు, క్రికెట్ నిపుణులు అతని ఫామ్‌పై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పుజారా మాటల్లో, "మీరు ఫ్రాంచైజీలో భాగమవడమనేది ఒక గొప్ప అవకాశం. జట్టు కోసం మీరు బాధ్యతగా ఉండాలి. మీరు ప్రదర్శన ఇవ్వకపోతే, విమర్శలు సహజం. మాక్స్వెల్ మళ్లీ నిలదొక్కుకోవాలి. ప్రస్తుతానికి అతను మాక్స్వెల్ కాబట్టి జట్టులో కొనసాగుతున్నాడు. ఇదే ఇంకొక ఆటగాడు అయితే అతనికి ఇదే అవకాశం లభించేది కాదు," అని స్పష్టం చేశారు. మాక్స్వెల్ తన ఆటతీరు మార్చుకోవాల్సిన అవసరం ఉందని, క్యాజువల్‌గా కాకుండా పూర్తి బాధ్యతతో ఆడాల్సిన సమయం ఇదే అని పుజారా సూచించాడు. ఇక మ్యాచ్ విషయానికి వస్తే, వర్షం కారణంగా ఆలస్యం అయిన ఈ మ్యాచ్‌ను 14 ఓవర్లకు పరిమితం చేశారు. మొదట బ్యాటింగ్ చేసిన ఆర్‌సీబి తరపున టిమ్ డేవిడ్ 26 బంతుల్లో 50 పరుగులతో అర్ధ సెంచరీ చేయగా, మొత్తం జట్టు తొమ్మిది వికెట్లు కోల్పోయిన 95 పరుగులు మాత్రమే చేసింది. పంజాబ్ కింగ్స్ బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్, యుజ్వేంద్ర చాహల్, మార్కో జాన్సెన్ కీలక వికెట్లు తీసి ఆర్‌సీబిని కష్టాల్లోకి నెట్టారు. లక్ష్యఛేధనలో పంజాబ్ కింగ్స్ జట్టు 12.1 ఓవర్లలోనే విజయాన్ని సాధించింది. నెహాల్ వాధేరా 19 బంతుల్లో 33 పరుగులతో చమకగా ఆడాడు.

# టీమిండియాలో చోటు దక్కని ప్లేయర్?

క్రికెట్ అంటే ప్రతిరోజూ ఏవో రికార్డులు నమోదవుతూనే ఉంటాయి. కొన్ని రికార్డులు బద్దలవుతుంటాయి. ఈ జెంటిల్‌మెన్ గేమ్‌లో ఆటగాళ్ళు తమ బలమైన ప్రదర్శనతో తమ జట్లకు విజయాలు అందిస్తూ, తమ ఖాతాలో పలు రికార్డులు లిఖించుకుంటారు. వీటిలో కొన్ని ఇప్పటికీ అసాధ్యంగానే ఉన్నాయి. అయితే, కొందరు ప్లేయర్లు కూడా తమ ప్రాణాలను పణంగా పెట్టి మైదానంలో సత్తా చాటుతుంటారు. వీరిలో కొందరు మాత్రమే వెలుగులోకి వస్తుంటారు. ఇప్పుడు చెప్పబోయే క్రికెటర్ కూడా అసాధారణ ప్లేయర్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. క్రిస్ గేల్, ఏబీ డివిలియర్స్, విరాట్ కోహ్లీ, వివ్ రిచర్డ్స్ వంటి దిగ్గజ బ్యాట్స్ మెన్స్ కూడా ఊహించలేని ఘనతను సాధించిన ఈ భారత క్రికెటర్.. కెరీర్‌లో మాత్రం విఫలమయ్యాడు. 20 ఓవర్ల క్రికెట్‌లో సెంచరీ చేయడం ఏ బ్యాట్స్‌మెన్‌కైనా గొప్ప విషయం. ఈ ఫార్మాట్‌లో ఒక ఆటగాడి బ్యాట్ నుంచి వందకు పైగా పరుగులు రావడం చాలా అరుదు. అంతర్జాతీయ టీ20ల్లో కూడా సెంచరీలు చేసిన ఆటగాళ్ల సంఖ్య చాలా తక్కువగానే కనిపిస్తుంది. అందుకే ఈ ఫార్మాట్లో డబుల్, ట్రిపుల్ సెంచరీ గురించి ఆలోచించడం కూడా ఓ జోక్‌లా అనిపిస్తుంది. కానీ, భారత్ నుంచి వచ్చిన ఈ కుడిచేతి వాటం బ్యాటర్ అసాధ్యమైన దానిని సాధించి ఔరా అనిపించాడు. ఫ్రెండ్స్ ఎలెవన్‌తో జరిగిన మ్యాచ్ లో మోహిత్ అహ్లావత్ 72 బంతుల్లో 300 పరుగులు సాధించాడు. దీని



కారణంగా మావి ఎలెవన్ 20 ఓవర్లలో 416 పరుగులు చేయగలిగింది. దీనికి సమాధానంగా, ఫ్రెండ్స్ స్కోరు బోర్డులో 200 పరుగులు నమోదు చేసింది. దీంతో 216 పరుగుల తేడాతో మ్యాచ్‌ను కోల్పోయింది. మోహిత్ అహ్లావత్ దేశీయ క్రికెట్ కెరీర్ గురించి మాట్లాడితే, అతను ప్రస్తుతం సర్వీసెస్ జట్టు తరపున ఆడుతున్నాడు. కానీ, దీనికి ముందు అతను ఢిల్లీ జట్టులో ఒక భాగంగా ఉన్నాడు. అతను 14 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌ల్లో 386 పరుగులు చేశాడు. అయితే, 31 లిస్ట్ ఏ మ్యాచ్‌ల్లో 836 పరుగులు చేశాడు. అలాగే, 22 టీ20 మ్యాచ్‌ల్లో 492 పరుగులు చేశాడు.

# ఆఫ్ఘనిస్థాన్‌లో భూకంపం

ఈ మధ్యాహ్నం ఆఫ్ఘనిస్థాన్‌లో సంభవించిన భూకంపం ప్రభావం ఉత్తర భారతదేశంపైనా పడింది. ఢిల్లీ-ఎన్‌సీఆర్, జమ్మూకశ్మీర్ సహా పలు ప్రాంతాల్లో భూమి కంపించడంతో ప్రజలు స్వల్ప భయాందోళనలకు గురయ్యారు. అయితే, భారత్‌లో ఎక్కడా ఆస్తి లేదా ప్రాణ నష్టం జరిగినట్లు తక్షణ సమాచారం లేదు. ఇదే సమయంలో పాకిస్థాన్‌లోనూ భూమి కంపించింది. భారత జాతీయ భూకంప అధ్యయన కేంద్రం వెల్లడించిన వివరాల ప్రకారం, శనివారం మధ్యాహ్నం 12:17 గంటలకు (భారత కాలమానం ప్రకారం) ఆఫ్ఘనిస్థాన్‌లో భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 5.8గా నమోదైంది. ఈ భూకంపం కారణంగా ఉత్తర భారతదేశంలోని ఢిల్లీ-ఎన్‌సీఆర్, జమ్మూకశ్మీర్ వంటి ప్రాంతాల్లో భూమి కొద్దిసేపు కంపించింది. శ్రీనగర్‌లోని ఒక కార్యాలయంలో పనిచేస్తున్న వ్యక్తి మాట్లాడుతూ, "నేను కూర్చున్న కుర్చీ కదలడంతో భూమి కంపించినట్లు గ్రహించాను" అని తెలిపారు. ప్రకంపనలతో కొద్దిసేపు



ఆందోళన నెలకొన్నప్పటికీ, భారత్‌లో ఇప్పటివరకు ఎలాంటి నష్టం జరిగినట్లు వార్తలు రాలేదని, పరిస్థితిని అధికారులు పర్యవేక్షిస్తున్నారని తెలిసింది. కాగా, పాకిస్థాన్‌లో కూడా భూ ప్రకంపనలు సంభవించాయి. స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 11:47 గంటలకు 5.9 తీవ్రతతో భూకంపం వచ్చినట్లు పాకిస్థాన్ నేషనల్ సీస్మిక్ మానిటరింగ్ సెంటర్ పేర్కొంది. దీని భూకంప కేంద్రం ఆఫ్ఘనిస్థాన్-తజికిస్థాన్ సరిహద్దు ప్రాంతంలో, భూమికి 94 కిలోమీటర్ల లోతున ఉన్నట్లు గుర్తించారు. పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్, లాహోర్, రావల్పిండి, పెషావర్ నగరాలతో పాటు ఖైబర్ పఖ్తూన్‌ఖ్వా రాష్ట్రంలోని లోయర్ దిర్, బజౌర్, మలకంద్, నౌషెరా, దిర్ బాల, షబ్కదర్, మొహమండ్ వంటి పలు ప్రాంతాల్లో భూమి తీవ్రంగా కంపించింది. దీంతో ప్రజలు భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. అయితే, పాకిస్థాన్‌లో కూడా ఇప్పటివరకు ఎలాంటి ఆస్తి లేదా ప్రాణ నష్టం జరిగినట్లు సమాచారం లేదు. పాక్ లోని ఈ ప్రాంతంలో వారం రోజుల వ్యవధిలో భూకంపం రావడం ఇది రెండోసారి. గత శనివారం కూడా పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌తో పాటు ఖైబర్ పఖ్తూన్‌ఖ్వా, పంజాబ్ ప్రావిన్స్‌లలోని కొన్ని ప్రాంతాల్లో 5.5 తీవ్రతతో భూకంపం సంభవించిన విషయం తెలిసిందే. పాకిస్థాన్ భూకంపాల ముప్పు ఎక్కువగా ఉన్న ప్రాంతం కాగా, 2005లో సంభవించిన భారీ భూకంపం 74,000 మందికి పైగా ప్రాణాలను బలితీసుకుంది.

# రెండు దశాబ్దాల తర్వాత 'బంధం' కలుస్తోంది!


ఎన్నో ఏళ్లుగా 'రాజకీయ కత్తులు' దూసుకుంటూనే ఉన్నారు.. ఎత్తులకు పై ఎత్తులు వేసుకుంటూనే ఉన్నారు. వీరి వైరం సుమారు రెండు దశాబ్దాల నాటిది. ఒకప్పుడు కలుసున్న బంధం.. చాలా ఏళ్ల పాటు దూరంగానే ఉంటూ వచ్చింది. అది రాజకీయ వైరం కావడంతో ప్రజల్నే నమ్ముకుని పోరాటం సాగించారు. వారిలో ఒకరు ఉద్ధవ్ ఠాక్రే అయితే.. ఇంకొకరు రాజ్ ఠాక్రే. వరుసకు సోదర బంధం వారిది. కానీ శివసేన వ్యవస్థాపకుడు బాలాసాహెబ్ ఠాక్రే జీవించి ఉన్న కాలంలోనే రాజ్ ఠాక్రే బయటకు వచ్చేశారు. శివసేనలో విభేదాల కారణంగా రాజ్ ఠాక్రే అక్కడ ఇమడలేక బయటకు వచ్చేశారు. ఎమ్మెన్నెస్ అంటూ పార్టీ స్థాపించి తన ఉనికిని మహారాష్ట్రలో చాటుకునే యత్నం చేశారు. కానీ ఆయన ఆశించిన ఫలితాలు ఏమీ చూడలేకపోయారు. చివరకు ఉద్ధవ్ ఠాక్రేతో కలిసేందుకు సిద్ధమయ్యారు రాజ్ ఠాక్రే.

**శివసేనతో కలుస్తా..**

ప్రస్తుతం మహారాష్ట్రలో సైతం హిందీ భాషా యుద్ధం నడుస్తోంది. తమకు థర్డ్ లాంగ్వేజ్ గా హిందీని తప్పనిసరి చేయాలని కేంద్రం చూస్తోంది. కేంద్ర ప్రభుత్వపు త్రి భాషా విధానంలో భాగంగా హిందీ థర్డ్ లాంగ్వేజ్ అంశాన్ని పలు రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నాయి. అయితే మహారాష్ట్రలో బీజేపీ ప్రభుత్వమే కాబట్టి ఇక్కడ పెద్దగా అభ్యంతరాలు ఉండకపోవచ్చు. కానీ ఉద్ధవ్ ఠాక్రే శివసేన(యూబీటీ)తో పాటు రాజ్ ఠాక్రే నేతృత్వంలోని ఎమ్మెన్నెస్ కూడా దీన్ని వ్యతిరేకిస్తోంది. అందుకే తాము ఒక్కటిగా పోరాడాలని నిర్ణయించుకున్నట్లు రాజ్ ఠాక్రే తెలిపారు. ఫిల్మ్ మేకర్ మహేష్ మంజ్రేకర్ నిర్వహించిన పాడ్ కాస్ట్ లో మహారాష్ట్ర నవనిర్మాణ్ సేన అధినేత రాజ్ ఠాక్రే మాట్లాడుతూ.. తమ మధ్య ఉన్న విభేదాల్ని పక్కన పెట్టి రాష్ట్రం కోసం ఒక్కటవ్వాలని ఉందని పేర్కొన్నారు. శివసేనతో కలిసి పోరాటం చేయటానికి నిశ్చయించుకున్నానని, అది కూడా వారికి ఇష్టమైతేనే అంటూ రాజ్ ఠాక్రే పేర్కొన్నారు. ఇక్కడ మరాఠీల కమ్యూనిటీని రక్షించడంతో పాటు మరాఠీ భాషను కాపాడుకోవడం ముఖ్యమన్నారాయన.

**మరి ఉద్ధవ్ ఏమన్నారంటే..**





తనతో రాజ్ ఠాక్రే కలుస్తానంటే ఏమీ ఇబ్బంది లేదన్నారు. తమ మధ్య భేదాభిప్రాయల కారణంగా ఎవరికి వారు అన్నట్లు ఉంటున్నామని, రాజ్ వస్తానంటే తనకు అభ్యంతరం ఏమీ లేదన్నారు. కాకపోతే మరాఠీ కమ్యూనిటీని వ్యతిరేకించే శక్తులను వెంటబెట్టుకు రావద్దని తన కండిషన్ అంటూ ఉద్ధవ్ పేర్కొన్నారు. ' మన శత్రువర్గాన్ని ఇంటికి ఆహ్వానించి.. వారికి భోజన తాంబూలం ఇచ్చే సాంప?ద్రాయాన్ని రాజ్ ఠాక్రే వదిలేతేనే తనతో కలవచ్చన్నారు. ఇక్కడ ఇద్దరికీ రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని ఉద్ధవ్ ఠాక్రే వ్యాఖ్యానించారు. 2024 లోక్ సభ ఎన్నికల సమయంలో ఎమ్మెన్నెస్.. ఎన్డీఏకు దగ్గరై వారికి మద్దతిచ్చింది. ఇప్పుడు ఎన్డీఏ ప్రభుత్వ వైఖరిపై అసహనంతో ఉన్న రాజ్ ఠాక్రే.. శివసేన(యూబీటీ) తో కలవడానికి సిద్ధం కావడం మహారాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తిని రేపుతోంది.

**20 ఏళ్ల కిందటే.. బయటకు**

దాదాపు 19 ఏళ్ల కిందట బాలాసాహెబ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన నుంచి బయటకువచ్చిన రాజ్ ఠాక్రే 2006 మార్చి తొమ్మిదో తేదీన ఎమ్మెన్నెస్ పార్టీని స్థాపించారు. ఆ తరువాత 2009లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మొదటిసారి తమ పార్టీ తరఫున అభ్యర్థులను బరిలోకి దింపారు. వీరిలో ఏకంగా 13 మంది ఎమ్మెల్యేలను గెలిపించుకుని ప్రశంసలు అందుకున్నారు. ఆ సమయంలో ఎమ్మెన్నెస్‌కు 5.71 శాతం ఓట్లు పోలయ్యాయి. కానీ తరచూ పరాయిప్రాంతం వారిని ముఖ్యంగా ఉత్తరభారతీయులను లక్ష్యంగా చేసుకుని పదేపదే విమర్శించడంతో పార్టీ ప్రాబల్యం క్రమేపీ తగ్గుతూ వచ్చింది. 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్కరంటే ఒక్కరే గెలవగా మొత్తంమీద 3.15 శాతం ఓట్లు పోలయ్యాయి. ఆ తరువాత 2019లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఇదే పరిస్థితి పునరావృతమైంది. కేవలం 2.25 శాతం ఓట్లు పోలైనప్పటికీ కల్యాణ్ నియోజక వర్గం నుంచి రాజు పాటిల్ ఒక్కరే గెలిచారు. అక్కడ నుంచి ఎమ్మెన్నెస్ గ్రాఫ్ క్రమేపీ తగ్గుతూ వచ్చింది. ప్రస్తుతం తన పార్టీ ఉనికే ప్రమాదంలో పడిన సమయంలో ఎమ్మెన్నెస్ చీఫ్ రాజ్ ఠాక్రే.. ఉద్ధవ్ ను కలవడానికి సిద్ధమైనట్లు పలువురు విశ్లేషిస్తున్నారు.

# కేంద్రంలో ఏం జరుగుతోంది?

**న్యూఢిల్లీ :** ఢిల్లీ రాజకీయాలు అసక్తి రేకెత్తిస్తున్నాయి. అతి త్వరలోనే కేంద్రంలో కీలక పరిణామాల ఉండబోతున్నాయనే సంకేతాలు కనిపిస్తున్నాయి. చట్టాల ఆమోదం విషయంలో రాష్ట్రపతికి సుప్రీంకోర్టు కాల పరిమితి విధించిన అంశంతో పాటు కేంద్ర కేబినెట్ పునర్ వ్యవస్థీకరణ, బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన, భారతీయ జనతా పార్టీకి కొత్త అధ్యక్షుడి ఎన్నిక, పార్టీలో సంస్థాగత మార్పులు సహా పలు కీలక అంశాలపై బీజేపీ ప్రత్యేక దృష్టి పెట్టినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.తోడు కేబినెట్ భేటీ జరగకపోవడం, ప్రధానిని రాష్ట్రపతిని కలవడం, బీజేపీ, కేంద్ర ప్రభుత్వ ముఖ్యుల వరుస సమావేశాల నేపథ్యంలో ఏదో జరగబోతుంది అంటూ రాజకీయంగా పెద్ద ఎత్తున ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఊహాగానాలకు మరింత ఊతమిచ్చేలా కేబినెట్ జరగకపోగా వచ్చేవారం కూడా కేంద్ర కేబినెట్ భేటీ సమావేశం జరగడం లేదని తెలుస్తోంది. కేంద్రంలోని బీజేపీ అగ్ర నేతలు ప్రధానమంత్రి నురంద మోడీ, అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా, బిఎల్ సంతోష్ ఉమ్మడిగా విడివిడిగా సమావేశాలు నిర్వహిస్తున్నారు.రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు ప్రధాని మోదీ. ప్రస్తుతం బీజేపీ జాతీయ అధ్యక్షుడు ఎన్నిక, సంస్థాగతంగా పార్టీలో మార్పులపై దృష్టి సారించిన అధిష్టానం కేబినెట్ పునర్వ్యవస్థీకరణపై కూడా ఆలోచన చేస్తున్నట్లు పార్టీలో చర్చ జరుగుతుంది. కేబినెట్, పార్టీ వ్యవస్థాగత పునర్ వ్యవస్థీకరణలో భాగంగా కొందరు యువ నేతలకు కీలక బాధ్యతలు అప్పజెప్పవచ్చంటూ బీజేపీ వర్గాల్లో చర్చలు జరుగుతున్నాయి. రానున్న బీహార్, పశ్చుమ బెంగాల్, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ఆయా రాష్ట్రాల నేతలకు కేంద్ర కేబినెట్‌లో చోటు కల్పించే అవకాశం వుందని భావిస్తున్నారు. ఇంతకాలం తమిళనాడు బీజేపీ అధ్యక్షుడిగా పనిచేసిన అన్నామలైను కేంద్ర కేబినెట్‌లోకి తీసుకుంటారని ఇప్పటికే విస్తృతంగా ప్రచారం జరుగుతుంది.బీజేపీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా వచ్చే వారం నూతన బీజేపీ జాతీయ అధ్యక్ష ప్రకటన ఉండే అవకాశం ఉంది. ఇప్పటివరకు 14 రాష్ట్రాలకు బీజేపీ రాష్ట్రశాఖ అధ్యక్షుల ప్రకటన పూర్తయింది. జాతీయ అధ్యక్షుడి ఎంపికకు ముందే కనీసం మరో ఐదు లేదా ఆరు రాష్ట్రాల అధ్యక్షులను ప్రకటించే అవకాశం ఉంది. పార్టీ అధ్యక్షులను నియమించాల్సిన రాష్ట్రాల్లో మధ్య ప్రదేశ్, గుజరాత్, ఉత్తర ప్రదేశ్, కర్నాటక, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర, హర్యానా, ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణా సహా పలు రాష్ట్రాలున్నాయి. పార్టీ బలోపేతంలో భాగంగా బీజేప జాతీయ ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులుగా యువ నాయకత్వాన్ని ప్రోత్సహించే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తోంది.మరోవైపు పశ్చిమ బెంగాల్ ముర్షిదాబాద్ లో హింస కారణంగా రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన దిశగా కేంద్రం అడుగులు అవకాశం అంటూ పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతుంది..దీనితో పాటు రాష్ట్రాల అసెంబ్లీలు ఆమోదించి, పంపించిన బిల్లులు విషయంలో గవర్నర్లు, రాష్ట్రపతి ఆమోదం తెలిపే విషయంలో ఇటీవల సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో తదుపరి ఏ విధంగా ముందుకు వెళ్లాలన్న దానిపైనా కేంద్ర ప్రభుత్వ, బీజేపీ ముఖ్యులు చర్చిస్తున్నట్లు సమాచారం.!

# త్వరలో భారత్‌కు ఎలాన్ మస్క్..

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వంలో కీలక డోజ్ శాఖ అధిపతిగా వ్యవహరిస్తున్న టెక్ టైకూన్, టెస్లా బాస్ ఎలాన్ మస్క్ భారత పర్యటనకు రాబోతున్నారు. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా ఎక్స్ వేదికగా ప్రకటించారు. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం ఎలాన్ మస్క్‌తో ఫోన్‌లో మాట్లాడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇవాళ టెస్లా బాస్ నుంచి ఈ ప్రకటన రావడం విశేషం. 'ప్రధాని మోదీతో మాట్లాడటం గౌరవంగా ఉంది. ఈ ఏడాది చివర్లో భారతదేశాన్ని సందర్శించడానికి నేను ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను' అంటూ ఎక్స్‌లో రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్‌గా మారింది.



## కూతురి మామతో మహిళ పరార్

**లక్నో :** అలీగఢ్‌కు చెందిన మహిళ తన కూతురికి కాబోయే భర్తతో పరారైన ఘటన మరవకముందే, ఉత్తరప్రదేశ్‌లోని బదాయూలో దీనిని తలదన్నే ఘటన వెలుగులోకి వచ్చింది. మమత అనే 43 ఏళ్ల మహిళ తన కూతురి మామ శైలేంద్ర(46) అలియాస్ బిల్లుతో పరారైంది. వివరాల ప్రకారం.. మమత భర్త సునీల్ కుమార్ ట్రక్ డ్రైవర్‌గా పనిచేస్తూ నెలలో ఒకటి రెండుసార్లు మాత్రమే ఇంటికి వస్తుండేవాడు. ఈ మధ్యకాలంలో సునీల్ ఇంట్లో లేని సమయంలో మమత తరచుగా శైలేంద్రను ఇంటికి పిలిపించుకునేదని, అతడితో సంబంధం కొనసాగించిందని కుటుంబ సభ్యులు తెలిపారు. మూడు రోజులకోసారి శైలేంద్ర తమ ఇంటికి వచ్చేవాడని, దీంతో తాము రూమును మార్చుకోవాల్సి వచ్చేదని మమత కుమారుడు ఆవేదన వ్యక్తం చేశాడు. ఇప్పుడు వాళ్లిద్దరూ కలిసి టెంపోలో పారిపోయారని తెలిపాడు.తాను కుటుంబ పోషణ కోసం బయటే ఎక్కువ గడపాల్సి వచ్చేదని, క్రమం తప్పకుండా భార్య మమతకు డబ్బులు పంపుతుండేవాడినని, అయితే ఆమె మాత్రం శైలేంద్రతో అక్రమ సంబంధం పెట్టుకుందని ఆరోపించాడు. డబ్బు, బంగారంతో తీసుకొని అతనితో వెళ్లిపోయిందని వాపోయాడు. మహిళ పొరుగింటివారు కూడా సునీల్ ఎక్కువగా ఇంటికి వచ్చేవాడు కాదని, ఈ క్రమంలో శైలేంద్ర తరచూ మమత ఇంటికి వచ్చి వెళ్తూ ఉండేవాడని, బంధువు కావడంతో ఎవరూ అనుమానించలేదని తెలిపారు. ఈ ఘటనపై సునీల్ కుమార్ పోలీసులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కాగా, 43 ఏళ్ల మమతకు నలుగురు పిల్లలు ఉన్నారు. వారిలో ఒకమ్మాయికి 2022లో వివాహమైంది. ఈ క్రమంలో కుమార్తె మామ శైలేంద్రతో సంబంధం పెంచుకున్న మమత అతడితో వివాహేతర సంబంధం పెట్టుకుంది. ఇద్దరూ ఒకరిని విడిచి ఒకరు ఉండలేని స్థితికి చేరుకోవడంతో పరారైనట్టు తెలుస్తోంది.

## పుష్ప స్టెప్స్ వేసిన అరవింద్ కేజ్రీవాల్

**న్యూఢిల్లీ :** ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఇంట పెళ్లి సందడి నెలకొంది. ఆయన కుమార్తె హర్షితా కేజ్రీవాల్ వివాహం సంభవ్ జైన్‌తో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్, ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోదియా, ఆప్ సీనియర్ నేతలు, సన్నిహితులు హాజరయ్యారు. ఈ వేడుక సందర్భంగా పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ బాంగ్రా నృత్యంతో అలరించగా, కేజ్రీవాల్ తన భార్య సునీతాతో కలిసి 'పుష్ప 2' పాటకు స్టెప్పులు వేశారు. 'పుష్ప 2' పాటకు కేజ్రీవాల్ స్టెప్పులు వేసిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.అయితే ఢిల్లీలోని ఓ హోటల్‌లో హర్షిత-సంభవ్ వివాహ వేడుక జరిగింది. ఈ సందర్భంగా ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ తన సతీమణి సునీతతో కలిసి డ్యాన్స్ చేశారు. హీరో అల్లు అర్జున్-రష్మిక మందన నటించిన బ్లాక్‌బాస్టర్ మూవీ 'పుష్ప-2'సినిమాలోని 'సూసేకీ'అనే హిందీ వెర్షన్ పాటకు కేజ్రీవాల్ దంపతులు స్టెప్పులు వేశారు. వీరే కాకుండా ఈ వేడుకలో పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ కూడా డ్యాన్స్‌లు చేశారు. వీరిద్దరి డన్యాన్స్‌లకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి.

## ఇటలీ ప్రభుత్వం కీలక నిర్ణయం



**ఇటలీ :** ఇటలీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలోనే తొలిసారి జైల్లో ఖైదీలకు 'ఏకాంత గదుల'ను అందుబాటులోకి తెచ్చింది. ములాఖత్ సమయంలో తమ భాగస్వాములతో ఖైదీలు ఈ గదుల్లో ఏకాంతంగా గడపొచ్చు. ఖైదీలు తమ భాగస్వాములను ప్రైవేటుగా కలుసుకునే హక్కు ఉందని అక్కడి న్యాయస్థానం ఇచ్చిన తీర్పు నేపథ్యంలో ప్రభుత్వం ఈ వెసులుబాటు కల్పించింది. ఉత్తర ఇటలీలోని అస్టి కారాగారంలో ఉన్న ఓ ఖైదీ తాను మానసికంగా ఎంతో కుంగిపోయి ఉన్నానని, తన భార్యతో శారీరకంగా కలిసేందుకు అనుమతించాలంటూ కోర్టులో పిటిషన్ వేశాడు. అయితే అతని పిటిషన్ తిరస్కరణకు గురైంది. దీంతో అతను ఆ దేశ సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాడు. అక్కడ అతనికి అనుకూలంగా తీర్పు వచ్చింది. ఖైదీలు తమ భాగస్వాములను ప్రైవేటుగా కలుసుకునే హక్కు ఉందని న్యాయస్థానం తీర్పు చెప్పింది. వాటిని అడ్డుకోవాలని చూడొద్దని జైళ్ల శాఖను ఆదేశించింది. యూరోపియన్ దేశాల్లో చాలా వరకూ ఖైదీల కోసం ఏకాంత గదులు ఇప్పటికే అందుబాటులో ఉన్నాయని ఈ సందర్భంగా కోర్టు పేర్కొంది.కోర్టు తీర్పుతో ఆ దేశ న్యాయ మంత్రిత్వ శాఖ గత వారం కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. ఖైదీలను తమ భాగస్వాములతో ఏకాంతంగా గడిపేందుకు అనుమతించాలని పేర్కొంది. అంతేకాదు, సదరు గదిలో మంచం, టాయిలెట్ వంటి సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొంది. ఖైదీలు తమ భాగస్వాములతో ఏకాంతంగా గడిపేందుకు రెండు గంటలు సమయం ఇవ్వాలని పేర్కొంది.ఇటలీ వ్యాప్తంగా జైళ్లలో 62 వేల కంటే ఎక్కువ మంది ఖైదీలు ఉన్నారు. ఇది జైళ్ల సామర్థ్యం కంటే 21 శాతం ఎక్కువ. అంతేకాదు తరచూ ఖైదీలు బలవన్మరణాలకు పాల్పడుతున్న ఘటనలు ఇటీవలే పెరిగిపోయాయి. అందుకు మానసిక ఒత్తిడే కారణంగా తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఖైదీల మానసిక పరిస్థితిని అర్థం చేసుకున్న కోర్టు తాజాగా తీర్పు వెలువరించింది. కోర్టు తీర్పుతో శుక్రవారం నుంచి ఖైదీల కోసం మొట్టమొదటి 'సెక్స్ రూమ్' ప్రారంభమైంది. సెంట్రల్ ఉంబ్రియా ప్రాంతంలోని జైలులో ఓ ఖైదీని అధికారులుఏ 'సెక్స్ రూమ్'కు అనుమతించారు. కాగా, ఫ్రాన్స్, జర్మనీ, స్పెయిన్, నెదర్లాండ్స్, స్వీడన్ లాంటి యూరప్ దేశాల్లో ఖైదీల కోసం జైల్లలో ఈ తరహా ఏర్పాట్లు ఎప్పటి నుంచో ఉన్నాయి.

## మే 2న కేదార్‌నాథ్, మే 4న బద్రీనాథ్ ఆలయాలు ఓపెన్



జ్యోతిర్లింగ క్షేత్రమైన కేదార్‌నాథ్ ఆలయాన్ని మే2వ తేదీన ఓపెన్ చేయనున్నారు. ఈ విషయాన్ని బద్రీనాథ్ - కేదార్‌నాథ్ ఆలయ కమిటీ వెల్లడించింది. చార్‌ధామ్ యాత్ర లో భాగంగా కేదార్‌నాథ్ ఆలయ ద్వారాలను మే 2 ఉదయం తెరవనున్నట్లు వెల్లడించారు. ఇక బద్రీనాథ్ ఆలయాన్ని మే 4 నుంచి భక్తుల కోసం తెరవనున్నట్లు వెల్లడించారు. పరమేశ్వరుడి పవిత్ర ఆలయాలైన 12 జ్యోతిర్లింగాల్లో కేదార్‌నాథ్, బద్రీనాథ్ ఆలయాలు కూడా ఉన్నాయి. చార్‌ధామ్ యాత్రలో ఈ దేవాలయాలు సందర్శన భాగంగా ఉంటాయి. ఏటా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి లక్షల మంది భక్తులు కేదార్‌నాథ్, బద్రీనాథ్ ఆలయాలను సందర్శించి పరమేశ్వరుడ్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తుంటారు. అయితే ఏటా శీతాకాలం ప్రారంభం కాగానే ఈ ఆలయాలను మూసివేస్తారు. ఆ సమయంలో ఆలయాలు మొత్తం మంచుతో కప్పుకుపోయి ఉంటాయి. తిరిగి వేసవిలో ఈ ఆలయాల తలుపులు తెరుస్తారు. ఇక చార్‌ధామ్ యాత్ర ఈ నెల 30 నుంచి ప్రారంభమవుతుంది. భక్తులు యమునోత్రి, గంగోత్రి, కేదార్‌నాథ్, బద్రీనాథ్‌లను సందర్శిస్తారు. ఈ యాత్ర నేపథ్యంలో గంగోత్రి, యమునోత్రి ఆలయాలను ఈ నెల 30 నుంచి తెరవనున్నారు.

# చక్కని ఆరోగ్యం

## ప్రతిరోజు మీరు టీ ఎన్ని సార్లు తాగుతున్నారు?

ఒత్తిడిగా అనిపించినప్పుడు ఓ కప్పు టీ తాగితే ఉపశమనం పొందుతారు. అలాగే తలనొప్పిగా ఉన్న సమయంలో కూడా టీ చక్కగా పనిచేస్తుంది. క్యాన్సర్ కారకాలను నిర్వీర్యం చేయడంతోపాటు రక్తం గడ్డ కట్టకుండా కాపాడుతుంది. టీలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్స్, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. రోగనిరోధక శక్తిని పటిష్టం చేసి బ్యాక్టీరియా, వైరస్‌ల నుంచి కాపాడటంతోపాటు, జీర్ణాశయ వ్యవస్థను మెరుగుపరుస్తుంది. గుండె వ్యాధులు, క్యాన్సర్ వంటి వ్యాధులను నిరోధించడంతోపాటు పాడైన జీవకణాలను ఉత్తేజపరుస్తుంది. చాలా మంది టీ తాగడం వల్ల రిఫ్రెష్‌మెంట్‌గా ఉంటుందని, అందుకే తాగుతామని చెబుతుంటారు. కానీ టీ మంచి రెఫ్రెష్‌మెంట్ మాత్రమే కాదు ప్రతిరోజు టీ తీసుకోవడం వల్ల ఆరోగ్యం మెరుగుపడుతుందని ఎన్నో పరిశోధనలు కూడా నిరూపించాయి. క్రమం తప్పకుండా తాగితే అనారోగ్యాలు రావు. క్రమం తప్పకుండా టీ తాగేవారు గుండె సంబంధ వ్యాధుల బారిన పడటం, ఏదైనా కారణం వల్ల అకస్మాత్తుగా మరణించే



అవకాశం తక్కువని శాస్త్రవేత్తలు కనుగొన్నారు. ముఖ్యంగా స్ట్రోక్ వచ్చే ప్రమాదం తక్కువని చెబుతున్నారు. ముఖ్యంగా టీ క్రమంగా తాగేవారు అనారోగ్యాల బారిన పడే అవకాశం తక్కువని , టీని కనీసం వారానికి మూడుసార్లైనా ఆస్వాదించేవారు టీ వల్ల వచ్చే ప్రయోజనాలు పొందుతారు. బ్లాక్ టీ తో పోలిస్తే గ్రీన్ టీ బలమైన ప్రభావాన్ని చూపుతుందని చెపుతున్నారు. 50 సంవత్సరాల వయసున్న వ్యక్తి తరచూ టీ తాగడం వల్ల గుండె జబ్బు రాదని, ఎప్పుడూ టీ తాగని వారికంటే ఒక సంవత్సరం ఎక్కువ కాలం వీరే జీవిస్తారని అధ్యయనాలు తెలిపాయి. క్రమం తప్పకుండా టీ తాగేవారు ఆరోగ్యాన్ని ప్రోత్సహించే జీవనశైలిని అవలంభిస్తున్నారని ఇటలీలోని పెరుజియా యూనివర్శిటీలో పరిశోధకురాలు వెనెస్సా బియాంకోనీ తెలిపారు. రక్తపోటును తగ్గించే సామర్థ్యం ఉంది. కొన్ని మూలికా టీలు జీర్ణవ్యవస్థకు సహా ఔషధ విలువలకు ప్రసిద్ధి అని, ఇవి అన్నిప్రాంతాల్లో దొరకవని పరిశోధకులు చెబుతున్నారు.

## తక్షణమే రోగనిరోధకశక్తిని పెంచుకోండి!!

కరోనా మహమ్మారి నుంచి రక్షించుకోవాలంటే రోగనిరోధకశక్తిని పెంచుకోవడం ఒక్కటే మార్గం. ప్రతిరోజు ఏయే పదార్థాలు తీసుకుంటే ఏయే ప్రయోజనాలు అందుతాయో పరిశీలిద్దాం!

వెల్లుల్లి : కూరల్లో, పచ్చళ్లలో వచ్చే వెల్లుల్లి రెబ్బలను చాలామంది తినరు. ఇలా చేస్తే ఆరోగ్యాన్ని వదిలేసినట్లే. వెల్లుల్లి యాంటీ ఆక్సిడెంట్లను కలిగి ఉంటుంది. జీర్ణాశయంలో ఏర్పడే పుండ్లు, క్యాన్సర్‌కు కారణమయ్యే కణాలను సమర్థవంతంగా ఎదుర్కొంటుంది.

బాదం : ఇది వ్యాధినిరోధక శక్తి తగ్గకుండా కాపాడుతుంది. బాదంలో బి విటమిన్లు ఒత్తిడి, ఆందోళన వంటి ప్రభావాల నుంచి బయటపడడానికి సహాయపడతాయి. బాదంలో విటమిన్ ఇ సమృద్ధిగా లభిస్తుంది.స్వీట్ పొటాటో : చిలకడదుంప, గెనిసి గడ్డ, రత్నపురి గడ్డగా పిలిచే దీంట్లో బీటా కెరోటిన్లు ఉంటాయి. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్స్ కణాల నుంచి ఎదురయ్యే అనర్థాలను తొలగిస్తాయి. వృద్ధాప్య ఛాయలను తగ్గించే విటమిన్ 'ఎ' దండిగా ఉంటుంది.

పెరుగు : రోజూ కప్పు పెరుగు తింటే తరచూ జలుబు బారినపడే అవకాశాలు తగ్గుతాయి. జబ్బులతో పోరాడేందుకు రోగనిరోధకశక్తిని ప్రేరేపిస్తుందని తాజా అధ్యయనాల్లో వెల్లడైంది. ఇందులో విటమిన్ డి ఉంటుంది. ఇది జలుబు, ఫ్లూ వంటి సమస్యను



నివారిస్తుంది.పాలకూర : ఇందులో ఫొలేట్ దండిగా ఉంటుంది. పాలకూరలో పీచు పదార్థం సమృద్ధిగా లభిస్తుంది. అంతేకాకుండా విటమిన్ సి వంటి యాంటీ ఆక్సిడెంట్స్ లభిస్తాయి. ఇది శరీరంలో కొత్త కణాల ఉత్పత్తిలో పాలుపంచుకుంటుంది. పుచ్చకాయ : నోరూరించే పుచ్చకాయలో గ్లూటాథియోన్ అనే శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా లభిస్తాయి. ఇది శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచి ఇన్‌ఫెక్షన్లు, జబ్బుల బారిన పడకుండా కాపాడుతుంది.మాంసాహారం : స్కిన్ చికెన్, చేపలు, గుడ్డులో తెల్లసొన వంటి వాటిలో ప్రొటీన్ ఎక్కువగా ఉంటుంది. వీటిని ఎక్కువగా తీసుకుంటే మంచిది. ఇవే కాకుండా సిట్రస్ జాతి పండ్లు నిమ్మకాయ, ఆరెంజ్, కాలీఫ్లవర్, క్యారెట్, పుట్టగొడుగులు, ఓట్స్, ఉల్లిగడ్డలు, పసుపు వంటి ఆహార పదార్థాలూ మన శరీరంలో రోగ నిరోధకశక్తిని పెంచడానికి సహాయపడతాయి.

## ఈ లక్షణాలు కనుక మీలో కనిపిస్తే ప్రెగ్నెన్సీ కన్ఫామ్ అయినట్లేనట..

ఎంతో మంది ఆడవాళ్లు పెళ్లయిన తర్వాత ఎక్కువగా ఆలోచించేది.. అమ్మ అని ఎప్పుడు పిలిపించుకుంటామా అని.. అమ్మ అవడం అనేది ఒక అద్భుతం.. అయితే మహిళల్లో గర్భం దాల్చేటప్పుడు చాలా మందికి ప్రెగ్నెన్సీలో కొన్ని లక్షణాలు కనిపిస్తాయట. వీటిని చూసే ప్రెగ్నెన్సీ అని కన్ఫర్మ్ చేసుకోవచ్చు అంటున్నారు నిపుణులు.. అయితే ఆ లక్షణాలు ఏమిటి.. అనేది ఇప్పుడు తెలుసుకుందాం.. సాధారణంగా ప్రతి నెల ఖచ్చితంగా రావాల్సిన పీరియడ్ మిస్ అవ్వగానే డౌట్ వస్తుంది. మార్నింగ్ కూడా సిక్నెస్ మొదలవగానే కన్ఫర్మ్ అవుతుంది. వీటిని ఫస్ట్ సైన్స్ ఆఫ్ ప్రెగ్నెన్సీ అని అంటారు. ఇక ఇవే కాకుండా ఇంకా కొన్ని లక్షణాలు కూడా ఉన్నాయి. అవి ప్రెగ్నెన్సీ మొదటి రోజుల్లోనే కనపడడం సహజం. మీరు ప్రెగ్నెంట్ ఏమో అని మీకు అనుమానంగా ఉంటే మీకు కూడా ఈ లక్షణాలు ఉన్నాయో లేదో చెక్ చేసుకోండి. కానీ అందరికీ ఈ లక్షణాలు ఉంటాయన్న రూలేమీ లేదు. ఒక్కొక్కరి శరీర తత్వాన్ని బట్టి ఒక్కొక్కరికి ఒక్కో లాగా అనిపించడం సహజం.. అయితే ఏది ఏమైనా ఇలాంటివి కూడా ప్రెగ్నెన్సీ కన్ఫామ్ అని చెప్పడానికి కొన్ని రకాల లక్షణాలు అని, వీటిని కూడా తెలుసుకుని ఉండడం ఎప్పటికైనా మంచిదే కదా..

మొదటగా ఎక్కువసార్లు టాయిలెట్ కి వెళ్లాల్సిన అవసరం ఉంటుంది. ఇందుకు కారణం యుటెరస్ బ్లాడర్ మీద ఒత్తిడి పెట్టడం వల్ల ఇలా జరుగుతుంది. ఇక యుటెరస్ సైజు పెరిగే కొద్దీ సమస్య కూడా పెరుగుతుంది. అలాగే ప్రెగ్నెన్సీ మొదట్లో వజైనల్ డిశ్చార్జ్ కూడా కామనే. కానీ మొదటి మూడు నెలల్లో చాలామందికి ఎల్లో అలాగే



వైట్ కలర్ లో డిశ్చార్జ్ అవుతుంది. ఇది హార్మోన్ అసమతుల్యత వల్ల జరుగుతుంది. ఇక శరీర ఉష్ణోగ్రత కూడా కొద్దిగా ఎక్కువగానే ఉంటుంది. అంటే అటు జ్వరం వచ్చిన అంత కాకపోయినా, తాకితే వేడిగా అనిపించవచ్చు. అయితే అందరికీ ఇలా జరగక పోవచ్చు కానీ జరిగినా కంగారు పడవలసినంత అవసరం అయితే ఏమీ లేదు.. ఇక ప్రెగ్నెన్సీ వస్తుందన్న టైం లో ఎక్కువగా తలనొప్పి నుండి పీరియడ్స్ టైం లో వచ్చే క్రాంప్స్ వరకు రకరకాలుగా అనిపిస్తూ ఉంటుంది. ఇది హార్మోనల్ చేంజ్ వల్ల అబ్డామినల్ క్రాపింగ్ ను కూడా ఎక్స్పీరియన్స్ చేయవచ్చు. ఇక కళ్ళు తిరగడం, నీరసంగా అనిపించడం వంటివి కూడా ప్రెగ్నెన్సీ లో కనిపించవచ్చు.. నీరసం అనేది మొదటి నెల నుండి నెలలు నిండే వరకు కూడా అవకాశాలు ఉన్నాయి.. మొదటి రోజుల్లో కొద్దిగా స్పాటింగ్ కూడా కనిపించవచ్చు. ఇందులో గర్భం పోయిందేమో అన్న ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. దీనిని ఇంప్లాంటేషన్ బ్లీడింగ్ అంటారు. ఇలా ఎందుకు జరుగుతుందంటే ఫర్టిలైజర్ ఎగ్ యుటెరస్ లైనింగ్ కు అతుకున్నప్పుడు ఒక్కోసారి ఇలా జరగవచ్చు. ఇక రోజుల తరబడి అలాగే ఉంటే ఖచ్చితంగా డాక్టర్ ను కలవాల్సి ఉంటుంది..

## వేసవి తాపాన్ని తగ్గించే సబ్జా గింజలు

బయటకు వెళ్లాలంటే భయం వేస్తోంది. ఇంట్లో ఉంటే ఒకటే ఉక్క పోత. ఎన్ని నీళ్లు తాగిన దాహం తీరండం లేదు. ఎండల్లో తిరిగేవారికే కాక నీడపట్టున ఉన్నవారు కూడా దాహానికి గురవుతుంటారు. దాహం అనేది అసలు శరీరంలో నీటి శాతం తగ్గినపుడు జరుగుతుంది. ఆ సమయంలో మంచినీళ్లకు బదులు కూల్‌డ్రింకులు, ఎనర్జీ డ్రింకుల వైపు మనసు మరులుతుంది. అలాంటి వంటివి తాగితే సైడ్ ఎఫెక్ట్స్ చాలా ఉంటాయి. వాటి బదులు సబ్జా గింజల్ని తాగితే అన్నీ ప్రయోజనాలే. ఇంట్లో, ఆఫీస్‌లో, ప్రయాణాల్లో ఉన్నప్పుడు... ఎప్పుడైనా సరే... దాహం తీర్చడంలో సబ్జా గింజలు అద్భుతంగా పనిచేస్తాయి. వేసవి తాపాన్ని తగ్గించే సబ్జా గింజల గురించి మన "లైఫ్ స్టైల్" లో తెలుసుకుందాంసబ్జా గింజలకు నీరు తగలగానే 10 రెట్లు లావుగా తయారయ్యి జెల్ లా తయారవుతుంది. వేసవి తాపాన్ని తగ్గించుకోవడానికి సబ్జా గింజల పానీయం బాగా ఉపయోగపడుతుంది. సబ్జా గింజలు శరీరాన్ని చల్లబరుస్తాయి. సబ్జా గింజలను రోజుకు మూడు, నాలుగుసార్లు వేసవిలో తీసుకుంటే వడదెబ్బ నుంచి శరీరాన్ని కాపాడుకోవచ్చు. అందువల్ల చాలామంది సబ్జా గింజలను నిమ్మకాయి నీరు , షర్బత్, మిల్క్‌షేక్‌ల వంటి రిఫ్రెష్ డ్రింక్స్‌లలో వేసుకుని తీసుకుంటారు..సబ్జా గింజల్లో పీచు ఎక్కువగా ఉండటం వల్ల మలబద్ధకం సమస్య నుంచి బయటపడొచ్చు. రోజూ పడుకునే ముందు ఒక గ్లాసు సబ్జా గింజల పానీయం తాగితే మలబద్ధక సమస్య ఉండదు.అంతేకాకుండా శరీరంలో ఉన్న వ్యర్థాలు కూడా బయటికి వెళ్లిపోతాయి. రక్తం శుద్ధి అవుతుంది. జీర్ణ సంబంధ సమస్యలైన కడుపు మంట, ఉబ్బరం, అసిడిటీ, అజీర్తి వంటి సమస్యలు తొలగిపోతాయి. సబ్జా గింజలను నూరి కొబ్బరి నూనెలో చేసి, ప్రభావిత ప్రాంతాలపై రాయడం వల్ల తామర, సోరియాసిస్ వంటి అనేక చర్మ వ్యాధుల చికిత్సకు సహాయపడుతుంది.సబ్జా గింజలను నానబెట్టకుండా, నూరి ఒక



కప్పు కొబ్బరి నూనెలో వేసి, కొన్ని నిమిషాలు పాటు వేడి చేసి అప్లై చేయండి.బాసిల్ గింజలను క్రమం తప్పకుండా తినడం వల్ల మీ శరీరంలో కొల్లాజెన్ స్రవిస్తుంది, ఇది చర్మం దెబ్బతిన్నప్పుడు కొత్త చర్మ కణాలను ఏర్పరుస్తుంది. సబ్జా గింజల్లో ఐరన్, విటమిన్ కె, ప్రోటీన్ ఉన్నాయి. ఇవి పొడవాటి, జుట్టుని బలంగా చేయడంలో తోడ్పడుతుంది. ప్రోటీన్, ఐరన్ కూడా జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. జుట్టు వాల్యూమ్‌ని పెంచుతుంది.చక్కెర వేయకుండా అలాగే సబ్జా గింజల నీటిని తాగితే మధుమేహం అదుపులోకి వస్తుంది. రక్తంలోని గ్లూకోజ్ స్థాయిలు తగ్గుతాయి.నానబెట్టిన సబ్జా గింజలను గ్లాసు పచ్చిపాలలో వేసుకొని, కొన్ని చుక్కల వెనిలా కలిపి తాగితే టైప్2 మధుమేహంతో బాధపడే వారికి ఉపశమనం కలుగుతుంది.సబ్జా గింజలలో యాంటిస్పాస్మోడిక్ ఉంటుంది. అంటే ఇవి స్పాస్మాటిక్ కండరాలలో ఉద్రిక్తతను తగ్గించి ఉపశమనం ఇస్తాయి. ఈ విధంగా దగ్గును నియంత్రించడంలో సాయపడుతుంది. ఇవి శరీరం యొక్క రోగనిరోధక శక్తిని బలపరుస్తాయి. వైసెనిన్, ఓరింటిన్, బీటా కెరోటిన్ వంటి ఫ్లేవనాయిడ్స్ శరీరం యొక్క రక్షణ వ్యవస్థను బలపరుస్తాయి. కేవలం శరీరం లోపలి భాగాన్నే కాక బయట భాగాన్ని కూడా కాపాడటంలో ఇవి బాగా పనిచేస్తాయి. ఎక్కడైనా దెబ్బలు తగిలినప్పుడు ఈ గింజల్ని బాగా నూరి నూనెతో కలిపి గాయాలు, పుండ్లపై రాసుకోవచ్చు, దీని వల్ల అవి త్వరగా తగ్గుతాయి. తలనొప్పి, మైగ్రేన్ లాంటి సమస్యలు ఎదురైనప్పుడు ఈ గింజల్ని నీళ్లలో కలుపుకొని అవి ఉబ్బిన తర్వాత తాగి చూడండి, సమస్య తగ్గిపోవడమే కాదు.. మానసికంగా ప్రశాంతత కూడా మీ సొంతమవుతుంది. సమ్మర్లో సబ్జా గింజలను మన డ్రింక్స్ లో కలిపి తీసుకుంటే దాహం నుండి బయపడవచ్చు.

## ఈ అలవాట్లు మానుకోండి



జీవితం హాయిగా ప్రశాంతంగా గడవాలంటే కొన్ని మంచి అలవాట్లు ఉండాలని అందరూ చెబుతూ ఉంటారు. పొద్దున్నే లేవడం, రెగ్యులర్‌గా వ్యాయామం చేయడం, సమతులాహారం తీసుకోవడం వంటివి ఎంతో మేలు చేస్తాయి. అయితే వీటితో పాటూ కొన్ని అలవాట్లని వదుల్చుకోవాలి. అప్పుడే మంచి అలవాట్లు చేసుకున్న ఫలితం పూర్తిగా కనపడుతుంది. మరి వదిలేసే ఆ అలవాట్లేమిటో చూసేద్దామా..కుదరకపోతే నో చెప్పండి

మీరు చేసే పనులే కాక... ఇంట్లో ఆఫీసులో కూడా మీ మీద ఎక్కువ పనులు పడిపోతున్నాయా? దీనికి కారణం మీరు నో చెప్పలేకపోవడమా అని ఓ నిమిషం ఆలోచించండి. నో చెప్తే అవతలి వారు హర్ట్ అవుతారేమో అన్న ఆలోచనతో వారు మీ మీద తోసేసిన పనికి యస్ చెప్పకండి. మీ పనులు పక్కకి పోతాయి, మీకు ఒత్తిడి ఎక్కువైపోతుంది. అలాగే మీకు నచ్చకపోయినా కొన్ని విషయాలు యాక్సెప్ట్ చేస్తూ ఉన్నా కూడా మీ ప్రయారిటీస్ పక్కకి వెళ్ళిపోతాయి. ప్రతీదీ నా ఇష్ట ప్రకారమే చేస్తాను అనడం ఎంత అసమంజసంగా ఉంటుందో, ప్రతీదీ ఇంకొకరి ఇష్ట ప్రకారం చేయడం కూడా అంతే అసమంజసంగా ఉంటుందని గుర్తు పెట్టుకోండి.మనిషి సంఘ జీవి. ఒకరి మీద ఒకరు పరస్పరం ఆధార పడకుండా మనిషి జీవించలేడు. అలాగే ఒకరి సహాయం కూడా ఇంకొకరికి అవసరం. మీకు సహాయం అవసరమైనప్పుడు అడగటానికి సందేహించకండి. మీ ఫ్రెండ్స్, ఫ్యామిలీ సహాయంతో మీ సమస్యలని ఎదుర్కోండి. మీరు ఒంటరి కాదు, అది గమనించండి. మీరు ఇంకొకరికి సహాయం చేసే ఉంటారు కదా, మీకు అవసరమైనప్పుడు మీరు మరొకరి సహాయం అడగడం, తీసుకోవడం సహజంగా జరిగే విషయాలే. వాటికి ఫీల్ అవ్వకండి.

మీ శక్తి మీకు ఎంతో విలువైనది. దాన్ని ఏ విషయాల్లో ఎవరి మీద ఖర్చు పెట్టాలో జాగ్రత్తగా ఆలోచించుకోండి. మిమ్మల్ని నెగటివ్‌గా ఇంఫ్లుయెన్స్ చేసే వారి మీద మీ ఎనర్జీని వినియోగించకండి. వారు సంతోషంగా ఉండి పక్క వారి సంతోషాన్ని కోరుకునే వారి సమక్షంలో ఉండండి. మీ జీవితం బాగుండాలని వారు మనస్ఫూర్తిగా కోరుకుంటారు. అందుకు వారు చేయగలిగిన సాయం ఏమైనా ఉంటే వెంటనే చేస్తారు. అన్నింటి కన్నా ముందు మిమ్మల్ని ఎంకరేజ్ చేస్తారు.అతి ఎప్పటికీ అనర్థమే అనేది సోషల్ మీడియా వాడకం విషయంలో బాగా పని చేస్తుంది. సోషల్ మీడియా ద్వారానే మనం ఎంతో మందితో కనెక్ట్ అవుతున్నాం, విషయాల మీద భిన్నాభిప్రాయాలు తెలుసుకుంటున్నాం.

ఇదంతా మంచిదే, కానీ ఇది మితి మీరితేనే ప్రమాదం, సోషల్ మీడియాలో ఎక్కువసేపు గడపడం వల్ల మనకి తెలియకుండానే మనలో కొన్ని మార్పులు జరిగిపోతాయని, అవి మన మానసిక శారీరక ఆరోగ్యానికి అంత మంచివి కావనీ నిపుణులు అంటున్నారు. పోటీ ఆరోగ్యకరమే కానీ పోలిక అనారోగ్యకరం. మీరు మీరే, మీలా ఇంకొకరు ఉండరు. కాబట్టి మీ జీవితాన్ని ఇంకొకరి జీవితంతో పోల్చుకోవడం అనవసరం. అదీ కాక ప్రతి ఒక్కరి జీవితంలోనూ వారికే పరిమితమైన, వారికే ప్రత్యేకమైన సుఖ దుఃఖాలూ, లాభ నష్టాలూ ఉంటాయి. మనకి కనిపించడంలేదు కాబట్టి వారికి అవి లేవని అనుకోకూడదు. మీ ఆలోచనలనీ, మీ శక్తి యుక్తులనీ మీరు ఇంకా చక్కగా జీవించడానికి వినియోగించుకోండి.

ఇవాళ అంత ఉత్సాహంగా లేదు.. రేపెలాగా ఆదివారమే కాబట్టి సోమవారం నించీ ఈ పని మొదలు పెడదాం వంటి వాయిదాలు మనని ముందుకు సాగనీయవు. ఏ పనైనా మొదలు పెట్టే వరకే భయంగా ఉంటుంది. మొదలు పెట్టిన తర్వాత ఇంత చిన్న దాని కోసమా మనం అంత ఆలోచించాం అనిపిస్తుంది. ఎవరినో కాదు మనని మనమే. మన ఆరోగ్యం గురించి ఆలోచించకపోవడం, సెల్ఫ్ కేర్ లేకపోవడం, ఒత్తిడి తట్టుకోలేక కొన్ని వ్యసనాలు అలవాటు చేసుకోవడం వంటివన్నీ మనని మనం నిర్లక్ష్యం చేసుకోవడం కిందకే వస్తాయి. ఈ అలవాట్లకి ఎంత త్వరగా దూరమైతే అంత మంచిది.టీవీ సీరియల్స్ అయితేనేమి, సినిమాలైతేనేమి మీ విలువైన సమయాన్ని వీటి మీద మరీ ఎక్కువగా ఖర్చు పెట్టకండి. వినోదం అవసరమే కానీ, మీ ఇతర పనులనీ, ఫ్యామిలీతో మీరు గడిపే సమయాన్నీ పక్కన పెట్టేసేంత అవసరం కాదు. వీటి మీద మీరు గడిపే సమయాన్ని ఇంకా ప్రొడక్టివ్‌గా గడపవచ్చేమో చూడండి. కంఫర్ట్ జోన్ ఎంత కంఫర్టబుల్‌గా ఉన్నా కొంత కాలం తర్వాత సఫొకేటింగ్‌గా కూడా మారే ప్రమాదం ఉంది. అందరికీ ఇలా జరుగుతుందని చెప్పలేం కానీ, కొంత మంది ఆ కంఫర్ట్ జోన్‌లో నుండి బయటకి రావడాన్ని ఇష్టపడుతూ ఉంటారు. అందుకే కొత్తది ట్రై చేయడానికి తయారుగా ఉండండి. అదే సమయంలో దాని వల్ల ఏవైనా అనుకోని ప్రాబ్లమ్స్ వస్తే ఎదుర్కోవడానికి తగినంత సపోర్ట్ సిస్టమ్‌ని కూడా ఏర్పాటు చేసుకోండి.

## ఈ పచ్చడి తింటే కలిగే ప్రయోజనాలు తెలుసుకోండి....

మామిడికాయను కడిగి కాయను బాగా తుడిచి ముక్కలు కింద కొట్టి, మెంతి గుండ, కారం నూనె ఇలా కావలసిన పదార్థాలు తో కలిపి తయారు చేసుకోని తింటే రుచి అద్భుతంగా ఉంటుంది. ఎన్ని ఏళ్లు అలా వది లేసిన అవి పాడై పోకుండా ఉంటాయి ఈ పచ్చడి వల్ల ఇంకా లాభాలు ఉన్నాయి.ఇది ఆరోగ్యానికి చాలా మంచిది అని న్యూట్రిషనిస్ట్ చెప్పడం జరిగింది. ఇది బ్లోటింగ్ వంటి తగ్గించడం మాత్రమే కాకుండా ఇన్సులిన్ స్థాయిలను పెంచుతుంది. అలాగే కొవ్వు కూడా పూర్తిగా కరిగించడానికి ఉపయోగ పడుతుంది.పచ్చడి తీసుకోవడం వల్ల రోగ నిరోధక శక్తి కూడా పెరుగుతుంది అని నిపుణులు అంటున్నారు. ఇది పీహెచ్ లెవల్స్ ను తగ్గిస్తుంది మరియు ఇమ్యూనిటి ని పెంచుతుంది దీని కారణంగా చెడు బ్యాక్టీరియా ఉండడానికి వీలు అవ్వదు తద్వారా మీ రోగ నిరోధక శక్తి కూడా పెరుగుతుంది. ఈ పచ్చళ్ళు తీసుకోవడం వల్ల సరిగా డైజేషన్ కూడా అవుతుంది అయితే చాలా మంది రోటి లో కానీ రైస్ లో కానీ ఈ పచ్చడిని తీసుకోవడం మనం చూస్తూ ఉంటాం అయితే ఫైబర్ కలిగి ఉన్న రోటీ లేదా రైస్ లో ఈ పచ్చడిని తీసుకోవడం వల్ల జీర్ణం సరిగా అవుతుందని దీని



వెనకాల ఉండే నిజం. కాబట్టి అరుగుదల సమస్యలు తొలగించుకోవడానికి కూడా పచ్చడి బాగా ఉపయోగ పడుతుంది. ఎప్పుడైనా డైజేషన్ సరిగ్గా అవ్వ లేదని మీకు అనిపిస్తే కొద్దిగా పచ్చడి తీసుకుంటే కూడా బాగుంటుంది. కాబట్టి మీరు ఈ పచ్చళ్ళు తీసుకోవడం వల్ల లాభం కూడా పొందొచ్చు.దీనితో మీ జీర్ణ సమస్యలు తగ్గి పోతాయి. పైగా మంచిగా జీర్ణం అవ్వడానికి కూడా పచ్చడి బాగా ఉపయోగ పడుతుంది.మీ ఒంట్లో విటమిన్స్ తక్కువగా ఉంటే మీరు ఇంట్లో తయారు చేసిన ఈ పచ్చడి తింటే తప్పకుండా మీ ఇంట్లో విటమిన్ బి మరియు విటమిన్ డి3 ప్రొడక్షన్ జరుగుతుంది. ఈ పచ్చడి తీసుకోవడం వల్ల ఈ విటమిన్స్ ఒంట్లో చేరడానికి ప్రోత్సాహకరంగా ఉంటుంది కనుక విటమిన్స్ పొందడానికి మీరు పచ్చడిని ఉపయోగించ వచ్చు.పచ్చళ్ళు తీసుకోవడం వల్ల మనకి అవసరమైన ఎ 12 మరియు విటమిన్ డి 3 ప్రొడక్షన్ జరుగుతుంది

## అబద్ధానికి అడ్డుకట్ట వేయండి...

ముద్దు ముద్దు మాటలతో మురిపించే చిన్నారులు... ఒక్కోసారి అలవోకగా అబద్ధాలు చెప్పేస్తుంటారు. అందుకు కొన్నిసార్లు కారణాలు ఉండకపోవచ్చు. ఇంకొన్నిసార్లు భయానికి, సరదాకో కూడా చెబుతూ ఉండి ఉండొచ్చు. అవి అలవాటుగా మారకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. భయాన్ని పోగొట్టండి: సాధారణంగా పిల్లలు చెప్పే అబద్ధాల్లో భయంతో చెప్పేవే ఎక్కువ ఉంటాయి. తాము చేసిన పొరపాటుని గుర్తిస్తే...తిడతారేమోననే ఆందోళనే ఇందుకు కారణం. వీలైనంతరవరకూ వారు చెప్పేది పూర్తిగా విన్నాకే నిర్ణయం తీసుకోండి. చేసిన తప్పును నిజాయతీగా ఒప్పుకొంటే దండించమనే భరోసా ఇవ్వాలి. అప్పుడే వారు నిజం చెప్పడానికి వెనుకాడరు. సరదాకే చెబుతోంటే...: వారి తీరుని చిన్నప్పుడే సరిదిద్దాలి. లేదంటే...కొన్నిసార్లు అవి ప్రమాదాలకూ కారణం కావొచ్చు. ఏ సందర్భంలోనైనా భయపడకుండా నిజం చెబితే చిన్నచిన్న బహుమతులు ఇచ్చి ప్రోత్సహించాలి.

# సినిమా



## ఎందుకీ పైశాచిక ఆనందం

### సినిమాను చంపే హక్కు మీకు లేదు.. మిమ్మల్ని క్షమించకూడదు

నందమూరి కళ్యాణ్ రామ్, విజయశాంతి ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం అర్జున్ సన్నాఫ్ వైజయంతి ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించిన ఈ మూవీ ఏప్రిల్ 18న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ చిత్రానికి మిక్స్‌డ్ రివ్యూలు వస్తున్నాయి. మిశ్రమ స్పందన మధ్య సినిమా తొలిరోజు దాదాపు రూ.5 కోట్ల కలెక్షన్స్ రాబట్టింది. డిస్ట్రిబ్యూటర్లు పెట్టిందంతా మంగళవారం లోపు తిరిగి వచ్చేస్తుందని కళ్యాణ్ రామ్ ధీమాగా ఉన్నాడు. అయితే విజయశాంతి మాత్రం సినిమాకు నెగెటివ్ రివ్యూ ఇచ్చినవారిపై ఆగ్రహం వ్యక్తం చేసింది. శనివారం ఏర్పాటు చేసిన అర్జున్ సన్నాఫ్ వైజయంతి సినిమా సక్సెస్ మీట్‌లో విజయశాంతి మాట్లాడుతూ.. సినిమాను ఖూనీ చేద్దామనుకునే వారికి మా హెచ్చరిక.. సినిమాలపై తప్పుడు ప్రచారం చేసే వారు తమ పద్ధతి మార్చుకోవాలి. కొంత మంది కావాలనే శాడిజంతో సినిమాల్ని ఇబ్బందిపెడుతున్నారు. ప్రతి ఒక్క మూవీ ఆడాలనేది మా కోరిక. బాగున్న సినిమాను బాగా లేదని, బాగోలేని సినిమాను బాగుందని ప్రచారం చేయడం ఏంటి? చిన్న మూవీ అయినా పెద్ద మూవీ అయినా ఎన్నో ఆశలతో పరిశ్రమలోకి వస్తారు. సినిమా నచ్చకపోతే చూడకండి, నిశ్శబ్దంగా ఉండండి. సినిమా నచ్చలేదని.. ఖూనీ చేద్దామని కొన్ని దుష్ట శక్తులు ప్రయత్నిస్తున్నాయి. థియేటర్లలో ప్రజలు మా మూవీ చూసి అద్భుతంగా ఉందంటున్నారు. ప్రజలకు నచ్చిన సినిమాలపై మీకెందుకు అంత పైశాచిక ఆనందం. మనస్ఫూర్తిగా దీవించడం నేర్చుకోండి.. అంతేకానీ మంచి చిత్రాలను చంపే హక్కు మీకు లేదు. సినిమా ఇండస్ట్రీని బతికించండి. సినిమాను చంపేస్తే కొన్ని జీవితాలు పోతాయి. కోట్లు ఖర్చుపెట్టి తీసే సినిమాలను నాశనం చేసేవాళ్లను జీవితంలో క్షమించకూడదు అని విజయశాంతి పేర్కొంది.



## పెళ్లిపై నమ్మకం లేదు

దక్షిణాది చిత్రపరిశ్రమలో ఆమె తోపు హీరోయిన్. దాదాపు రెండు దశాబ్దాలుగా ఎన్నో సూపర్ హిట్ సినిమాలతో ప్రేక్షకులను అలరించింది. మెగాస్టార్ చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, ప్రభాస్, ఎన్టీఆర్ వంటి స్టార్ హీరోలతో నటించి మెప్పించింది. ప్రస్తుతం సౌత్ ఇండస్ట్రీలో కుర్ర హీరోయిన్లకు గుబులు పుట్టిస్తోంది. 41 ఏళ్ల వయసులోనూ ఏమాత్రం తరగని అందం.. చేతినిండా సినిమాలతో బిజీగా ఉంటుంది. ఇటీవలే ఓ భారీ బ్లా బస్టర్ సినిమాతో అడియన్స్ ముందుకు వచ్చిన ఈ అమ్మడు.. ఇప్పుడు మరో మూవీతో థియేటర్లలో సందడి చేయబోతుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈ అమ్మడు.. పెళ్లి గురించి ఆసక్తికర కామెంట్స్ చేసింది. ఆమె మరెవరో కాదు.. త్రిష. నాలుగు పదుల వయసులోనూ వరుస సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తుంది. అయితే త్రిష ప్రేమ, పెళ్లి గురించి రోజుకో న్యూస్ నెట్టింట చక్కర్లు కొడుతుంది. ఇప్పటికే ఎన్నోసార్లు త్రిష పెళ్లి గురించి వార్తలు రాగా.. తాజాగా మరోసారి వివాహం గురించి తన అభిప్రాయాన్ని బయటపెట్టింది. తనకు పెళ్లిపై సదుద్దేశం లేదని తెలిపిందే. ప్రస్తుతం త్రిష థగ్ లైఫ్ చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. కమల్ హాసన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ మూవీ త్వరలోనే అడియన్స్ ముందుకు రానుంది. ఈ క్రమంలో కొన్ని రోజులుగా ఈ మూవీ ప్రమోషన్స్ జోరుగా నిర్వహిస్తుంది చిత్రయూనిట్. ఈ మూవీ ప్రమోషన్లలో భాగంగా పాల్గొన్న త్రిష.. తాజాగా తనకు పెళ్లి పై ఉన్న అభిప్రాయాన్ని బయటపెట్టింది. మూడుముళ్ల బంధంపై మీ అభిప్రాయం ఏమిటి ? అని అడగ్గా.. త్రిష మాట్లాడుతూ.. "నిజం చెప్పాలంటే నాకు వివాహంపై నమ్మకంలేదు. నాకు పెళ్లి అయినా ఓకే.. కాకపోయినా ఫర్వాలేదు" అంటూ చెప్పుకొచ్చింది.

## మలయాళంలో హిట్.. తెలుగు రిలీజ్ ఎప్పుడంటే?



గతేడాది రిలీజైన మలయాళ డబ్బింగ్ సినిమా 'ప్రేమలు'.. తెలుగు ప్రేక్షకుల్ని కూడా బాగానే అలరించింది. ఇందులో హీరోగా చేసిన నస్లేన్ ఇప్పుడు మరో క్రేజీ మూవీతో టాలీవుడ్ లోకి రాబోతున్నాడు. ఆ చిత్ర ట్రైలర్ ని తాజాగా రిలీజ్ చేశారు. ఈ నెల 10న మలయాళంలో రిలీజైన 'జింఖానా' సినిమా హిట్ అయింది. మెగాస్టార్ మమ్ముట్టి 'బజూక'తో పోటీపడి మరీ ప్రేక్షకుల్ని ఎంటర్ టైన్ చేస్తోంది. బాక్సింగ్ బ్యాక్ డ్రాప్ స్టోరీతో తీసిన ఈ చిత్రాన్ని ఇప్పుడు ఏప్రిల్ 25న తెలుగులోనూ రిలీజ్ చేయబోతున్నారు. ట్రైలర్ బట్టి చూస్తే.. అల్లెప్పీలో కొందరు ఆవారా కుర్రాళ్లు అనుకోకుండా బాక్సింగ్ నేర్చుకోవాల్సి వస్తుంది. ప్రారంభంలో కామెడీగానే ఉంటారు గానీ తర్వాత సీరియస్ బాక్సర్స్ అయిపోతారు. మరి చివరకు ఏమైందనేదే స్టోరీలా అనిపిస్తుంది.



## తెలుగు నటుడి కారు బీభత్సం..

### వాహనాలపైకి దూసుకెళ్లడంతో ఇద్దరికి గాయాలు

తమిళనాడు చెన్నైలో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. తెలుగు నటుడు, జాతీయ అవార్డు గ్రహీత బాబీ సింహా కారు బీభత్సం సృష్టించింది. ఎక్కడుతంగల్ – చెన్నై ఎయిర్‌పోర్ట్ రోడ్డులో అదుపుతప్పి ముందు వెళ్తున్న వాహనాలపైకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాబీ సింహా కారు ఎక్కడుతంగల్ నుంచి చెన్నై ఎయిర్‌పోర్ట్‌కు వెళ్తోంది. ఈ క్రమంలో అలందూర్ మెట్రో స్టేషన్ వైపు ఉన్న కత్తిపార ఫ్లైఓవర్ దిగుతుండగా కారు అదుపుతప్పి ముందు వెళ్తున్న వాహనాలపైకి దూసుకెళ్లింది. ఘటన సమయంలో నటుడు కారులో లేడని పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. ప్రమాదంలో ఆటోలు, ద్విచక్ర వాహనాలు, కార్లు సహా ఆరు వాహనాలు దెబ్బతిన్నాయి. వెంటనే పోలీసులు అక్కడికి చేరుకొని డ్రైవర్ పుష్పరాజ్‌ను అదుపులోకి తీసుకున్నారు. గాయపడ్డవారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మద్యం మత్తులో కారు నడపడం వల్ల ఈ ప్రమాదం జరిగినట్లు చెన్నై ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బాబీ సింహా.. చిరంజీవి నటించిన 'వాల్తేరు వీరయ్య', కమల్ హాసన్ నటించిన 'భారతీయుడు–2', రవితేజ 'డిస్కో రాజా', రజాకార్ తదితర చిత్రాల్లో నటించారు.



## మహేష్ బాబు మిస్సైన సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్టుకొట్టిన రామ్ చరణ్

సాధారణంగా సినీరంగంలో ఒక హీరో మిస్సైన సినిమాను మరో చేయడం సహజం. కొన్నిసార్లు ఒక హీరో ఖాతాలో పడాల్సిన హిట్స్ మరో హీరోకు చేరుతుంది. అలాగే కొన్ని డిజాస్టర్స్ సైతం అందుకుంటారు. ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్న సినిమా కూడా అలాంటిదే. నిజానికి సూపర్ స్టార్ మహేష్ బాబు చేయాల్సిన ఈ సినిమా అనుకోకుండా రామ్ చరణ్ వద్దకు చేరింది. ఈ మూవీతో భారీ విజయాన్ని అందుకున్నారు రామ్ చరణ్. తెలుగు చిత్రపరిశ్రమలో కృష్ణ వారసుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు మహేష్, రాజకుమారుడు, యువరాజు, మురారి వంటి చిత్రాలతో ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకున్నారు. ఇక పోకిరి సినిమా తర్వాత మహేష్ కెరీర్ ఒక్కసారిగా మారిపోయింది. పోకిరి సినిమాతో అటు మాస్ హీరోగాను ఫాలోయింగ్ సంపాదించుకున్నారు. అయితే మీకు తెలుసా.. మహేష్ బాబు చేయాల్సిన ఓ సినిమా రామ్ చరణ్ వద్దకు చేరింది. ఈ మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నారు చరణ్. ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలుసా..? అదే ఎవడు. వంశీ పైడిపల్లి మొదట ఈ సినిమాని మహేష్ బాబుతో తీయాలని భావించారట. అయితే అప్పటికే వరుస సినిమాలతో మహేష్ బాబు బిజీగా ఉండడంతో రెండేళ్లు సమయం పడుతుందని తెలిసిందట. మహేష్ బాబు హీరోగా.. జూనియర్ ఎన్టీఆర్ ను అతిథి పాత్రలో తీసుకోవాలని భావించారట. కానీ ఆ సమయంలో తారక్ ఈ గెస్ట్ రోల్ చేసేందుకు అంతగా ఆసక్తి చూపించలేదట. దీంతో ఈ సినిమా రామ్ చరణ్ వద్దకు చేరింది. ఈ సినిమాలో మహేష్ బాబు స్థానంలో రామ్ చరణ్, జూనియర్ ఎన్టీఆర్ స్థానంలో అల్లు అర్జున్ నటించారు. ఈ సినిమాకు బాక్సాఫీస్ వద్ద మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇందులో కాజల్, శ్రుతి హాసన్ హీరోయిన్లుగా నటించగా.. ఈ చిత్రంలోని సాంగ్స్ సైతం సూపర్ హిట్ అయ్యాయి. ఇదిలా ఉంటే ప్రస్తుతం మహేష్ బాబు డైరెక్టర్ రాజమౌళీ తెరకెక్కిస్తున్న సినిమాలో నటిస్తున్న సంగతి తెలిసిందే. అటు రామ్ చరణ్ పెద్ది మూవీ చిత్రీకరణలో బిజీగా ఉన్నారు.

# ఆఫ్ఘనిస్థాన్‌లో భూకంపం

ఈ మధ్యాహ్నం ఆఫ్ఘనిస్థాన్‌లో సంభవించిన భూకంపం ప్రభావం ఉత్తర భారతదేశంపైనా పడింది. ఢిల్లీ-ఎన్‌సీఆర్, జమ్మూకశ్మీర్ సహా పలు ప్రాంతాల్లో భూమి కంపించడంతో ప్రజలు స్వల్ప భయాందోళనలకు గురయ్యారు. అయితే, భారత్‌లో ఎక్కడా ఆస్తి లేదా ప్రాణ నష్టం జరిగినట్లు తక్షణ సమాచారం లేదు. ఇదే సమయంలో పాకిస్థాన్‌లోనూ భూమి కంపించింది. భారత జాతీయ భూకంప అధ్యయన కేంద్రం వెల్లడించిన వివరాల ప్రకారం, శనివారం మధ్యాహ్నం 12:17 గంటలకు (భారత కాలమానం ప్రకారం) ఆఫ్ఘనిస్థాన్‌లో భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 5.8గా నమోదైంది. ఈ భూకంపం కారణంగా ఉత్తర భారతదేశంలోని ఢిల్లీ-ఎన్‌సీఆర్, జమ్మూకశ్మీర్ వంటి ప్రాంతాల్లో భూమి కొద్దిసేపు కంపించింది. శ్రీనగర్‌లోని ఒక కార్యాలయంలో పనిచేస్తున్న వ్యక్తి మాట్లాడుతూ, “నేను కూర్చున్న కుర్చీ కదలడంతో భూమి కంపించినట్లు గ్రహించాను” అని తెలిపారు. ప్రకంపనలతో కొద్దిసేపు



ఆందోళన నెలకొన్నప్పటికీ, భారత్‌లో ఇప్పటివరకు ఎలాంటి నష్టం జరిగినట్లు వార్తలు రాలేదని, పరిస్థితిని అధికారులు పర్యవేక్షిస్తున్నారని తెలిసింది. కాగా, పాకిస్థాన్‌లో కూడా భూ ప్రకంపనలు సంభవించాయి. స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 11:47 గంటలకు 5.9 తీవ్రతతో భూకంపం వచ్చినట్లు పాకిస్థాన్ నేషనల్ సీస్మిక్ మానిటరింగ్ సెంటర్ పేర్కొంది. దీని భూకంప కేంద్రం ఆఫ్ఘనిస్థాన్-తజికిస్థాన్ సరిహద్దు ప్రాంతంలో, భూమికి 94 కిలోమీటర్ల లోతున ఉన్నట్లు గుర్తించారు. పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్, లాహోర్, రావల్పిండి, పెషావర్ నగరాలతో పాటు ఖైబర్ పఖ్తూన్‌ఖ్వా రాష్ట్రంలోని లోయర్ దిర్, బజౌర్, మలకంద్, నౌషెరా, దిర్ బాల, షబ్కదర్, మొహమండ్ వంటి పలు ప్రాంతాల్లో భూమి తీవ్రంగా కంపించింది. దీంతో ప్రజలు భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. అయితే, పాకిస్థాన్‌లో కూడా ఇప్పటివరకు ఎలాంటి ఆస్తి లేదా ప్రాణ నష్టం జరిగినట్లు సమాచారం లేదు. పాక్ లోని ఈ ప్రాంతంలో వారం రోజుల వ్యవధిలో భూకంపం రావడం ఇది రెండోసారి. గత శనివారం కూడా పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌తో పాటు ఖైబర్ పఖ్తూన్‌ఖ్వా, పంజాబ్ ప్రావిన్స్‌లలోని కొన్ని ప్రాంతాల్లో 5.5 తీవ్రతతో భూకంపం సంభవించిన విషయం తెలిసిందే. పాకిస్థాన్ భూకంపాల ముప్పు ఎక్కువగా ఉన్న ప్రాంతం కాగా, 2005లో సంభవించిన భారీ భూకంపం 74,000 మందికి పైగా ప్రాణాలను బలితీసుకుంది.

# రెండు దశాబ్దాల తర్వాత ‘బంధం’ కలుస్తోంది!


ఎన్నో ఏళ్లుగా ‘రాజకీయ కత్తులు’ దూసుకుంటూనే ఉన్నారు.. ఎత్తులకు పై ఎత్తులు వేసుకుంటూనే ఉన్నారు. వీరి వైరం సుమారు రెండు దశాబ్దాల నాటిది. ఒకప్పుడు కలుసున్న బంధం.. చాలా ఏళ్ల పాటు దూరంగానే ఉంటూ వచ్చింది. అది రాజకీయ వైరం కావడంతో ప్రజల్నే నమ్ముకుని పోరాటం సాగించారు. వారిలో ఒకరు ఉద్ధవ్ ఠాక్రే అయితే.. ఇంకొకరు రాజ్ ఠాక్రే. వరుసకు సోదర బంధం వారిది. కానీ శివసేన వ్యవస్థాపకుడు బాలాసాహెబ్ ఠాక్రే జీవించి ఉన్న కాలంలోనే రాజ్ ఠాక్రే బయటకు వచ్చేశారు. శివసేనలో విభేదాల కారణంగా రాజ్ ఠాక్రే అక్కడ ఇమడలేక బయటకు వచ్చేశారు. ఎమ్మెన్నెస్ అంటూ పార్టీ స్థాపించి తన ఉనికిని మహారాష్ట్రలో చాటుకునే యత్నం చేశారు. కానీ ఆయన ఆశించిన ఫలితాలు ఏమీ చూడలేకపోయారు. చివరకు ఉద్ధవ్ ఠాక్రేతో కలిసేందుకు సిద్ధమయ్యారు రాజ్ ఠాక్రే.

**శివసేనతో కలుస్తా..**

ప్రస్తుతం మహారాష్ట్రలో సైతం హిందీ భాషా యుద్ధం నడుస్తోంది. తమకు థర్డ్ లాంగ్వేజ్ గా హిందీని తప్పనిసరి చేయాలని కేంద్రం చూస్తోంది. కేంద్ర ప్రభుత్వపు త్రి భాషా విధానంలో భాగంగా హిందీ థర్డ్ లాంగ్వేజ్ అంశాన్ని పలు రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నాయి. అయితే మహారాష్ట్రలో బీజేపీ ప్రభుత్వమే కాబట్టి ఇక్కడ పెద్దగా అభ్యంతరాలు ఉండకపోవచ్చు. కానీ ఉద్ధవ్ ఠాక్రే శివసేన(యూబీటీ)తో పాటు రాజ్ ఠాక్రే నేతృత్వంలోని ఎమ్మెన్నెస్ కూడా దీన్ని వ్యతిరేకిస్తోంది. అందుకే తాము ఒక్కటిగా పోరాడాలని నిర్ణయించుకున్నట్లు రాజ్ ఠాక్రే తెలిపారు. ఫిల్మ్ మేకర్ మహేష్ మంజ్రేకర్ నిర్వహించిన పాడ్ కాస్ట్ లో మహారాష్ట్ర నవనిర్మాణ్ సేన అధినేత రాజ్ ఠాక్రే మాట్లాడుతూ.. తమ మధ్య ఉన్న విభేదాల్ని పక్కన పెట్టి రాష్ట్రం కోసం ఒక్కటవ్వాలని ఉందని పేర్కొన్నారు. శివసేనతో కలిసి పోరాటం చేయటానికి నిశ్చయించుకున్నానని, అది కూడా వారికి ఇష్టమైతేనే అంటూ రాజ్ ఠాక్రే పేర్కొన్నారు. ఇక్కడ మరాఠీల కమ్యూనిటీని రక్షించడంతో పాటు మరాఠీ భాషను కాపాడుకోవడం ముఖ్యమన్నారాయన.

**మరి ఉద్ధవ్ ఏమన్నారంటే..**





తనతో రాజ్ ఠాక్రే కలుస్తానంటే ఏమీ ఇబ్బంది లేదన్నారు. తమ మధ్య భేదాభిప్రాయల కారణంగా ఎవరికి వారు అన్నట్లు ఉంటున్నామని, రాజ్ వస్తానంటే తనకు అభ్యంతరం ఏమీ లేదన్నారు. కాకపోతే మరాఠీ కమ్యూనిటీని వ్యతిరేకించే శక్తులను వెంటబెట్టుకు రావద్దని తన కండిషన్ అంటూ ఉద్ధవ్ పేర్కొన్నారు. ‘ మన శత్రువర్గాన్ని ఇంటికి ఆహ్వానించి.. వారికి భోజన తాంబూలం ఇచ్చే సాంప?ద్రాయాన్ని రాజ్ ఠాక్రే వదిలేతేనే తనతో కలవచ్చున్నారు. ఇక్కడ ఇద్దరికీ రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని ఉద్ధవ్ ఠాక్రే వ్యాఖ్యానించారు. 2024 లోక్ సభ ఎన్నికల సమయంలో ఎమ్మెన్నెస్.. ఎన్డీఏకు దగ్గరై వారికి మద్దతిచ్చింది. ఇప్పుడు ఎన్డీఏ ప్రభుత్వ వైఖరిపై అసహనంతో ఉన్న రాజ్ ఠాక్రే.. శివసేన(యూబీటీ) తో కలవడానికి సిద్ధం కావడం మహారాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తిని రేపుతోంది.

**20 ఏళ్ల కిందటే.. బయటకు**

దాదాపు 19 ఏళ్ల కిందట బాలాసాహెబ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన నుంచి బయటకువచ్చిన రాజ్ ఠాక్రే 2006 మార్చి తొమ్మిదో తేదీన ఎమ్మెన్నెస్ పార్టీని స్థాపించారు. ఆ తరువాత 2009లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మొదటిసారి తమ పార్టీ తరఫున అభ్యర్థులను బరిలోకి దింపారు. వీరిలో ఏకంగా 13 మంది ఎమ్మెల్యేలను గెలిపించుకుని ప్రశంసలు అందుకున్నారు. ఆ సమయంలో ఎమ్మెన్నెస్‌కు 5.71 శాతం ఓట్లు పోలయ్యాయి. కానీ తరచూ పరాయిప్రాంతం వారిని ముఖ్యంగా ఉత్తరభారతీయులను లక్ష్యంగా చేసుకుని పదేపదే విమర్శించడంతో పార్టీ ప్రాబల్యం క్రమేపీ తగ్గుతూ వచ్చింది. 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్కరంటే ఒక్కరే గెలవగా మొత్తంమీద 3.15 శాతం ఓట్లు పోలయ్యాయి. ఆ తరువాత 2019లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఇదే పరిస్థితి పునరావృతమైంది. కేవలం 2.25 శాతం ఓట్లు పోలైనప్పటికీ కల్యాణ్ నియోజక వర్గం నుంచి రాజు పాటిల్ ఒక్కరే గెలిచారు. అక్కడ నుంచి ఎమ్మెన్నెస్ గ్రాఫ్ క్రమేపీ తగ్గుతూ వచ్చింది. ప్రస్తుతం తన పార్టీ ఉనికే ప్రమాదంలో పడిన సమయంలో ఎమ్మెన్నెస్ చీఫ్ రాజ్ ఠాక్రే.. ఉద్ధవ్ ను కలవడానికి సిద్ధమైనట్లు పలువురు విశ్లేషిస్తున్నారు.

# కేంద్రంలో ఏం జరుగుతోంది?

**న్యూఢిల్లీ :** ఢిల్లీ రాజకీయాలు అసక్తి రేకెత్తిస్తున్నాయి. అతి త్వరలోనే కేంద్రంలో కీలక పరిణామాల ఉండబోతున్నాయనే సంకేతాలు కనిపిస్తున్నాయి. చట్టాల ఆమోదం విషయంలో రాష్ట్రపతికి సుప్రీంకోర్టు కాల పరిమితి విధించిన అంశంతో పాటు కేంద్ర కేబినెట్ పునర్ వ్యవస్థీకరణ, బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన, భారతీయ జనతా పార్టీకి కొత్త అధ్యక్షుడి ఎన్నిక, పార్టీలో సంస్థాగత మార్పులు సహా పలు కీలక అంశాలపై బీజేపీ ప్రత్యేక దృష్టి పెట్టినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.తోడు కేబినెట్ భేటీ జరగకపోవడం, ప్రధానిని రాష్ట్రపతిని కలవడం, బీజేపీ, కేంద్ర ప్రభుత్వ ముఖ్యుల వరుస సమావేశాల నేపథ్యంలో ఏదో జరగబోతుంది అంటూ రాజకీయంగా పెద్ద ఎత్తున ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఊహాగానాలకు మరింత ఊతమిచ్చేలా కేబినెట్ జరగకపోగా వచ్చేవారం కూడా కేంద్ర కేబినెట్ భేటీ సమావేశం జరగడం లేదని తెలుస్తోంది. కేంద్రంలోని బీజేపీ అగ్ర నేతలు ప్రధానమంత్రి నురంద మోడీ, అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా, బిఎల్ సంతోష్ ఉమ్మడిగా విడివిడిగా సమావేశాలు నిర్వహిస్తున్నారు.రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు ప్రధాని మోదీ. ప్రస్తుతం బీజేపీ జాతీయ అధ్యక్షుడు ఎన్నిక, సంస్థాగతంగా పార్టీలో మార్పులపై దృష్టి సారించిన అధిష్టానం కేబినెట్ పునర్వ్యవస్థీకరణపై కూడా ఆలోచన చేస్తున్నట్లు పార్టీలో చర్చ జరుగుతుంది. కేబినెట్, పార్టీ వ్యవస్థాగత పునర్ వ్యవస్థీకరణలో భాగంగా కొందరు యువ నేతలకు కీలక బాధ్యతలు అప్పజెప్పవచ్చుంటూ బీజేపీ వర్గాల్లో చర్చలు జరుగుతున్నాయి. రానున్న బీహార్, పశ్చమ బెంగాల్, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ఆయా రాష్ట్రాల నేతలకు కేంద్ర కేబినెట్‌లో చోటు కల్పించే అవకాశం వుందని భావిస్తున్నారు. ఇంతకాలం తమిళనాడు బీజేపీ అధ్యక్షుడిగా పనిచేసిన అన్నామలైను కేంద్ర కేబినెట్‌లోకి తీసుకుంటారని ఇప్పటికే విస్తృతంగా ప్రచారం జరుగుతుంది.బీజేపీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా వచ్చే వారం నూతన బీజేపీ జాతీయ అధ్యక్ష ప్రకటన ఉండే అవకాశం ఉంది. ఇప్పటివరకు 14 రాష్ట్రాలకు బీజేపీ రాష్ట్రశాఖ అధ్యక్షుల ప్రకటన పూర్తయింది. జాతీయ అధ్యక్షుడి ఎంపికకు ముందే కనీసం మరో ఐదు లేదా ఆరు రాష్ట్రాల అధ్యక్షులను ప్రకటించే అవకాశం ఉంది. పార్టీ అధ్యక్షులను నియమించాల్సిన రాష్ట్రాల్లో మధ్య ప్రదేశ్, గుజరాత్, ఉత్తర ప్రదేశ్, కర్నాటక, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర, హర్యానా, ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణా సహా పలు రాష్ట్రాలున్నాయి. పార్టీ బలోపేతంలో భాగంగా బీజేప జాతీయ ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులుగా యువ నాయకత్వాన్ని ప్రోత్సహించే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తోంది.మరోవైపు పశ్చిమ బెంగాల్ ముర్షిదాబాద్ లో హింస కారణంగా రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన దిశగా కేంద్రం అడుగులు అవకాశం అంటూ పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతుంది..దీనితో పాటు రాష్ట్రాల అసెంబ్లీలు ఆమోదించి, పంపించిన బిల్లులు విషయంలో గవర్నర్లు, రాష్ట్రపతి ఆమోదం తెలిపే విషయంలో ఇటీవల సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో తదుపరి ఏ విధంగా ముందుకు వెళ్ళాలన్న దానిపైనా కేంద్ర ప్రభుత్వ, బీజేపీ ముఖ్యులు చర్చిస్తున్నట్లు సమాచారం.!

# త్వరలో భారత్‌కు ఎలాన్ మస్క్..

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వంలో కీలక డోజ్ శాఖ అధిపతిగా వ్యవహరిస్తున్న టెక్ టైకూన్, టెస్లా బాస్ ఎలాన్ మస్క్ భారత పర్యటనకు రాబోతున్నారు. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా ఎక్స్ వేదికగా ప్రకటించారు. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం ఎలాన్ మస్క్‌తో ఫోన్‌లో మాట్లాడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇవాళ టెస్లా బాస్ నుంచి ఈ ప్రకటన రావడం విశేషం. ‘ప్రధాని మోదీతో మాట్లాడటం గౌరవంగా ఉంది. ఈ ఏడాది చివర్లో భారతదేశాన్ని సందర్శించడానికి నేను ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను’ అంటూ ఎక్స్‌లో రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్‌గా మారింది.



## కూతురి మామతో మహిళ పరార్

**లక్నో :** అలీగఢ్‌కు చెందిన మహిళ తన కూతురికి కాబోయే భర్తతో పరారైన ఘటన మరవకముందే, ఉత్తరప్రదేశ్‌లోని బదాయూలో దీనిని తలదన్నే ఘటన వెలుగులోకి వచ్చింది. మమత అనే 43 ఏళ్ల మహిళ తన కూతురి మామ శైలేంద్ర(46) అలియాస్ బిల్లుతో పరారైంది. వివరాల ప్రకారం.. మమత భర్త సునీల్ కుమార్ ట్రక్ డ్రైవర్‌గా పనిచేస్తూ నెలలో ఒకటి రెండుసార్లు మాత్రమే ఇంటికి వస్తుండేవాడు. ఈ మధ్యకాలంలో సునీల్ ఇంట్లో లేని సమయంలో మమత తరచుగా శైలేంద్రను ఇంటికి పిలిపించుకునేదని, అతడితో సంబంధం కొనసాగించిందని కుటుంబ సభ్యులు తెలిపారు. మూడు రోజులకోసారి శైలేంద్ర తమ ఇంటికి వచ్చేవాడని, దీంతో తాము రూమును మార్చుకోవాల్సి వచ్చేదని మమత కుమారుడు ఆవేదన వ్యక్తం చేశాడు. ఇప్పుడు వాళ్లిద్దరూ కలిసి టెంపోలో పారిపోయారని తెలిపాడు.తాను కుటుంబ పోషణ కోసం బయటే ఎక్కువ గడపాల్సి వచ్చేదని, క్రమం తప్పకుండా భార్య మమతకు డబ్బులు పంపుతుండేవాడినని, అయితే ఆమె మాత్రం శైలేంద్రతో అక్రమ సంబంధం పెట్టుకుందని ఆరోపించాడు. డబ్బు, బంగారంతో తీసుకొని అతనితో వెళ్లిపోయిందని వాపోయాడు. మహిళ పొరుగింటివారు కూడా సునీల్ ఎక్కువగా ఇంటికి వచ్చేవాడు కాదని, ఈ క్రమంలో శైలేంద్ర తరచూ మమత ఇంటికి వచ్చి వెళ్తూ ఉండేవాడని, బంధువు కావడంతో ఎవరూ అనుమానించలేదని తెలిపారు. ఈ ఘటనపై సునీల్ కుమార్ పోలీసులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కాగా, 43 ఏళ్ల మమతకు నలుగురు పిల్లలు ఉన్నారు. వారిలో ఒకమ్మాయికి 2022లో వివాహమైంది. ఈ క్రమంలో కుమార్తె మామ శైలేంద్రతో సంబంధం పెంచుకున్న మమత అతడితో వివాహేతర సంబంధం పెట్టుకుంది. ఇద్దరూ ఒకరిని విడిచి ఒకరు ఉండలేని స్థితికి చేరుకోవడంతో పరారైనట్టు తెలుస్తోంది.

## పుష్ప స్టెప్స్ వేసిన అరవింద్ కేజ్రీవాల్


**న్యూఢిల్లీ :** ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఇంట పెళ్లి సందడి నెలకొంది. ఆయన కుమార్తె హర్షితా కేజ్రీవాల్ వివాహం సంభవ్ జైన్‌తో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్, ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోదియా, ఆప్ సీనియర్ నేతలు, సన్నిహితులు హాజరయ్యారు. ఈ వేడుక సందర్భంగా పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ బాంగ్రా నృత్యంతో అలరించగా, కేజ్రీవాల్ తన భార్య సునీతాతో కలిసి ‘పుష్ప 2’ పాటకు స్టెప్పులు వేశారు. ‘పుష్ప 2’ పాటకు కేజ్రీవాల్ స్టెప్పులు వేసిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.అయితే ఢిల్లీలోని ఓ హోటల్‌లో హర్షిత-సంభవ్ వివాహ వేడుక జరిగింది. ఈ సందర్భంగా ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ తన సతీమణి సునీతతో కలిసి డ్యాన్స్ చేశారు. హీరో అల్లు అర్జున్-రష్మిక మందన నటించిన బ్లాక్‌బాస్టర్ మూవీ ‘పుష్ప-2’సినిమాలోని ‘సూసేకీ’అనే హిందీ వెర్షన్ పాటకు కేజ్రీవాల్ దంపతులు స్టెప్పులు వేశారు. వీరే కాకుండా ఈ వేడుకలో పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ కూడా డ్యాన్స్‌లు చేశారు. వీరిద్దరి డన్యాన్స్‌లకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి.

## ఇటలీ ప్రభుత్వం కీలక నిర్ణయం



**ఇటలీ :** ఇటలీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలోనే తొలిసారి జైల్లో ఖైదీలకు ‘ఏకాంత గదుల’ను అందుబాటులోకి తెచ్చింది. ములాఖత్ సమయంలో తమ భాగస్వాములతో ఖైదీలు ఈ గదుల్లో ఏకాంతంగా గడపొచ్చు. ఖైదీలు తమ భాగస్వాములను ప్రైవేటుగా కలుసుకునే హక్కు ఉందని అక్కడి న్యాయస్థానం ఇచ్చిన తీర్పు నేపథ్యంలో ప్రభుత్వం ఈ వెసులుబాటు కల్పించింది. ఉత్తర ఇటలీలోని అస్టి కారాగారంలో ఉన్న ఓ ఖైదీ తాను మానసికంగా ఎంతో కుంగిపోయి ఉన్నానని, తన భార్యతో శారీరకంగా కలిసేందుకు అనుమతించాలంటూ కోర్టులో పిటిషన్ వేశాడు. అయితే అతని పిటిషన్ తిరస్కరణకు గురైంది. దీంతో అతను ఆ దేశ సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాడు. అక్కడ అతనికి అనుకూలంగా తీర్పు వచ్చింది. ఖైదీలు తమ భాగస్వాములను ప్రైవేటుగా కలుసుకునే హక్కు ఉందని న్యాయస్థానం తీర్పు చెప్పింది. వాటిని అడ్డుకోవాలని చూడొద్దని జైళ్ల శాఖను ఆదేశించింది. యూరోపియన్ దేశాల్లో చాలా వరకూ ఖైదీల కోసం ఏకాంత గదులు ఇప్పటికే అందుబాటులో ఉన్నాయని ఈ సందర్భంగా కోర్టు పేర్కొంది.కోర్టు తీర్పుతో ఆ దేశ న్యాయ మంత్రిత్వ శాఖ గత వారం కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. ఖైదీలను తమ భాగస్వాములతో ఏకాంతంగా గడిపేందుకు అనుమతించాలని పేర్కొంది. అంతేకాదు, సదరు గదిలో మంచం, టాయిలెట్ వంటి సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొంది. ఖైదీలు తమ భాగస్వాములతో ఏకాంతంగా గడిపేందుకు రెండు గంటలు సమయం ఇవ్వాలని పేర్కొంది.ఇటలీ వ్యాప్తంగా జైళ్లలో 62 వేల కంటే ఎక్కువ మంది ఖైదీలు ఉన్నారు. ఇది జైళ్ల సామర్థ్యం కంటే 21 శాతం ఎక్కువ. అంతేకాదు తరచూ ఖైదీలు బలవన్మరణాలకు పాల్పడుతున్న ఘటనలు ఇటీవలే పెరిగిపోయాయి. అందుకు మానసిక ఒత్తిడే కారణంగా తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఖైదీల మానసిక పరిస్థితిని అర్థం చేసుకున్న కోర్టు తాజాగా తీర్పు వెలువరించింది. కోర్టు తీర్పుతో శుక్రవారం నుంచి ఖైదీల కోసం మొట్టమొదటి ‘సెక్స్ రూమ్’ ప్రారంభమైంది. సెంట్రల్ ఉంబ్రియా ప్రాంతంలోని జైలులో ఓ ఖైదీని అధికారులుఏ ‘సెక్స్ రూమ్’కు అనుమతించారు. కాగా, ఫ్రాన్స్, జర్మనీ, స్పెయిన్, నెదర్లాండ్స్, స్వీడన్ లాంటి యూరప్ దేశాల్లో ఖైదీల కోసం జైళ్లలో ఈ తరహా ఏర్పాట్లు ఎప్పటి నుంచో ఉన్నాయి.

## మే 2న కేదార్‌నాథ్, మే 4న బద్రీనాథ్ ఆలయాలు ఓపెన్



జ్యోతిర్లింగ క్షేత్రమైన కేదార్‌నాథ్ ఆలయాన్ని మే2వ తేదీన ఓపెన్ చేయనున్నారు. ఈ విషయాన్ని బద్రీనాథ్ - కేదార్‌నాథ్ ఆలయ కమిటీ వెల్లడించింది. చార్‌ధామ్ యాత్ర లో భాగంగా కేదార్‌నాథ్ ఆలయ ద్వారాలను మే 2 ఉదయం తెరవనున్నట్లు వెల్లడించారు. ఇక బద్రీనాథ్ ఆలయాన్ని మే 4 నుంచి భక్తుల కోసం తెరవనున్నట్లు వెల్లడించారు. పరమేశ్వరుడి పవిత్ర ఆలయాలైన 12 జ్యోతిర్లింగాల్లో కేదార్‌నాథ్, బద్రీనాథ్ ఆలయాలు కూడా ఉన్నాయి. చార్‌ధామ్ యాత్రలో ఈ దేవాలయాలు సందర్శన భాగంగా ఉంటాయి. ఏటా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి లక్షల మంది భక్తులు కేదార్‌నాథ్, బద్రీనాథ్ ఆలయాలను సందర్శించి పరమేశ్వరుడ్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తుంటారు. అయితే ఏటా శీతాకాలం ప్రారంభం కాగానే ఈ ఆలయాలను మూసివేస్తారు. ఆ సమయంలో ఆలయాలు మొత్తం మంచుతో కప్పుకుపోయి ఉంటాయి. తిరిగి వేసవిలో ఈ ఆలయాల తలుపులు తెరుస్తారు. ఇక చార్‌ధామ్ యాత్ర ఈ నెల 30 నుంచి ప్రారంభమవుతుంది. భక్తులు యమునోత్రి, గంగోత్రి, కేదార్‌నాథ్, బద్రీనాథ్‌లను సందర్శిస్తారు. ఈ యాత్ర నేపథ్యంలో గంగోత్రి, యమునోత్రి ఆలయాలను ఈ నెల 30 నుంచి తెరవనున్నారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.